సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 13 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 110
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ చవితి రా.8.28, ఉత్తరాభాద్ర సా.6.08 వ్యర్జం తె.5.23 నుంచి
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.14 వరకు తిరిగి రా.10.59 నుంచి 11.49 వరకు

# కాళేశ్వరంపై రేవంత్ ఉక్కిరిబిక్కిరి

కాళేశ్వరం 4 కహానీ

అసెంబ్లీ ఎన్నికలు ముగిసినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం కాక రేపుతున్నది. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారినప్పటికీ, ప్రధాన పార్టీల అజెండా మాత్రం పరస్పర హననం దిశగా పరుగులు పెడుతోంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై నిగ్గు తేల్చాలి అనే పట్టుదలతో ఉన్నప్పటికీ, ఆ దిశగా ముందుకు వెళ్లకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అదృశ్య కోణాలు ప్రభావితం చేస్తున్నట్టు తెలుస్తోంది.



- ప్రభావితం చేస్తున్న శక్తులెవరు? ● తెలంగాణ రాష్ట్రంలో హాట్ హాట్‌గా ప్రాజెక్టు ఎపిసోడ్ ● ప్రధాన పార్టీల పరస్పర హనన ● అందరి డిమాండ్ ఒక్కటే సిబిఐ.. సిబిఐ.. సిబిఐ ● స్పష్టతకు రాని సర్కారు తీరుతో కొనసాగుతున్న సస్పెన్స్ ● సిబిఐ విచారణను కోరితే కేంద్రం పెత్తనం చేస్తుందా! ● ముఖ్యమంత్రి కోటరీ మల్లగుల్లాలు ● రాజకీయ ఎత్తుగడలతో మలుపులు తిరుగుతున్న వ్యవహారం ● ప్రాజెక్టు నిర్మాణంలోని కాంట్రాక్టర్ చక్రం తిప్పుతున్నారా ● ప్రభుత్వంలోని పెద్దలను ప్రభావితం చేయగలరా చుట్టుముడుతున్న సమస్యలు ఎన్నో ● సాంకేతిక డొల్లతనంపై నిగ్గు తేల్చేదెవరు? ● ఈ సాగదీత ఇంకెన్నాళ్లు ● నేడే చలో కాళేశ్వరం ● రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో ఎత్తుగడ



3 లో



## ఐపీఎస్‌లకు స్థాన చలనం

- 12 మంది బదిలీ ● ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచ కొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు బదిలీ కాగా, సుధీర్‌బాబును హైదరాబాద్ మల్టీజోన్ ఐజీగా నియమించారు. ఇక రాచకొండ సీపీగా తరుణ్‌జోషిని నియమించారు.

2 లో

## వైసీపీపై బీజేపీ ప్రజాపోరు!

- రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల్లు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ నెల 21 నుంచి 30 వరకు 9 రోజుల పాటు ప్రజాపోరు ● బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో దగ్గుబాటి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి ● వైసీపీ ఓటమి ఖాయం : విష్ణువర్ధన్‌రెడ్డి



2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## జల జగడం

- అధికార పక్షం వర్సెస్ విపక్షం ● రేవంత్ రెడ్డి, కెసిఆర్‌ల నడుమ ఇక ప్రచ్ఛన్న పోరు ● కాళేశ్వరంపై కౌంటర్‌గా నల్లగొండ సభ ● ఏపీ సర్కార్‌ను ముగ్గులోకి లాగిన నీళ్ల పంచాయతీ ● అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ● కృష్ణానది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబమంటూ అసెంబ్లీలో తీర్మానం




3 లో

అసెంబ్లీ ఎన్నికల అనంతరం సైతం రాష్ట్ర రాజకీయాలు మలుపు తిరుగుతున్నాయి. అధికార పక్షం వర్సెస్ ప్రధాన ప్రతిపక్షం అన్నట్టుగా రాజకీయాలు రూపుదిద్దుకుంటున్నాయి. సమీప భవిష్యత్తులో కూడా జరజగడం తెలంగాణ రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య ప్రచ్చన్న పోరుగా మారిపోయే అవకాశాలు ఉన్నాయి.

## పూర్తిస్థాయిలో అండగా ఉంటాం



7 లో

- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ● పరిస్థితి అదుపులోనే ఉంది ● అస్వస్థతకు కారణాలను అన్వేషిస్తున్నాం ● ఇంటింటి సర్వే తుదిదశకు చేరుకుంటోంది ● మంచినీటి సరఫరాపై పూర్తి స్థాయి నిఘా ● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

## నియామక ప్రక్రియ పారదర్శకం

- రోజ్‌గార్ మేళా కింద ఉద్యోగాలు పొందిన లక్షమందికి నియామక పత్రాలు ● సామర్థ్యం ప్రదర్శించే వారికి సమాన అవకాశాలు ● వికసిత్ భారత్‌లో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలక పాత్రే ● పదేళ్లలో 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలు

నియామకాల ప్రక్రియను తమ ప్రభుత్వం పారదర్శకంగా మార్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం ఆయన రోజ్‌గార్ మేళా కింద ఉద్యోగాలు పొందిన లక్షమందికిపైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం నియామక ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తోందన్నారు. దీంతో ప్రతి ఒక్క అభ్యర్థి తన సామర్థ్యం ప్రదర్శించేలా సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు.



6 లో

## అంతా ఇంతే!




పార్లమెంట్ ఎన్నికల్లోపే పార్టీ ఖాళీ అయ్యేలా ఉంది సార్

## చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ ప్రభుత్వం

- సుప్రీంకోర్టులో విచారణ మళ్లీ వాయిదా ● స్కిల్ కేసులో చంద్రబాబుకు బెయిల్ ● బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ ● గతంలో ఓసారి వాయిదా సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే అందుబాటులో లేరన్న సిద్ధార్థ లూథ్రా ● అభ్యంతరం వ్యక్తం చేసిన ఏపీ సీఐడీ న్యాయవాది



6 లో

టీడీపీ అధినేత చంద్రబాబుకు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పిటిషన్ పై విచారణ మళ్లీ వాయిదా పడింది. సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే అందుబాటులో లేరని, అందుకే విచారణ వాయిదా వేయాలని చంద్రబాబు న్యాయవాదుల బృందం తరఫున సిద్ధార్థ్ లూథ్రా సుప్రీం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.

## డీఎస్సీ 2024 నోటిఫికేషన్ జారీ



7 లో

- విడుదల చేసిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ ● మొత్తం 6100 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ ● మార్చి 15 నుండి 30 వరకూ (సెలవు రోజులు మినహా)పరీక్షలు ● డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన జీఓలు 11,12 విడుదల

## 20 లక్షల ఉద్యోగాలు బాధ్యత మాదే

- ఉద్యోగం ఆలస్యమైతే నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు అందజేస్తాం ● ఎమ్మెల్యేల బదిలీ పేరుతో జగన్ కొత్త పథకం ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

ఉత్తరాంధ్రను విజయ సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి దోచుకుంటున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. భూకబ్జాలు చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. నరసన్నపేటలో టీడీపీ శంఖారావం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ మద్య నిషేధమని చెప్పి కొత్త బ్రాండ్‌లను తీసుకొచ్చి మద్యం తయారీ, విక్రయం వాళ్లే చేస్తూ జనం డబ్బు లాగేస్తున్నారని మండిపడ్డారు.




2 లో

# స్వర్ణకారులు కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : స్వర్ణకారుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి వెల్లడించారు. నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి చిరంజీవి ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకురాగా తాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించి స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. మంగళగిరిలో చేనేత వస్త్ర వ్యాపారుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ , ప్రగడ కోటయ్య చేనేత వస్త్ర వ్యాపార సముదాయాన్ని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ప్రారంభించారు. చేనేత వస్త్ర వ్యాపారుల కోసం ప్రత్యేకంగా 5 కోట్ల యాభై లక్షలతో 40 షాపుల కాంప్లెక్స్ ను మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ నిర్మించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, లేళ్ళ అప్పిరెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికుల అభివృద్ధికి కోటయ్య ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలకు గుర్తుగా భవనం నిర్మించడం ఆయన్ను గౌరవించుకోవడమేనని అన్నారు. ఇటీవల మంగళగిరిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభించగా ఇప్పుడు రూ. 5.5 కోట్లతో భవనం నిర్మించడం అభివృద్ధికి జగన్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను అద్దం పడుతోందని అన్నారు.



# 20 లక్షల ఉద్యోగాలు బాధ్యత మాదే

శ్రీకాకుళం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉత్తరాంధ్రను విజయ సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి దోచుకుంటున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. భూకబ్జాలు చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. నరసన్నపేటలో టీడీపీ శంఖారావం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ మద్య నిషేధమని చెప్పి కొత్త బ్రాండ్‌లను తీసుకొచ్చి మద్యం తయారీ, విక్రయం వాళ్లే చేస్తూ జనం డబ్బు లాగేస్తున్నారని మండిపడ్డారు. 151 సీట్లు గెలిచి జగన్ రాష్ట్రానికి ఏం సాధించారు? ఎమ్మెల్యేల బదిలీ పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. ఒక నియోజకవర్గంలో పనిచేయని వారు మరో నియోజకవర్గంలో పని చేస్తారా? ఎమ్మెల్యేల బదిలీ తీసుకొచ్చినప్పుడే జగన్ ఓటమిని అంగీకరించారు. ఢిల్లీ లో ఉన్న వైసీపీ ఎంపీలు కూడా ఆయనకు బైబై అంటున్నారు. వంద సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ కట్ చేశారు. రాబోయేది టీడీపీ-జనసేన ప్రభుత్వం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఉద్యోగం ఆలస్యమైతే నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు అందజేస్తాం. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కానీయం. అవసరమైతే ఆంధ్ర రాష్ట్రమే ఉక్కు పరిశ్రమను కొనుగోలు చేస్తుంది. అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారా?" అని లోకేశ్ ప్రశ్నించారు.



**లోకేష్ కు శ్రీకాకుళం ప్రజల వినతుల వెల్లువ**

శంఖారావం కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం వచ్చిన యువనేత లోకేష్ కు వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఇస్లాం బ్యాంక్ ద్వారా మైనార్టీల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, ప్రస్తుత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, టీడీపీ అధికారంలోకి వస్తే తమవర్గం సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యువనేతను కోరారు. జగన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని శ్రీకాకుళం జిల్లా టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున న్యాయవాదులు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ ప్రజాపోరు!

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అవినీతి, అసమర్ధ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు బీజేపీ ప్రజలతో కలసి ప్రజాపోరు చేయనుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్టంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాలు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ నెల 21 నుంచి 30 వరకు 9 రోజుల పాటు ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య నాయకుల సమావేశం ప్రజాపోరు కార్యక్రమం కన్వీనరు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గమైన నియంతృత్వ పాలన సాగుతోందన్నారు. కొండలు, గుట్టలు వంటి ప్రకృతి వనరులను యధేచ్ఛగా దోచుకుంటూ, మద్యం, ఇసుక సరఫరాల్లో వైకాపానే కేంద్రీకృత అవినీతికి పాల్పడుతుందని ఆరోపణలు వచ్చాయన్నారు. ఈ విచ్చలవిడి అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లలో వేస్తున్నారని, ఎన్నికల్లో గెలిచేందుకు కూడా నకిలీ ఓటరు ఐడీ కార్డులు సృష్టించడం వైసీపీ నాయకత్వానికే చెల్లిందన్నారు. తిరుపతి ఉప ఎన్నికల్లో నకిలీ ఐడీలు సృష్టించేందుకు సహకరించిన ఉన్నతాధికారులు ఇప్పుడు జైల్లో ఉన్న సంగతిని పురందేశ్వరి గుర్తుచేశారు. పన్నుల భారాలు మోపి, ధరలు అదుపు చేయలేక ప్రజలను ఆర్థిక సంక్షోభంలో నెట్టివేసిన వైసీపీ ప్రభుత్వాన్ని



గద్దెదించే అవకాశం ఇప్పుడు వచ్చిందన్నారు. రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజల్లో చెతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ఉద్దేశించినదే ప్రజాపోరు కార్యక్రమంగా చెప్పారు. ఒకవైపు వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిని ప్రజలకు వివరించడం ద్వారా వైసీపీని ఓడించడం. మరోవైపు నరేంద్ర మోడీ సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్రానికి అందించిన సంపూర్ణ సహకారం వివరించడం ద్వారా ప్రజల మద్దతును పొందాలనేది కార్యక్రమం లక్ష్యంగా చెప్పారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధిచెప్పేందుకు ఇదే మంచి అవకాశమని అన్నారు. అలాగే మూడోసారి కూడా బీజేపీ నే కేంద్రంలో గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయని అందువల్ల రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఉంటే డబులింజన్ సర్కార్ సౌలభ్యంతో రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రజలకు బీజేపీ దగ్గరయ్యేందుకు ప్రజాపోరు కార్యక్రమాన్ని ఒక మాధ్యమంగా ఉపయోగించుకోవాలని నాయకులను కోరారు.

# ఏపీలో బీజేపీ పొత్తుపై జీవీఎల్ వ్యాఖ్యలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి :ఏపీలో టీడీపీ-జనసేన కూటమితో బీజేపీ కూడా కలుస్తుందా? లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. దీనిపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు స్పందించారు. ఏపీలో బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకోవాలన్నది అధిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. ఎన్నికలకు ఒంటరిగా వెళ్లాలా? లేక, భావ సారూప్యత ఉన్న పార్టీలతో వెళ్లాలా? అనే దానిపై బీజేపీ హైకమాండ్ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆలోచనలను తాము ఇప్పటికే అధిష్ఠానానికి తెలియజేశామని జీవీఎల్ వెల్లడించారు. బీజేపీని రాష్ట్రంలో బూత్ లెవల్ వరకు తీసుకెళ్లడమే కార్యకర్తలుగా తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఏపీ రాజకీయాలపై బీజేపీ కేంద్ర నాయకత్వం దృష్టి సారించిందన్న అంశం సామాన్యులకు కూడా అర్థమైందని అన్నారు.

## ఉద్యోగ సంఘాలతో ముగిసిన

# ఏపీ ప్రభుత్వం చర్చలు

ఏపీ జేఏసీ ఆధ్వర్యంలోని 104 ఉద్యోగ సంఘాలు డిమాండ్ల సాధన కోసం సమ్మె కార్యాచరణ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం నేడు సచివాలయంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపింది. ఈ చర్చల్లో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం చర్చించింది. ఈ చర్చలు ముగిసిన అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ, ఉద్యోగ సంఘాలతో పెండింగ్ అంశాలపై చర్చించామని చెప్పారు.

**MUTHOOT FINCORP LTD.** | **బంగారం వేలం ప్రకటన** | Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.03.2023 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.06.2023 and MSGB, SME Suvarna & EMI due up to 31.12.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 21.02.2024 & 22.02.2024 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 21.02.2024 - AFZALGUNJ-GOWLIGUDA CHAMAN ROAD:** 2801000013, 2801000018, 2801000033, 2801000048, 2801000058, 2801000065, 2801000074, 2801000085, 2801000087, F3812, F7389, F7611, F7827, F8026, F8035, F8078, F8132, F8137, F8203, F8224, F8227, F8242, F8289, F8309, F8328, F8332, F8354, F8360, F8363, F8364, F8365, F8374, F8384, F8390, F8392, F8397, F8402, F8411, F8423, F8433, F8434, F8453, F8457, F8458, F8466, F8477, F8478, F8537, F8541, F8551, F8552, F8554, F8556, F8561. **AMBERPET:** F14160, F14477, F14714, F14935, F14939, F14980, F14987, F15008, F15009, F15010, F15017, F15029, F15048, F15110, F15116, F15121, F15129, F15143, F15162, F15167, F15171, F15172, F15181, F15182, F15186, F15190, F15191, F15212, F15214, F15225, F15242, F15246, F15255, F15256, F15282, F15296, F15297, F15305, F15315, F15352, F15353, F15369, F15587. **CHAITANYAPURI-HYDERABAD:** 295900003, 295900017, F11367, F11785, F11800, F11872, F11873, F11913, F11934, F11949, F11975, F11980, F12009, F12042, F12060, F12063, F12069, F12086, F12089, F12097, F12112, F12134, F12142, F12149, F12150, F12160, F12165, F12175, F12179, F12185, F12186, F12188, F12192, F12204, F12211, F12217, F12227, F12232, F12236, F12239, F12241, F12244, F12245, F12247, F12254, F12255, F12256, F12257, F12258, F12264, F12278, F12279, F12284, F12289, F12298, F12306, F12310, F12313, F12314, F12315, F12317, F12326, F12332, F12333, F12335, F12339, F12342, F12348, F12349, F12352, F12353, F12367, F12373, F12377, F12380, F12390, F12393, F12413, F12419, F12585, F12632, F12637, F12658, F12673. **GUDIMALKAPUR-HYDERABAD:** 337000003, 337000010, 337000026, 337000027, 337000040, 337000049, 337000083, F18856, F19131, F19242, F19857, F19946, F20027, F20094, F20409, F20441, F20453, F20462, F20470, F20502, F20546, F20561, F20581, F20617, F20658, F20669, F20672, F20676, F20683, F20720, F20782, F20811, F20812, F20846, F20877, F20920, F20923, F21006, F21014, F21027, F21031, F21051, F21058, F21072, F21162, F21166, F21178, F21192, F21204, F21216, F21220, F21227, F21237, F21238, F21242, F21251, F21267, F21269, F21274, F21279, F21310, F21311, F21332, F21342, F21343, F21370, F21383, F21386, F21393, F21397, F21399, F21412, F21435, F21443, F21447, F21449, F21455, F21459, F21482, F21492, F21504, F21508, F21511, F21516, F21570, F21588, F21592, F21615, F21621, F21623, F21627, F21633, F21646, F21655, F21656, F21664, F21667, F21678, F21685, F21686, F21695, F21706, F21724, F21725, F21726, F21729, F21746, F21747, F21757, F21760, F21762, F21768, F21775, F21777, F21784, F21786, F21787, F21791, F21805, F21815, F21817, F21835, F21836, F21852, F21855, F21859, F21866, F21876, F21879, F21890, F21894, F21897, F21900, F21903, F21906, F21914, F21915, F21921, F21925, F22271, F22273, F22289, F22297, F22298, F22304, F22324, F22325, F22352, F22378, F22385, F22389, F22392, F22397, F22399, F22405, F22417, F22425, F22428, F22430, F22431, F22436, F22445, F22447, F22450, F22458. **KARWAN-HYDERABAD:** 3616000001, 3616000010, 3616000023, 3616000027, 3616000051, 3616000054, 3616000055, 3616000056, 3616000058, 3616000061, 3616000063, 3616000064, 3616000081, 3616000082, 3616000104, 3616000105, 3616000113, 3616000115, 3616000121, 3616000123, 3616000135, 3616000142, 3616000144, 3616000146, 3616000151, 3616000153, 3616000159, 3616000160, 3616000163, 3616000172, 3616000175, 3616000177, 3616000180, 3616000181, 3616000194, 3616000196, 3616000197, 3616000205, 3616000208, 3616000214, 3616000223, 3616000228, 3616000230, 3616000231, 3616000234, 3616000235, 3616000240, 3616000242, 3616000244, 3616000253, [illegible]

[illegible] F10225, F10226, F10252, F10260, F10283, F10300, F10316, F10337, F10339, F10346, F10359, F10387, F10396, F10402, F10403, F10418, F10428, F10429, F10444, F10462, F10469, F10473, F10480, F10481, F10494, F10496, F10505, F10511, F10521, F10562, F10579, F10590, F10599, F10601, F10618, F10624, F10625, F10630, F10643, F10644, F10651, F10657, F10676, F10678, F10682, F10688, F10701, F10722, F10723, F10741, F10745, F10746, F10747, F10756, F10763, F10767, F11009, F11016, F11017, F11044, F11063, F3712, F3838, F4007, F4015, F4059, F4128, F4365, F4366, F4851, F6062, F6136, F7108, F8239, F8277, F8525, F9282, F9294, F9308, F9546, F9702, F9728, F9743, F9813, F9828, F9879, F9880, F9882, F9900, F9927, F9936, F9952, F9971. **SHIVAM ROAD(HYDERABAD):** F19252, F19323, F19427, F19446, F19483, F19491, F19514, F19542, F19549, F19554, F19556, F19577, F19580, F19581, F19582, F19587, F19613, F19636, F19642, F19651, F19669, F19682, F19687, F19705, F19716, F19726, F19729, F19732, F19749, F19750, F19752, F19753, F19756, F19760, F19764, F19773, F19792, F19798, F19824, F19826, F19827, F19828, F19839, F19840, F19845, F19846, F19874, F19879, F19880, F19881, F19882, F19899, F19901, F19906, F19913, F19914, F19915, F19916, F19918, F19919, F19920, F19921, F19922, F19929, F19932, F19956, F19959, F19961, F19962, F19964, F19965, F19969, F19971, F20139. **SULTAN BAZAR-HYDERABAD:** F6292, F7091, F7156, F7176, F7191, F7194, F7197, F7204, F7208, F7235, F7243, F7252, F7263, F7286, F7383, F7389, F7392, F7404, F7405, F7436, F7439, F7440, F7446, F7454, F7455, F7461, F7468, F7477, F7491, F7513, F7535, F7547, F7549, F7550, F7553, F7558, F7564, F7573, F7603, F7604. **SYED ALI CHABUTRA-HYDERABAD:** 297100005, 2971000078, 2971000090, 2971000190, 2971000311, 2971000317, F14605, F14708, F14901, F14954, F15022, F15200, F15366, F15383, F15414, F15487, F15553, F15561, F15567, F15576, F15582, F15585, F15596, F15603, F15605, F15635, F15640, F15648, F15650, F15665, F15684, F15687, F15692, F15709, F15713, F15719, F15721, F15744, F15780, F15806, F15813, F15835, F15845, F15863, F15895, F15960, F15961, F15963, F15964, F15968, F15971, F15978, F16015, F16029, F16045, F16047, F16052, F16063, F16064, F16089, F16094, F16118, F16134, F16147, F16155, F16167, F16176, F16183, F16184, F16186, F16188, F16192, F16197, F16205, F16213, F16231, F16261, F16268, F16275, F16280, F16281, F16288, F16300, F16302, F16303, F16304, F16322, F16325, F16332, F16337, F16338, F16348, F16351, F16356, F16370, F16383, F16384, F16385, F16386, F16388, F16402, F16407, F16414, F16418, F16420, F16427, F16434, F16435, F16438, F16444, F16450, F16451, F16465, F16471, F16472, F16473, F16474, F16485, F16614, F16615, F16616, F16619, F16620, F16621, F16622, F16624, F16627, F16629, F16630, F16631, F16632, F16633, F16634, F16636, F16637, F16638, F16639, F16640, F16641, F16642, F16643, F16644, F16646, F16648, F16649, F16650, F16652, F16654, F7746. **TILAKNAGAR:** F10746, F12281, F14183, F16110, F16132, F16665, F16680, F16692, F16698, F16728, F16795, F16951, F16954, F16983, F17053, F17127, F17221, F17240, F17290, F17295, F17324, F17325, F17332, F17393, F17403, F17440, F17457, F17499, F17500, F17520, F17527, F17539, F17541, F17555, F17565, F17583, F17587, F17603, F17615, F17616, F17618, F17623, F17628, F17643, F17646, F17648, F17664, F17667, F17699, F17708, F17710, F17733, F17742, F17751, F17757, F17758, F17762, F17765, F17771, F17779, F17785, F17786, F17790, F17814, F17821, F17835, F17836, F17846, F17853, F17866, F17867, F17875, F17877, F17878, F17881, F17885, F17887, F17888, F17897, F17901, F17932, F17940, F17941, F17946, F17947, F17948, F17949, F17954, F18003, F18017, F18018.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 02.03.2024 & 04.03.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, Sai Towers, H no: 9-10, Sai Towers, Konark Theatre Road, Lalitha Nagar, Dilsukh Nagar, Hyderabad, Telangana, 500060 లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

## బాబు బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ ప్రభుత్వం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి :టీడీపీ అధినేత చంద్రబాబుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పిటిషన్ పై విచారణ మళ్లీ వాయిదా పడింది. సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే అందుబాటులో లేరని, అందుకే విచారణ వాయిదా వేయాలని చంద్రబాబు న్యాయవాదుల బృందం తరఫున సిద్ధార్థ్ లూథ్రా సుప్రీం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. తమకు 3 వారాల సమయం ఇవ్వాలని విన్నవించారు. అందుకు ఏపీ సీఐడీ తరఫు న్యాయవాది రంజిత్ కుమార్ స్పందిస్తూ... గతంలో కౌంటర్ దాఖలు చేయడానికి ఇలాగే సమయం తీసుకున్నారని, ఇప్పుడు కూడా మళ్లీ వాయిదా కోరుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు తరఫున ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసినందున, వీలైనంత త్వరలో తదుపరి విచారణ చేపట్టేలా తేదీని నిర్ణయించాలని రంజిత్ కుమార్ సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం తదుపరి విచారణను ఫిబ్రవరి 26కి వాయిదా వేసింది.

## ఐపీఎస్‌లకు స్థాన చలనం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :రాష్ట్రంలో 12 మంది ఐపీఎస్‌లు బదిలీ జరిగింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు బదిలీ కాగా, సుధీర్‌బాబును హైదరాబాద్ మల్టీజోన్ ఐజీగా నియమించారు. ఇక రాచకొండ సీపీగా తరుణ్‌జోషిని నియమించారు. రామగుండం సీపీగా ఎం శ్రీనివాసులు, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా జోయల్ డేవిస్, సీఐడీ డీఐజీగా నారాయణ నాయక్, టీఎస్ఆర్టీసీ ఎస్పీగా అపూర్వరావు, హైదరాబాద్ ఈస్ట్‌జోన్ డీసీపీగా గిరిధర్, హైదరాబాద్ సౌత్‌వెస్ట్ డీసీపీగా ఉదయ్‌కుమార్‌రెడ్డి, జోగులాంబ డీఐజీగా ఎల్‌ఎస్ చౌహాన్, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సాధన రశ్మి, పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా మురళీధర్‌లు బాధ్యతలు చేపట్టనున్నారు.

## ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : గుంటూరు నగరంలోని మూడు ప్రాంతాల నుంచి వాంతులు విరోచనాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు అన్నారు. సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, వైద్య ఆరోగ్య ముఖ్య ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం పరామర్శించారు. మంత్రి విడదల రజని , ఎంటి కృష్ణ బాబు లు స్వయంగా వార్డుల్లోని బాధితులను ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్కడి నుంచి వచ్చారు.. ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందంటూ బాధితులను వారు అడిగి తెలుసుకున్నారు.

ప్రపంచంలోనే అతి పెద్దదైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వ్యవహారం పెను దుమారమే రేవుతోంది. ఈ ప్రాజెక్టు వ్యవహారానికి రాజకీయ రంగు వులుముకోవడంతో పరిస్థితి జటిలంగా మారింది. దీనికి సంబంధించి లోతైన విచారణకు అన్ని రాజకీయ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.
మరోవైవు కాంగ్రెస్ లోని మెజార్టీ పక్షం కూడా సిబిఐ విచారణకు డిమాండ్ చేయడం విశేషం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాన అజెండాగా మారిన సిబిఐ విచారణ అంశం తాజాగా అటకెక్కినట్టు విమర్శలు ఉన్నాయి. దీనికి సంబంధించి స్పష్టత వచ్చేదాకా సస్పెన్స్ కొనసాగే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలోనే అసెంబ్లీ అధికార, ప్రతిపక్షం మధ్య ప్రచ్ఛన్న పోరుకు వేదిక అయింది. ఢీ అంటే ఢీ అనే స్థితిలో ఇరు పక్షాలు బాహాబాహీ అనే రీతిలో తలపడుతున్నాయి.
కృాఎష్ణా జలాలకు సంబంధించి భారత రాష్ట్ర సమితి పార్టీ అధికార పక్షమైన కాంగ్రెస్‌ను టార్గెట్ చేసింది. మరోవైవు కాంగ్రెస్ పార్టీ మాత్రం కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ప్రధాన ప్రతిపక్షమైన కేసీఆర్ నాయకత్వం లోని భారత రాష్ట్రపతిని లక్ష్యంగా ఎంచుకొని విమర్శనాస్త్రాల సంధిస్తున్నది. ఇప్పటికే అధికారపక్ష ఆరోపణలను తిప్పి పట్టాలని లక్ష్యంగా బి.ఆర్.ఎస్ కూడా జోరు పెంచింది. ప్రభుత్వం కక్ష సాధింవు చర్యలకు దిగుతున్నారని ఆరోపిస్తోంది.
ఈ పరిస్థితుల్లో ఇలా ఉండగానే చలో కాళేశ్వరం కు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పిలువునివ్వడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. కోట్లాది రూపాయల అవినీతి చోటు చేసుకుందని కూడా ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ మంత్రులు కూడా ఆరోపిస్తున్నారు.

# కాళేశ్వరంపై ఉక్కిరిబిక్కిరి

- ప్రభావితం చేస్తున్న శక్తులెవరు?
- తెలంగాణ రాష్ట్రంలో హాట్ హాట్‌గా ప్రాజెక్టు ఎపిసోడ్
- ప్రధాన పార్టీల పరస్పర హననం
- అందరి డిమాండ్ ఒక్కటే సిబిఐ.. సిబిఐ.. సిబిఐ
- స్పష్టతకు రాని సర్కారు తీరుతో కొనసాగుతున్న సస్పెన్స్
- సిబిఐ విచారణను కోరితే కేంద్రం పెత్తనం చేస్తుందా!
- ముఖ్యమంత్రి కోటరీ మల్లగుల్లాలు
- రాజకీయ ఎత్తుగడలతో మలుపులు తిరుగుతున్న వ్యవహారం
- ప్రాజెక్టు నిర్మాణంలోని కాంట్రాక్టర్ చక్రం తిప్పుతున్నారా
- ప్రభుత్వంలోని పెద్దలను ప్రభావితం చేయగలరా
- చుట్టుముడుతున్న సమస్యలు ఎన్నో
- సాంకేతిక డొల్లతనంపై నిగ్గు తేల్చేదెవరు?
- ఈ సాగదీత ఇంకెన్నాళ్లు
- నేడే చలో కాళేశ్వరం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో ఎత్తుగడ





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికలు ముగిసినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం కాక రేపుతున్నది. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారినప్పటికీ, ప్రధాన పార్టీల అజెండా మాత్రం పరస్పర హననం దిశగా పరుగులు పెడుతోంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై నిగ్గు తేల్చాలి అనే పట్టుదలతో ఉన్నప్పటికీ, ఆ దిశగా ముందుకు వెళ్లకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అదృాఎశ్య కోణాలు ప్రభావితం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ పరిణామాల క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పై ముందుకు సాగలేక, వెనుకకు వెళ్లలేక ముఖ్యమంత్రి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నికల ముందు డిమాండ్ చేసినట్టుగా సిబిఐ విచారణను కోరడం లేదు. ఫలితంగా ఎన్నికల్లో విజయం తర్వాత రేవంత్ రెడ్డికి ఉన్న పరపతి మసకబారుతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సందర్భంగా చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండకుండా, రాజకీయ కోణంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని స్పృాఎశిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగానే సాగతీత కార్యక్రమానికి తెర లేపారని అంటున్నారు. ఇప్పటికే సిబిఐ విచారణ ను కోరకుండా, కీలకమైన, సున్నితమైన అంశాన్ని పక్కకు పెట్టి విజిలెన్స్ విచారణ, నిపుణుల కమిటీ వంటి వాటిని తెరపైకి తెచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారాన్ని త్వరితగతిన తేల్చకుండా నాన్పుడు ధోరణిని అవలంబిస్తున్నారని చెబుతున్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పాత్రధారిగా భావిస్తున్న బడా కాంట్రాక్టర్ పెద్ద ఎత్తున లాబీయింగ్ చేపట్టారని, ముఖ్యమంత్రి పై మరియు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి పై, ఇతర పెద్దల పై సైతం ఒత్తిడి చేస్తున్నారని ప్రచారం ఊపందుకుంది. అధికారం చేతిలో ఉన్నప్పటికీ విచారణ విషయంలో వడివడిగా అడుగులు వేయడంలో సర్కారీ డొల్లతనం బయటపడుతోంది. ఈ పరిణామాలు ఇలా ఉండగానే ఫిబ్రవరి 13వ తేదీన ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలను కాళేశ్వరం ప్రాజెక్టుకు క్షేత్రస్థాయి సందర్శన కోసం తీసుకెళ్లాలని నిర్ణయించడం ద్వారా ముఖ్యమంత్రి కొత్త ఎత్తుగడ వేశారు. విచారణ అనే విషయంలో స్పష్టత లేకుండా ప్రజాప్రతినిధులను కాళేశ్వరం ప్రాజెక్ట్ కు గంపగుత్తన తీసుకువెళ్లడంలో లోగోట్టు ఏమిటనే విషయమై చర్చ ప్రారంభమైంది. దీనివల్ల రాజకీయ రాద్ధాంతం పెచ్చరిల్లుతుందే తప్ప, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా కాళేశ్వరం గుట్టు సంగతి తేల్చడం దుర్లభమే అనే



అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్ని రాజకీయ పక్షాలు స్వపక్షంతో సహా సిబిఐ విచారణ కోసం డిమాండ్ చేస్తున్నాయి. అధికారం లేనప్పుడు రేవంత్ రెడ్డి సైతం అదే డిమాండ్ ను జనం ముందు ఉంచారు. ఇప్పుడు ఆ విషయంలో సైలెంట్ అయిపోయారా? అంటే అవుననే సమాధానం గోచరిస్తోంది. తర్జనభర్జన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయంలో ఇప్పటికి కూడా అధికారపక్షంలో తర్జనభజన పెద్ద ఎత్తున జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నిందను అధికారులపై, కాంట్రాక్టర్లపై వేసి, గత పాలకులపై రుద్ది కాలయాపన చేయాలని చూస్తున్నారని విమర్శలు ఉన్నాయి .ఈ విషయంలో పాలకపక్షంలోనే బినాభిప్రాయాలు ఉండడం గమనార్హం. వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ అనేది లాభం కంటే కూడా నష్టమే ఎక్కువని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భావిస్తోంది. రీడిజైనింగ్ చేసి ప్రాణహిత–చేవేళ్ల ప్రాజెక్టు చేపట్టాలని మంత్రుల మాటలను బట్టి తెలుస్తోంది. మరి ప్రాణహిత ప్రాజెక్టు చేపడితే, కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతుందనడంలో సందేహం లేదు. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కాళేశ్వరం కలకలం రేపడం తెలంగాణ ప్రజానీకాన్ని విస్తు పోయేలా చేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు బండారాన్ని బయట పెట్టడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తున్నప్పటికీ, రాజకీయ సవాళ్లు చుట్టుముట్టడం అధికార పక్షంలో గుబులు రేకెత్తిస్తున్నది. దీంతో ఈ వ్యవహారంలో భాగస్వాములైన కీలక కాంట్రాక్టర్లు, అధికారుల గుండెల్లో అలజడి మొదలు కాగా, పరిస్థితి కింకర్తవ్యం గా పరిణమించింది. లక్ష కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, ప్రాజెక్టు డిజైన్లో లోపాల వల్ల, నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టుకు మున్ముందుకూడా ఎన్నో సమస్యలు ఎదురుకానున్నాయని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇది ఒక ప్రధాన అంశం కావడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పలువురు కీలక మంత్రులు ఈ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. కానీ సిబిఐ విచారణకు మంత్రులు, కాంగ్రెస్ లోని కీలక నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రి సీబీఐ విచారణ విషయంలో పెదవి విప్పకపోవడం విడ్డూరంగా ఉంది.
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ వద్ద నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇప్పించి, కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోపాలను మంత్రులు మరోసారి బహిరంగంగా ఎత్తిచూపారు. ఈ సందర్భంగా వారు చేసిన వ్యాఖ్యలు చూస్తే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కాంట్రాక్టర్పై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆరోపణలు ఎన్ని ఉన్నప్పటికీ, నిజాల నిగ్గు తేలాలంటే సిబిఐ విచారణ అనివార్యం అనే అభిప్రాయం సర్వత్రా వినవస్తున్నది.

### సిబిఐ విచారణ కెళ్తే కేంద్రం భయం?

వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు లో వేలాది కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నది. దీనిని బట్టి చూస్తే ఇది దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన భారీ కుంభకోణం అవుతుంది. ఇలాంటి కేసుల్లో సిబిఐ దే అందెవేసిన చేయి అంటారు . ఆ దిశగా వెళ్లకుండా రాజకీయ కారణాలు ప్రేరేపిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. సిబిఐ చేతికి వెళ్లిందంటే, కేంద్రం విచారణను ప్రభావితం చేస్తుందని, తద్వారా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇరకాటంలో పడుతుందని అనుమానాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు.
ఈ సందర్భంగా గుర్తించుకోవాల్సిన ముఖ్య అంశం ఏంటంటే దాదావు లక్ష కోట్ల రూపాయల వ్యయమైన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పుడు వార్తల్లోకి వచ్చిన మూడు బ్యారేజీల నిర్మాణ ఖర్చు దాదావు ఎనిమిది వేల కోట్ల రూపాయలు మాత్రమే అని గణాంక వివరాలు చెబుతున్నాయి. మొత్తం ప్రాజెక్టు వ్యయంలో, బ్యారేజీల కాంపోనెంట్ పది శాతానికి లోపే ఉంది. ప్రాజెక్టు వ్యయంలో సింహభాగం ఖర్చయింది ఇతర ప్యాకేజీల మీద మాత్రమే. అవి కూడా కాంట్రాక్టర్కు బాగా లాభదాయకమైన ప్యాకేజీలే అని మంత్రులు అనుమానాలు వ్యక్తం చేయడం విశేషం. దీంతో పలు కీలక అంశాలపై విచారణకు రంగం సిద్ధం కావాల్సి ఉన్నప్పటికీ సిబిఐ వంటి ప్రఖ్యాత ఏజెన్సీల చేత దర్యాప్తు విషయంలో సర్కారు మీనమేషాలు లెక్కిస్తున్నది.

### సాంకేతిక డొల్లతనం

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సాంకేతికపరమైన అనేక లొసుగులకు సంబంధించి, మరియు ఇతర టెక్నికల్ అంశాలపై సమాధానాలు రావాల్సి ఉంది. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు డిటైల్డ్ డిజైనింగ్, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిందా? లేదా? కాంట్రాక్టర్ కనుసన్నల్లో ఇదంతా జరిగిందా? అనేది తేలాల్సి ఉంది. మరోవైవు ప్రాజెక్టు కాంట్రాక్టు మొత్తాన్ని వివిధ ప్యాకేజీలుగా విభజించడం వెనుక కీలకపాత్ర పోషించింది ఎవరనే విషయమై స్పష్టత అవసరం. ప్రాజెక్టులో విలువైన, అత్యంత లాభదాయకమైన ప్యాకేజీలను కాంట్రాక్టర్ దక్కించుకున్నారా? అనే అనుమానాలపై కూడా విచారణలోనే నిజాలు తెలుస్తాయి. వివిధ ప్యాకేజీల టెండర్ల నిబంధనలను తనకు అనుకూలంగా రూపొందించడంలో కీలకపాత్ర పోషించింది ఎవరు?
రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆరోపించినట్లు వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే అసెంబుల్డ్ పంప్సెట్స్కు నాలుగు వేల కోట్ల రూపాయల చొప్పున సొమ్ము చేసుకున్నారా? ఇందులో ఎవరి వాటా ఎంత? డిఫెక్టు లయబిలిటీలో భాగంగా రిపేరు చేయాల్సిన బాధ్యత ఉన్న కాంట్రాక్టర్, మరి ఆ బిల్లులను ప్రభుత్వానికి ఎందుకు సమర్పించారు? ఇందులో ఎన్ని బిల్లులు ప్రభుత్వం చెల్లించింది? అనే అంశాలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయి. నిర్మించాల్సిన దానికంటే 50 అడుగుల దిగువన పంప్హౌస్లను డిజైన్ చేసిన పాపం ఎవరిది? కాసులకు కక్కుర్తిపడి ఇలా చేశారా? లేదా? ఇంజనీరింగ్ నైపుణ్యం లేకుండానే డిజైన్ చేశారా? వంటి అత్యంత కీలకమైన అంశాలపై కూడా మంత్రులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు తప్పితే సిబిఐ విచారణకు మాత్రం అడుగు ముందు పడడం లేదు.

### ఇంజనీరింగ్ నిపుణులు ఏమంటున్నారు?

కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఇంజనీరింగ్ నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిన నేపథ్యంలో ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా సీబీఐని, సీరియస్ ఫ్రాడ్స్ ఇన్వెస్టిగేషన్ సంస్థనూ ఆదేశించాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత గోపిశెట్టి నిరంజన్ ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ ఇంకా పెండింగ్లోనే ఉంది. ఒకవైవు కాంగ్రెస్ నేత సిబిఐ వంటి సంస్థల తో విచారణ జరిపించాలని కోరుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఆ విషయంపై స్పష్టత ఇవ్వకపోవడం విశేషం.

### మలువులు తిరుగుతున్న వ్యవహారం

ప్రత్యేకించి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్జాతీయ స్థాయిలో బహుళ ప్రాచుర్యం పొందింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితులు తారుమారయ్యాయి. ఆ ప్రాజెక్టు భవితవ్య ప్రశ్నార్థకంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల కాలంలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయం కూడా విస్తృాఎతంగా అధ్యయనం చేసింది. ఒక నివేదికను తయారు చేసింది. నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కాగ్ నివేదికలో ఏముంది అనే విషయం ఇంకా బహిర్గతం కాలేదు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయమై స్పష్టత వస్తుందని, ప్రభుత్వ వివరణ ఇస్తుందని అంతా భావించారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. ఈ పరిణామాలన్నీ కాంట్రాక్టర్లో ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో చేపట్టిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంట్రాక్టుల్లో రింగ్మాస్టర్ పాత్ర పోషించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు కాంట్రాక్టర్ ,గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే రానున్న ముప్పును గ్రహించారని అంటున్నారు.. అంతేకాకుండా అధికార మార్పిడితో రాగల ఇతర మార్పులను దృాఎష్టిలో ఉంచుకుని, ముందుజాగ్రత్త చర్యగా కొందరిని ప్రసన్నం చేసుకునే పనిని కూడా ఎన్నికలకు ముందే నిర్వర్తించారని బహిరంగ ప్రచారం జరుగుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంతడ్డితోపాటు, ఆయన మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు బలంగా నమ్ముతున్నారు అనడంలో సందేహం లేదు. కాళేశ్వరంపై న్యాయవిచారణ జరిపించనున్నామని ముఖ్యమంత్రి రేవంతడ్డి ఇప్పటికే స్వయంగా ప్రకటించారు. అయితే హైకోర్టు ఆ విన్నపాన్ని తిరస్కరించింది. ముఖ్యమంత్రి ఈ విషయంలో ఏం చేయాలనే దిశగా తర్జనభజన పడుతున్నారు.

**వి. వీరాంజనేయులు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్**

## అక్బరుద్దీన్ ఓవైసీ డిమాండ్



ముఖ్యమంత్రితోపాటు కీలక మంత్రులు అందరికీ ఈ విషయంపై మంచి పట్టు ఉండటమే కాక, ఈ వ్యవహారంలో నిజం నిగ్గు తేల్చాలన్న పట్టుదల కూడా ఉంది. అయితే అది ఎన్ని మలువులు తిరుగుతుందో వేచి చూడాల్సిందే. ఈ పరిణామాలు ఇలా ఉండగానే అసెంబ్లీలో మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ సిబిఐ విచారణకు డిమాండ్ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది చాలా కీలకమైన అంశం అని, సిబిఐ విచారణ తోనే అసలైన నిజాలు వెల్లడి అవుతాయని ఆయన స్పష్టంగా ముఖ్యమంత్రి దృాఎష్టికి తెచ్చారు. ఇదంతా సీరియస్గా జరిగితే మాత్ర కాంట్రాక్టర్కు కష్టకాలం రాకమానదు అనే అభిప్రాయం మరోవైవు లేకపోలేదు. మేనేజ్మెంట్ కళలో ఆరితేరిన కాంట్రాక్టర్,ఈ ముప్పును ఏ విధంగా మేనేజ్ చేస్తారోననే అంశం మరోవైవు ప్రాధాన్యతను సంతరించుకుంది.

## మోటార్ల కుంభకోణం అంటూ రెవిన్యూ మంత్రి వ్యాఖ్య





ఒకవైవు రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం సీబీఐ విచారణ అవసరం అనే ఆలోచనలో ఉన్నారని వెంకట్ రెడ్డి ఆరోపణలకు తోడు, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ఈ విషయంలో సిబిఐ విచారణ అవసరం అనే అభిప్రాయంతోనే ఉన్నారని సమాచారం. ఈ విషయంలో ఆరోపణలకు సంబంధించి ఆయన సైతం దూకుడు పెంచారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్హౌస్ గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు మునిగిపోయి, మొత్తం 17 మోటార్లు దెబ్బతిన్నాయని క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇందులో ఆరు మోటార్లు పూర్తిగా నాశనం అయ్యాయని పొంగులేటి వివరించారు. వీటి మరమ్మతుకు కావాల్సిన 12 వందల కోట్ల రూపాయల ఖర్చును ఈ పంప్హౌస్ నిర్మించిన కాంట్రాక్టరే భరిస్తారని, డిఫెక్ట్ లయబిలిటీలో భాగంగా, ఈ బాధ్యత కాంట్రాక్టర్దేనని అప్పటి కెసిఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటనకు విరుద్ధంగా, పంప్హౌస్ రిపేర్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్ దరఖాస్తు చేశారని, ఇది పెండింగ్లో ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి వెల్లడించడం ద్వారా సంచలనం సృాఎష్టించారు. దీనికి సంబంధించి మరిన్ని నిజాలు తెలియాలంటే సిబిఐ విచారణ తప్పదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. వాస్తవానికి సముద్ర మట్టానికి 126 మీటర్ల ఎగువన పంప్హౌస్ నిర్మించాల్సివుండగా, 110 మీటర్ల ఎగువన మాత్రమే పంప్హౌస్ నిర్మించారని కూడా మంత్రి శ్రీనివాస్రెడ్డి ప్రస్తావించారు. దీనిని బట్టి దాదావు 50 అడుగుల తక్కువ ఎత్తులో పంప్హౌస్ నిర్మించారు అని ఆయన విశ్లేషించారు. దీంతో అసలు ప్రాజెక్ట్ డిజైన్ విషయంలో లోటుపాట్లు జరిగాయా అనే అంశంపై చర్చ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలను బట్టి మళ్లీ మొదలైంది.

## కాంగ్రెస్ పైనే అనుమానాలు : రఘునందన్ రావు




కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ తీరుపై పలు అనుమానాలు ఉన్నాయని భారతీయ జనతా పార్టీ నేత , మాజీ శాసన సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. ఎన్నికల ముందు సిబిఐ విచారణకు డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి, ఇప్పుడు ఆ విషయాన్ని పక్కకు పెట్టారని ఆయన మాటలను బట్టి విరుద్ధమవుతున్నది. చిత్తశుద్ధి ఉంటే సిబిఐకి విచారణను కోరాలని ఆయన గుర్తుచేస్తున్నారు.

## మంత్రి కోమటిరెడ్డి దూకుడు



వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే పంప్సెట్లను స్థానికంగా అసెంబుల్ చేయించి, నాలుగు వేల కోట్ల రూపాయల చొప్పున వసూలు చేశారని కాంట్రాక్ట్ రంగంలో అనుభవం కలిగిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృాఎష్టించాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవినీతి ఆరోపణలు రావడం దురదృాఎష్టకరమని, దీంతో తెలంగాణ రాష్ట్ర సమాజం తీవ్ర ఆందోళనలో ఉన్నదని, ఇందులో రింగు మాస్టర్ ఎవరో తేలాల్సి ఉందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు ఇప్పటికే పాలక పక్షంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నాయి.





# సంపాదకీయం

editpage@suryaa.com

జీఎస్టీ అనేది కేంద్రం మరియు రాష్ట్రాలు విధించే వస్తువులు మరియు సేవలపై వినియోగ ఆధారిత పన్ను. ఈ పన్ను ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఆదా యాన్ని పొందుతాయి. జీఎస్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్జించే పన్ను ఆదాయంలో సొంత పన్ను రాబడి, కేంద్ర పన్నుల్లో దాని వాటా ఉంటుంది. కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు పన్నుల రాబడిని రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయిస్తోంది. అయితే, జీఎస్టీ ప్రవేశపెట్టడంతో, రాష్ట్రాలు తమ ఆర్థిక స్వయం ప్రతి పత్తి ని కోల్పోయాయి అందువల్ల తమ వ్యయ అవసరాలను తీర్చడానికి అంతర్ ప్రభుత్వ బదిలీల వ్యవస్థపై ఆధారపడటం పెరిగింది. కాబట్టి, ఇప్పుడు పన్నుల నికర ఆదాయాన్ని రెండింటి మధ్య న్యాయంగా పంపిణీ చేయడం కేంద్రాల బాధ్యత. జనాభా, జీఎస్టీ కేంద్ర నిధులపై ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య వైరుధ్యం పెరుగుతున్నది. తక్కువ జనాభా మరియు ఆర్థికంగా బలంగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు అధికార పంపిణీ యొక్క తక్కువ వాటా కేంద్ర నిధులపై ఉత్తర, దక్షిణ వివాదానికి ప్రధాన కారణాలలో ఒకటి. కేంద్రం తెలంగాణా, ఆంధ్ర ,కర్ణాటక , కేరళ , తమిళనాడు ఐదు రాష్ట్రాల నుండి %+%% పన్ను వసూలు చేసిన మొత్తం.రు 22,26,983.39 కోట్లు. ఐదు రాష్ట్రాలకు కేంద్రం విడుదల చేసింది. రు 6,42,295.05 కోట్లు. యోగి సర్కార్ ఉత్తర ప్రదేశ్ వసూలు చేసిన పన్నులు రు. 3,41,817.60 . కేంద్రం ఇచ్చిం ది.6,91,375.12 కోట్లు.

## దక్షిణాది రాష్ట్రాలపై చిన్నచూపు

సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలలు మిగిలి ఉన్నందున, ఉత్తరాది, దక్షిణాది విభజన కథనం ఊపందుకుంది ఈసారి ఇది ప్రధానంగా రాష్ట్రాల మధ్య కేంద్ర నిధుల కేటాయింపుపై ఉంది. దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర పన్నుల నుంచి తమ చట్టబద్ధమైన వాటాను కోల్పోతున్నాయని వాదిస్తున్నాయి, అయితే కేంద్రం ప్రస్తుత అధికార వికేంద్రీకరణ స్థాయిలను రక్షించడానికి ఫైనాన్స్ కమిషన్ నిబంధనలు ఉద హరించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 7న ఢిల్లీలో "పన్ను పంపిణీలో అన్యాయమైన వైఖరి"కి వ్యతిరేకంగా నిరసన కు సిద్ధపడటంతో ఈ వివాదం మరింత ముదిరి పాకాన పడింది. కేంద్రంలో మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తున్నది. మాచర్ల – నల్గొండ రైల్వే లైన్ కు రూ. 1000/- కేటాయించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన భాగస్వామ్య విధానం కారణంగా ఐదేళ్లలో పన్నుల వాటాలో కర్ణాటక రాష్ట్రం రూ. 62,098 కోట్లను కోల్పోయిందని "సౌత్ టాక్స్ మూవ్ మెంట్" పేరుతో సిద్దరామయ్య కేంద్రానికి వ్యతిరేకంగా ర్యాలీ చేశారు. "14వ ఆర్థి క సంఘం (2015–2020) కింద, కర్ణాటక పన్ను వాటాలో 4.71 శాతం పొందింది, ఇది 15వ ఆర్థిక సంఘం (2020–2025) ద్వారా 3.64 శాతానికి తగ్గించబడింది, ఇది 1.07 శాతం తగ్గింది. అనేక అభివృద్ధి పారామితులలో, భారత దేశం దాదాపు ఒక ఖండం వలె కనిపిస్తుంది, వివిధ రాష్ట్రాలు అభివృద్ధి యొక్క వివిధ దశల్లో ఉన్నాయి. తలసరి ఆదాయం స్థాయిలలో వ్యత్యాసాలు అటువంటి స్పష్టమైన వ్యత్యాసాల అంతర్లీనంగా ఉన్నాయి గత ఆరు సంవత్సరాలుగా ఇటువంటి వ్యత్యాసాలు బాగా పెరిగాయి.


రాబోయే రోజుల్లో తయారీ రంగం సారధ్యంలోని భారత వృద్ధి రాష్ట్రాలకు సమా నంగా పంపిణీ చేస్తారా అనేది కీలకమైన ప్రశ్న. ఆర్థిక పరివర్తనకు అవసరమైన మూడు ముఖ్యమైన సంస్కరణలు: భూమి, కార్మికులు వ్యవసాయం– గత కొన్ని సంవ త్స రాలుగా కేంద్ర ప్రభుత్వం ద్వారా చెనక్కి తీసుకోబడింది, రాష్ట్రాలు తక్కువ-ధర రియల్ ఎస్టేట్, నైపుణ్యం కలిగిన కార్మికులు పన్ను మినహాయింపులు అవసర మయ్యే గణనీయమైన ఉత్పాదక స్థావరాలను ఏర్పాటు చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పరోక్షంగా ఈ సంస్కరణల యొక్క కొన్ని రూపాలను అమలు చేయాలి. కేంద్రం అమలు చేస్తున్న ఆదాయ భాగస్వామ్య నమూనా కొన్ని రాష్ట్రా లకు అన్యాయం గా నష్టం కలిగిస్తుందని బీజేపీ యేతర రాష్ట్రాలకు ప్రతిపాదిత ధ్యం వహిస్తున్న ప్రతిపక్షాలు వాదించాయి. నిధుల పంపిణీ రాష్ట్రాల వ్యక్తిగత సహకారాన్ని తగినంతగా ప్రతిబింబించడం లేదని, ఇది ఆర్థిక కేటాయింపులో అసమానతను దారితీస్తుందని వాదన గట్టిగా వినబడుతోంది. వస్తువులు సేవల పన్ను ప్రవేశ పెట్టడం అనేది ఇటీవలి కాలంలో భారతదేశం యొక్క ఆర్థిక ప్రకృతి దృశ్యంలో అత్యంత ముఖ్యమైన మార్పులు ఒకటి. ఇది 2016 రాజ్యాంగ సవరణ చట్టం, 2016 అమలు ద్వారా జూలై 2017 లో అమల్లోకి వచ్చింది తరువాత, దీనిని పార్లమెంటు అన్ని రాష్ట్ర శాసనసభలు ఆమోదించాయి. ఈ పన్ను దాని 'వన్-నేషన్-వన్-మార్కెట్-వన్-ట్యాక్స్' మోడల్‌తో ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఉత్పాదకత లాభాలను తీసుకు వస్తుందని అంచనా వేయబడింది, దీని ఫలితంగా పన్ను నిర్మాణంలో సంక్లిష్టత తగ్గి దేశీయ ఉత్పత్తి వాణిజ్యానికి అడ్డంకులు తొలగిపోతాయని భావించారు కానీ పంపకాలలో భారీ వ్యత్యాసం కనబడుతుంది.

# 'సహకార సమాఖ్య' స్ఫూర్తిపై బీజేపీ సర్కారు దెబ్బ

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

■ విశేష పాలనా అధికారాలనూ అనుభవిస్తున్న కేంద్ర పెద్దలు ■ రాష్ట్రాలకు రావలసిన నిధుల విషయంలో శీతకన్ను ■ విపక్షాలు పాలించే రాష్ట్ర ప్రభుత్వాలకు మిగిలేది విదిలింపులే ■ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న గవర్నర్ల వ్యవస్థ ■ విపక్ష రాష్ట్రాల నేతలపై సీబీఐ, ఇడి, ఐటీ, యన్.ఐ.ఏ. దర్యాప్తు సంస్థలతో వేధింపులు

మన రాజ్యాంగం భారత్ ను రాష్ట్రాల యూనియన్ గా స్పష్టంగా నిర్వచించింది.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజనచేస్తూ... కేంద్రానికి కీలకమైన ఎక్కువ ఆదాయం వచ్చే శాఖలను కేంద్ర జాబితాలో చేర్చింది. ఖర్చుతో కూడిన పరిమిత అధికారాలనే రాష్ట్రాలకు ఇచ్చింది..ఉమ్మడి జాబితాలోని అంశాలలో కూడా కేంద్రానికి-రాష్ట్రాలకు చట్టాలను చేసుకొనే అధికారాలను సమానంగా ఇస్తూ ఒకవేళ వాటి మధ్య ఘర్షణ వస్తే మాత్రం కేంద్రం మాటే చెల్లుబాటు అయ్యేలా పెత్తనం అప్పగించింది. వీటితో పాటు పై మూడు జాబితాలలో చేర్చని అధికారాలను అవశిష్ట అధికారాల పేరుతో కేంద్రానికి అధికారాలను ఇచ్చింది. అనేక ఆదాయ వనరులను,విశేష పరిపాలనా అధికారాలనూ అనుభవిస్తూ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని పాలించే రాజకీయ పార్టీలకు సంతృప్తి ఉండటం లేదు.వాటి అధికార దాహం చల్లారటం లేదు. కేంద్రానికి ఆదాయం ప్రధానంగా రాష్ట్రాల నుండే వస్తుంది. చట్టప్రకారం కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో నుండి రాష్ట్రాలకు ధర్మబద్ధంగా,న్యాయ బద్ధంగా రావలసిన నిధుల రాష్ట్రాలకు పంపిణీ చేసే బాధ్యతను రాజ్యాంగం కల్పించింది. అయినా కేంద్ర ప్రభుత్వాలు విపక్షాలు పాలించే రాష్ట్ర ప్రభుత్వాలను తమకు గల విశేష అధికారాలతో, అన్యాయంతో తమ గుప్పిటలో ఉంచుకోవటానికి కృషి చేస్తున్నాయి.గవర్నర్ల వ్యవస్థను తమ ఏజెంట్లుగా ఉపయోగించుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను పరోక్షంగా వేధిస్తున్నాయి.రాష్ట్ర పార్టీలలో చీలికలు తెచ్చి ప్రభుత్వాలను పడగొడుతున్నాయి. రాజ్యాంగ నియమాలను ఎదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి.గతంలో కాంగ్రెస్ కూడా రాష్ట్ర ప్రభుత్వాలను అన్యాయంగా పడగొట్టింది. అందునా వామపక్ష పార్టీలు అధికారంలో గల కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలను అనేకసార్లు పడగొట్టింది.ఇప్పుడు బీజేపీకూడా అదేమార్గాన్ని అనుసరిస్తుంది. విపక్షాల పట్ల పక్షపాత ధోరణితో గవర్నర్ల వ్యవస్థను గత 10 ఏళ్లలో మోడీ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది.విపక్ష రాష్ట్రాలకు న్యాయంగా దక్కాల్సిన పన్నులలో వాటా ఇవ్వకుండా అనేక కోతలు పెడుతుంది. విపక్ష రాష్ట్రాలను సీబీఐ, ఇడి,ఐటీ, యన్.ఐ.ఏ. మొదలైన దర్యాప్తు సంస్థలను ఉపయోగించి మోడీ ప్రభుత్వం వేధిస్తుంది. వాటిని బీజేపీ జేబు సంస్థల స్థాయికి దిగజార్చింది. మరో పక్క సెస్సుల పేరుతో రాష్ట్రాలకు వచ్చే ఆదాయానికి గండి కొడుతూ కేంద్రమే వసూలు చేసుకుంటుంది.అందుకే విపక్ష ముఖ్యమంత్రులు ఆందోళన బాట పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధినేతల నినాదాలతో మొన్న ఢిల్లీలోని జంతర్ మంతర్ దద్దరిల్లింది.మొన్న గురువారం నాడు విపక్ష ముఖ్యమంత్రులు నిరసన దీక్షలతో దేశ రాజధాని హోరెత్తింది. కర్ణాటక సీఎం సిద్ద రామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ ఉదయం ధర్నా చేశారు, తమిళనాడుకు చెందిన డీఎంకే, దాని మిత్ర పక్షాలు,




ఎంపీలు సంఘీభావం తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికి కేరళ సీఎం విజయ్ కేంద్రం తీరుపై చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు జతకట్టారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ,విపక్షాల సమరోత్సాహం కూడా ఈ నిరసనలకు ఒక ప్రధాన కారణం. అయితే, కేంద్రం-రాష్ట్రాల మధ్య ఉన్న ఆదాయ పంపిణీ పై ఏర్పడిన తగాదాలు ఈ నిరసనకు మూల కారణం అయిందని విషయం మరువరాదు. ఈ పోరు అంతిమంగా ఉత్తర-దక్షిణ భారత దేశ సమస్యలుగా ప్రతిబింబించే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఇప్పుడు కిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఐదేళ్ల సంవత్సరాలలో ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీవ్రతరమైంది. అత్యధిక పన్ను వసూళ్లతో అధిక ఆదాయం సమకూర్చే దక్షిణాది రాష్ట్రాలు తమవాటాలో అరకొరగా నిధులు పొందుతూ ఉంటే, అంతంత మాత్రమే ఆదాయం కలిగిన ఉత్తరాది బీజేపీ రాష్ట్రాలు మోడీ పక్షపాత పాలనతో అధిక నిధులను కాజేసుకుపోయే అసమాన,అన్యాయ ధోరణి ఇందుకు కారణం.ఒకవైపు జనాభాను అదుపులో ఉంచుతూ,అధిక ఉ త్పాదకతను సాధించి, బోలెడంత పన్ను వసూళ్ళు చేయడమే మేము చేసిన నేరమా! అని,దక్షిణాది రాష్ట్రాలు వేస్తున్న ప్రశ్నలకు కేంద్ర ఆర్థికమంత్రి వద్దకానీ,మోడీ వద్ద కానీ సహేతుక సమాధానం లేదు. కేంద్ర ప్రభుత్వం విపక్షాలను ఉద్దేశపూర్వకంగా అణచివేస్తుంది అనే భావన దక్షిణాది రాష్ట్రాల్లో పాతుకుపోయింది. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం కావాలి. సీఎంలు ఆందోళన బాట పట్టడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అసహనం వ్యక్తం చేశారు. ఫైనాన్స్ కమిషన్ నిర్ణయం ప్రకారమే అంతా జరుగుతుందని అందులో తమ ప్రమేయం ఏమీ ఉండదని ఆమె చెప్పుకొచ్చారు.అయితే ఫైనాన్స్

కమీషన్ ఛైర్మన్ ను,ఇతర ఇతర సభ్యులను తమ పార్టీ అనుచర గణంతో నియమించేది ఎవరు.? కేంద్రమే కదా! ఇక ఆ గూటి చిలక వేరే పాట పాడుతుందా? "ఇదంతా వేర్పాట్ల ఆలోచన దోరణి వల్ల జరుగుతుందని బీజేపీ కేంద్ర నాయకులు అంటున్నారు. ఈ నిధుల పంపిణీ ప్రస్తుతం 15వ ఆర్థిక కమిషన్ సిఫారసుల పరిధిలో జరుగుతున్నది. అయితే, ఆ కమిషన్ ఉపయోగించిన సూత్రం పైన సంపన్న రాష్ట్రాలకు ఏకాభిప్రాయం లేదు.రాష్ట్రాలలో ఆదాయాన్ని బట్టి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ పంపిణీ మాత్రం జనాభా ప్రతిపదికన జరుగుతూ ఉండటం ప్రస్తుత వివాదానికి అసలు కారణం. తక్కువ జనాభా కారణంగా, సంపన్న దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.అదాయాలు పెద్దగా లేని ఉత్తరాది రాష్ట్రాల్లోని జనాభా పెరుగుతూ ఉండటం అవి కేంద్రంలో నిధులు అధిక వాటాను పొందగలుగుతున్నాయి.రేపు 'డీలిమిటేషన్' వల్ల తక్కువ జనాభా వల్ల తక్కువ ఎం.పీ సీట్లు దక్షిణాది రాష్ట్రాలకు వస్తాయి.ఫ్యామిలీ ప్లానింగ్ అనే గత ప్రభుత్వ పథకాలను దక్షిణాది రాష్ట్రాల వలే అమలు పరచక పోవటం వల్ల ఉత్తరాది రాష్ట్రాల అధిక ఓటర్లతో ఉత్తరాది ఎం.పీలు ఎన్నిక అవుతారు. కేవలం ఉ త్తరాది ఎంపీలతో దేశ పాలన సాగుతుంది. అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింతగా నష్టపోతాయి.

ఇకనైనా కేంద్ర -రాష్ట్ర సంబంధాలను తెగేదాక లాగకూడదు. 16వ ఫైనాన్స్ కమిషన్ అయినా ఏ మేరకు దిద్దుబాటు చర్యలను సూచిస్తుందో వేసి చూడాల్సి ఉంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కేవలం రాజకీయ కారణాలతో,మొత్తం దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షత చూపుతుందనేది వారి ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న నిరసనల దక్షిణానికి చెందిన తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. .కేంద్రం నిధుల విషయంలో అన్యాయానికి గురవుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఉంది. నిధుల విషయమై ఇప్పటికి ఇప్పటివరకూ కెసిఆర్ ప్రభుత్వం కేంద్రంపై అలుపు లేని పోరాటం చేసింది.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నోరు మెదపడం లేదు. కర్ణాటకలోని సాటి కాంగ్రెస్ ప్రభుత్వం సమర శంఖం పూరించినప్పటికీ ఎందువలనో ఇక్కడ సర్కారులో మాత్రం కదలిక ఇంకా రాలేదు.బహుశా కొత్త సర్కారు కనుక ఇల్లు సర్దుకుంటుంది కావచ్చు.

ఏది ఏమైనా కే.సీ.ఆర్ అనే రాజాంగ నిపుణుడు చెప్పినట్లు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సమాఖ్య దిశగా ప్రయాణించాలి.ఉ త్తర-దక్షిణ ధ్రువాలుగా కాకుండా దేశమంతా ఒక్కటే,ప్రజలంతా భారతీయులే అనేభావంతో సహకార సమ్మెక్యతా భావంతో ముందుకు సాగాలి.

# అరకొర నిధులతో ఆశలు నెరవేరేనా!?

■ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయడం కష్టమే ■ జాబ్ కేలండర్ ప్రకటన నిరుద్యోగుల్లో ఆశలు ■ బడ్జెట్లో గ్రామీణ వికాసానికి కొంత ఊరట ■ ఆరోగ్య శ్రీ పథకంలో కొంత పెరుగుదల సముచితం ■ ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ నిధులపై లేని స్పష్టత

భాస్కర్ యలకుంటి
8919464488

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం 2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను వంద రోజులలో కచ్చితంగా నెరవేర్చి తీరుతామని ఖచ్చితంగా ప్రకటించింది. ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో పూర్తిస్థాయిలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడం కష్టమైనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ను పరిశీలిస్తే పట్టణ ప్రగతిని కాస్త పక్కన పెట్టి గ్రామీణ వికాసానికి కొంత ఊరట కలిగించినట్లు కనబడుతుంది. జాబ్ కేలండర్ ప్రకటన నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తి స్తు న్నాయి. పటిష్టమైన ఐటీ విధానం తెస్తామనడం వల్ల కొంతమేర ఐటీ విధానంలో మార్పులు వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖకు మొత్తం మీద తగ్గింపు ఉన్న ప్పటికీ ఆరోగ్య శ్రీ పథకంలో కొంత పెరుగుదల ఊరట కలిగిస్తు న్నది. ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టం లేకుండా రాష్ట్ర బడ్జెట్ ను ప్రతిపాదించడం కొంత చర్చనీయాంశంగా మారింది. విద్యకు ఒక శాతం అదనపు కేటాయింపు చేయగా కళ్యాణ లక్ష్మీకి ప్రత్యేక పద్దు లేకపోవడం కొసమెరుపు. ఆరు గ్యారంటీలకు మరియు గ్రామీణ వికాసానికి పెద్దపీట వేస్తూ బడ్జెట్ ప్రతిపాదన కనబడుతుంది. బడ్జెట్ లో ఈ రెండింటి వాటా సుమారు మూడోవంతు ఉండడం గమనా ర్హం. ఆరు గ్యారంటీల అమలుకు కనీసం 80 వేల కోట్లు అవసరం పడుతుండగా కేవలం 53,196 కోట్లను ప్రతిపాదించడం శోచనీ యం. మహిళల్కు పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2,500 చొప్పున ఆర్థిక సాయం, రూ.500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి ఏటా 6 కోట్ల రూపాయల వ్యయం కానుండగా,రూ.500 కి గ్యాస్ సిలిండర్ అందించడానికి ఏటా రూ.2,923 కోట్ల సబ్సిడీ అవసరం పడుతుంది. కాగా ఆర్టీసీ

జీరో టికెట్ కొరకు నెలకు రూ.300 కోట్లు కేటాయింపు చేయడం కొంత ఊరట కలిగిస్తున్నది. కాగా రైతు భరోసా పథకం కింద రైతు లు, కౌలు రైతులకు ఎకరానికి ఏటా రూ.15,000 చొప్పున, వ్యవసాయ కూలీలకు రూ.12,000 చొప్పున ఆర్థిక సాయంతో పాటు వరి పంటకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చుటకు కనీసము 29 వేల కోట్ల రూపాయలు కేటాయించవలసిన అవసరం ఉన్నది. ఇందిరమ్మ ఇళ్లను భారీ ఎత్తున చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం అందుకు కావలసిన నిధుల విషయంలో మాత్రం స్పష్టతనివ్వలేదు. ఏటా నియోజకవర్గానికి 3,500 ఇళ్లు చొప్పున నిర్మించాలని లక్ష్యం గా పెట్టుకున్నప్పటికీ కేటాయింపు మాత్రం కేవలం రూ.7,740 కోట్లు ప్రతిపాదించింది. కానీ వ్యవసాయానికి రూ.15 వేల కోట్లు ఇస్తేనే ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి అవుతుందని ఒక అంచనా. విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు గాను యువవికాసానికి రూ.10 వేల కోట్లు అవసరం అవుతాయి. అట్లే గృహజ్యోతికి రూ. 4,164 కోట్లు,చేయూతకు రూ.21వేల కోట్లు అవసరం పడనున్నాయి. వీటన్నింటికీ సరిపడా నిధులను కేటాయించకపోవడం వల్ల పూర్తిస్థాయి అమలు కొంత ప్రశ్నార్థకమేనని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు.

గ్రామీణ వికాసానికి రూ.40,080 కోట్లు కేటాయించడం శుభ పరిణామం. గతంలో పోలిస్తే విద్యకు 1.05 శాతం అదనంగా కేటా యింపులు కొంత ఊరట కలిగిస్తున్నది. కానీ వైద్య ఆరోగ్యశాఖలో రూ.661కోట్లు తగ్గడం కొంత నిరాశ కలిగిస్తున్నది. ఆరోగ్యశ్రీ కి అయ్యే వ్యయాన్ని పెంచడం కొంత ఆశాజనక పరిణామం. పట్టణాల అభివృద్ధికి బడ్జెట్ లో తక్కువ కేటాయింపులే జరిగాయి. 129 మునిసిపాలిటీలు,12 కార్పొరేషన్లలో అభివృద్ధి పనులు,జీతభత్యాలు, నిర్వహణ వ్యయాల కింద రూ.11,692 కోట్లు మాత్రమే కేటాయిం చడం కొంత నిరాశ కలిగిస్తున్నది. తాజా బడ్జెట్ ను క్షుణ్ణంగా పరిశీలిస్తే సంక్షేమం వైపు కొంత మొగ్గు చూపినట్లు కనపడుతుంది. సంక్షేమానికి బడ్జెట్ లో రూ.45,149 కోట్లు కేటాయించడం దీనికి




నిదర్శనం. కాకపోతే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లకు కేటాయింపులు ప్రత్యేకంగా లేకపోవడం కొంత నిరాశ కలిగిస్తుంది. వాటికయ్యే వ్యయాన్ని సంక్షేమ శాఖల నిధుల నుంచే తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. అట్లే ఈ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీ అంశాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం చూస్తుంటే దాన్ని విస్మరించారనే విమర్శ వినబడుతుంది.

బడ్జెట్ ను సమగ్రంగా పరిశీలిస్తే పన్ను ఆదాయం గతంతో పోలిస్తే చాలా ఎక్కువగా కనబడుతుంది. రెవెన్యూ రాబడులు రూ. 2 లక్షల పైచిలుకు, మూలధన రాబడులు రూ.68,585 గా పేర్కొనడం చూస్తుంటే ఆశల పల్లకిలో ఊరేగినట్లు కనబడుతుంది. స్థూలంగా రెవెన్యూ రాబడులను రాబట్టడం కొరకు పన్ను వడ్డింపు భారీగా ఉ ండడం భయమని అంచనాకు వస్తున్నారు. గతేడాదితో పోలిస్తే మూలధన వ్యయం తగ్గడం కొంత వాస్తవ రూపాన్ని సంతరించుకుం దని చెప్పవచ్చు. రాష్ట్ర వృద్ధిరేటు 14.7%నుంచి 11.3% కి క్షీణించింది. రాష్ట్ర తలసరి ఆదాయం కూడా తగ్గింది. గతంతో పోలిస్తే ద్రవ్యలోటు అంచనాకు మించి పెంచబడింది. జిఎస్డిపి లో 3.5% చూపెట్టడంతో ఈ మేరకు ద్రవ్య లోటు కనబడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పన్నుల్లో వాటాను పెంచడం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ను తగ్గించడం జరిగిందని తెలుస్తుంది. గత బడ్జెట్లో ప్రతిపాదించిన రుణా ల కంటే ఏకంగా 50% ఎక్కువగా ఈసారి అప్పులపద్దు చూపడం, రుణ సమీకరణ మొత్తం బడ్జెట్లో 25% కావడం గమనార్హం. ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ మోసం బయటపడిందని ,కొందరు ఆశలు రేకెత్తించి గోరంత అమలు కూడా లేని బడ్జెట్ గా మారిపోయిందని ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తుండగా, ఇది వాస్తవానికి దగ్గరగా ఉన్న బడ్జెట్ అని,సంక్షేమానికి పెద్దపీట వేసే దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. ఎవరి వాదోపవాదనలు ఎలా ఉన్నా బడ్జెట్ అంచనాలు పేదవాడిని ఏ మేరకు ఆదుకుంటాయో తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాలి.

# కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

■ దేశంలో అత్యాధునిక ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు విశాఖ స్టీల్ ■ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం శోచనీయం ■ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్లుగా ఆందోళనలు ■ విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ నాడు తెన్నేటి ఉద్యమం ■ విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి మూడేళ్ళు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం.... ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాడికొండ ఎమ్మెల్యే టి. అమృత రావు, ప్రతి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32 మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటు లో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970లో దానం చేశారు. 1970 జూన్ లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళి కలు మొదల

య్యాయి. 1971 జనవరి 20న ఇందిరా గాంధీ చేత కర్మాగారం యొక్క శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977 లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదు ర్చు కున్నారు. రూ.3897.28 కోట్లు అంచనా తో 3.4 మిలి యన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవ డానికి 20 ఏళ్ళ పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేస్తూనే జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరా గాంధీ చొరవ తోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ %c% కో సమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉ




ద్యోగస్తుల పట్టణానికి శంకు స్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ ఉండి విడివడి రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ గా గుర్తింపు పొందినది.

వైజాగ్ స్టీల్ గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశం లోని అత్యాధునిక మైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యా సాంకేతిక సహకారంతో నిర్మించ బడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్త య్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభ మైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9 వేల కోట్లకు చేరుకుంది.

1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉ త్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది.

(మిగతా రేపటి సంచికలో)

# వీళ్లు మేధావులా? మేతావులా?

రాష్ట్రంలో మేధావులు ఉన్నారా ! లేరా ! ఉంటె వీళ్లు మేధావులా లేక మేతావులా !! మేధావులు అనబడేవారు దేశానిని , రాష్ట్రాన్ని కష్టంలో ఉన్నపుడు , ఇబ్బందుల్లో పడినపుడు ప్రజలకు మేమున్నాము అని ధైర్యంచెప్పాలి. అది మేధావులుగా వారి బాధ్యత. దాక్టర్ల , రిటైర్డ్ ఐఏస్ లు , లాయర్లు , ప్రొఫెసర్లు , ఇతరరంగాలలో సమాజం కొరకు పనిచేస్తున్న వారిని మనం మేధావులుగా చెప్పుకుంటాము. అలాంటివారు గా దాక్టరు జయప్రకాశ్ నారాయణ , ఉండవల్లి , తెలకపల్లి రవి , ప్రొ :నాగేశ్వర్ , చలసాని శ్రీనివాసరావు , ఐలయ్య లాంటి వారిని రెండు తెలుగు రాష్ట్రాలలో మేధావులుగా గుర్తింపబడ్డారు.మరి రాష్ట్రంలో ఈరోజు ఇంత అరాచకం జరుగుతుంటే నోరు ఎత్తరేమి ? 1500 రోజులుగా రాజధాని ప్రజలు పోరాటం చేస్తూంటే ఈ మేధావుల స్పందన ఏది ? నెలరోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెచేస్తుంటే వాళ్ళ స్పందన ఏది ? రాష్ట్రంలో ఒక సలహాదారునికి ప్రజలసొమ్ము నెలకు రెండుకోట్లు జీతం ఇస్తుంటే వీరి స్పందన ఏది ? ఐదేళ్లలో మద్యపానినిషేధం చేస్తానని చెప్పి ,అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి తనసొంత బ్రాండ్ల సారాయి అమ్ముకుంటుంటే ఏమి చేస్తున్నారు ? సారాయి అమ్మకం మీద 25 వేల కోట్లరూపాయలు తాకట్టుపెట్టి అప్పుచేస్తుంటే నోరెత్తరేమి ? మేధావులుగా వీళ్ళభాధ్యత ఏమిటి ? వీళ్లు మేధావులా .....మేతావులా ??

నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819



# బ్యాంక్ షేర్లు పడేశాయ్.. నష్టాలతో ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలు చవిచూశాయి. దిగ్గజ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలను పడగొట్టాయి. అంతరా ్జతీయంగా మిశ్రమ సంకేతాలు, పెద్దగా ప్రభావం చూపే అంశాలు లేకపోవడం కూడా మార్కెట్ సెంటిమెంట్ను దెబ్బతీసింది. ఫలితంగా నేటి ట్రేడింగ్లో సూచీలు పతనమయ్యాయి. సెన్సెక్స్ ఏకంగా 500 పాయింట్లకు పైగా దిగజారగా.. నిఫ్టీ 166 పాయింట్లు కోల్పోయింది. క్రితం సెష న్ నాటి ముగింపు (71,595.49)తో పోలిస్తే.. ఈ ఉదయం సెన్సెక్స్ 71,722 వద్ద స్వల్ప లాభంతో ట్రేడింగ్ను ప్రారంభించింది. అయితే, బ్యాంకింగ్తో పాటు ఇతర రంగాల్లో ప్రధాన షేర్ల లో అమ్మకాలు వెల్లువెత్తడంతో కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఒక దశలో 70,922.57 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. చివరకు 523 పాయింట్లు దిగజారి 71,072 .49 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 166.50 పాయింట్లు పతనమై 21,616 వద్ద ముగిసింది. డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు పెరిగి రూ.83గా ఉంది. ఐటీ, హెల్త్కేర్ మినహా సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, లోహ, చమురు రంగ సూచీలు 1-4 మేర కుంగాయి. నిఫ్టీలో కోల్ ఇండియా, హీరో మోటార్స్, భారత్ పెట్రోలియం, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ షేర్లు నష్టపోగా.. రెడ్డీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, విప్రో, దివిస్ ల్యాబ్స్, హెచ్సీఎల్ టెక్నాలజీస్ స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి.

## హైదరాబాద్లో స్థిరమైన రిజిస్ట్రేషన్లు

### నైట్ ఫ్రాంక్ ఇండియా

హైదరాబాద్ : నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదిక ప్రకారం, జనవరి 2024లో 5,411 రెసిడెన్షియల్ ప్రాపర్టీలు సంవత్సరానికి 1% స్వల్ప క్షీణతను నమోదు చేశాయి ( . నెలలో నమోదు చేయబడిన ఆస్తుల మొత్తం విలువ రూ3,279 కోట్లు గా ఉంది, ఇది సంవత్సరానికి 24% ఎక్కువగా ఉంది, ఇది అధిక విలువ కలిగిన గృహాల విక్రయం వైపు కదలికను సూచిస్తుంది. హైదరాబాద్ నివాస మార్కెట్లో హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి మరియు సంగారెడ్డి అనే నాలుగు జిల్లాలు ఉన్నాయి మరియు ప్రాథమిక మరియు ద్వితీయ రియల్ ఎస్టేట్ మార్కెట్లకు సంబంధించిన గృహ విక్రయాలను కవర్ చేస్తుంది.

జనవరి 2024లో, హైదరాబాద్లో రూ 25 50 లక్షల ధర పరిధిలో ఉన్న 47% ఆస్తులు హైదరాబాద్లో ఆస్తి రిజిస్ట్రేషన్లలో అతిపెద్ద కేటగిరీగా ఉన్నాయి, అయితే రూ 25 లక్షల కంటే తక్కువ ధర ఉన్న ఆస్తులు మొత్తం రిజిస్ట్రేషన్లో 15% వాటాను తగ్గించాయి. ముఖ్యంగా రూ 1 కోటి మరియు అంతకంటే ఎక్కువ ధర కలిగిన ఆస్తుల విక్రయాల రిజిస్ట్రేషన్ల వాటా జనవరి 2023లో 8%తో పోలిస్తే 2024 జనవరిలో 14%కి గణనీయంగా పెరిగింది.

## లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పేటెంట్ కు దరఖాస్తు

ముంబై ... లార్డ్స మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క గ్లోబల్ హెల్త్కేర్ విభాగం అయిన లార్డ్స్మెడ్, ట్రైగ్లిజరైడ్స్, యూరిక్ యాసిడ్, ఆల్కలీన్ ఫాస్ఫేటేస్, బిలిరుబిన్, కాల్షియం (ఆర్సెనాజో 3), క్రియేటినిన్, గ్లూకోజ్, సీరం గ్లుటామిక్ పైరువిక్ ట్రాన్సమినేస్ /అస్పార్టేట్ అమినోట్రాన్స్ఫెరాస్, అలనైన్ అమినోట్రాన్స్ఫేరేస్ మరియు టోటల్ ప్రొటీన్ కోసం 10 ప్రపంచ స్థాయి రీ-ఏజెంట్ మరియు డయాగ్నస్టిక్ టెస్టింగ్ కిట్ల సెట్ను విడుదల చేసింది. ఈ రీ-ఏజెంట్ మరియు డయాగ్నొస్టిక్ టెస్ట్ కిట్లు 99.7 శాతం ఖచ్చితత్వం, అత్యధిక స్థాయి సున్నితత్వం, 24 నెలల షెల్ఫ్-లైఫ్, ప్రత్యేకమైన ప్యాకేజింగ్ మరియు సరసమైన ధరలతో వస్తాయి. లార్డ్స మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎండి సీఈఓ



సచ్చిదానంద్ ఉపాధ్యాయ్ మాట్లాడుతూ, దీర్ఘకాలిక మరియు అంటు వ్యాధుల ప్రాబల్యం, పెరుగుతున్న అవగాహన నేపథ్యంలో సరసమైన మరియు నాణ్యమైన రీ-ఏజెంట్ మరియు డయాగ్నస్టిక్ కిట్ల కోసం భారతదేశంలో డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. భారతీయ పేటెంట్లు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినందున, గ్లోబల్ మార్కెట్లలో సులభంగా ఆమోదం పొందేందుకు మేము మా కిట్ల కోసం భారతదేశ పేటెంట్లను దాఖలు చేసాము. మా బలమైన ఉత్పాదక సామర్థ్యం , దేశీయ మరియు గ్లోబల్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్తో, నాణ్యమైన డయాగ్నస్టిక్ కిట్ల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి మేము కృషి చేస్తున్నాము... అని అన్నారు.

### బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రతో

## మహీంద్రా కనస్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఒప్పందం




ముంబై, : మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా యొక్క కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ డివిజన్ ( , తన నిర్మాణ పరికరాల విభాగానికి తగిన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించడానికి బ్యాంక్ ఆఫ్ మహా రాష్ట్రతో వ్యూహాత్మక భాగస్వామ్యం గా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మహీంద్రా మహీంద్రా కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ శ్రీ జలజ్ గుప్తా మరియు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర రిటైల్ ఎంఎస్ఎంఈ జిఎం రాజేష్ సింగ్,ఎండి చైర్మన్ ఏఎస్ రాజీవ్ ఆశీష్ పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర. సమక్షంలో ఎంఓయుపై సంతకం చేశారు.

ఈ సందర్భంగా మహీంద్రా మహీంద్రా లిమిటెడ్ కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ జలజ్ గుప్తా మాట్లాడుతూ, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు అందు బాటు లో ఉన్న మా కస్టమర్లకు దేశ వ్యాప్తంగా ఉన్న నమ్మకాన్ని అందించి, అత్యుత్తమ ఆర్థిక పరిష్కారాలను అందించడంలో ఈ భాగస్వామ్యం మాకు సహాయపడుతుంది. అవసరమైన ప్రేరణ మరియు విశ్వాసం, వాటిని అభివృద్ధి చేయడానికి అనుమతిస్తుంది. ఈ టై-అప్ ఎంసిఈ మరియు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర రెండింటినీ ఒకదానికొకటి విస్తారమైన నెట్వర్క్ యొక్క స్వాభావిక బలాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, దాని 2,400 పైగా శాఖలు మరియు 46 జోనల్ కార్యాలయాల విస్తృత నెట్వర్క్తో ఈ సహకారం ద్వారా అనేక రకాల ఫైనాన్సింగ్ ఎంపికలను అందిస్తుంది.

## మారుతి సుజుకి టూర్ రేంజ్ 5 లక్షల అమ్మకాలు

న్యూఢిల్లీ : దేశంలో ప్రముఖ మరియు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య వాహన శ్రేణి, మారుతీ సుజుకి టూర్ శ్రేణి భారతదేశంలో 5 లక్షల విక్రయాల మైలురాయిని చేరుకుంది. వాణిజ్య వాహనాల మార్కెట్ యొక్క డైనమిక్ డిమాండ్లను సజావుగా తీర్చడానికి ప్రారంభించబడిన టూర్ శ్రేణి వ్యక్తులు మరియు వ్యాపారాలకు లెక్కలేనన్ని వృద్ధి అవకాశాలను అందించడం ద్వారా వాణిజ్య చలనశీలత ల్యాండ్స్కేప్ను మార్చింది.



ఈ సందర్భంగా మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, మా టూర్ శ్రేణి అనేక వ్యవస్థాపక ఆకాంక్షలలో భాగమైందని, వారి విజయ మార్గంలో విశ్వసనీయ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. మారుతి సుజుకి వ్యాపారాల కోసం పనికిరాని సమయాన్ని తగ్గించడం యొక్క కీలకమైన ప్రాముఖ్యతను అర్థం చేసుకుంది మరియు టూర్ రేంజ్ ఈ వాగ్దానాన్ని నిలకడగా అందించింది, దాని వినియోగదారులకు అంతరాయం లేని కార్యకలాపాలను అందిస్తుంది. ఈ వాహనాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అవసరమైన ఫీచర్లను కూడా కలిగి ఉంటాయి. సిఎన్జి పవర్ట్రెయిన్ ఎంపిక రన్నింగ్ ఖర్చును గణనీయంగా తగ్గిస్తుంది మరియు కార్బన్ పాదముద్రను కూడా తగ్గిస్తుంది.

ట్రావెల్ మరియు టూరిజం నుండి యాప్ అగ్రిగేటర్లు మరియు ఉద్యోగుల రవాణా వరకు, వాణిజ్య వాహన రంగంలోని వివిధ అప్లికేషన్లను పరిష్కరించడంలో టూర్ పరిధి కీలకమైనది. విభిన్న వాహనాల పోర్ట్ఫోలియోను కలిగి ఉంది, ఇది అధిక ఇంధనాన్ని తిరిగి అందించడం ద్వారా మరియు అసమానమైన విశ్వసనీయతను అందించడం ద్వారా మెరుగైన కార్యాచరణ సామర్థ్యాన్ని అందిస్తుంది.

## టి-హబ్ తో అల్గోభారత్ భాగస్వామ్యం



హైదరాబాద్ అల్గోభారత్, అల్గోరాండ్ ఫౌండేషన్ భారతదేశ-కేంద్రీకృత చొరవ, భారతదేశంలోని ప్రముఖ ఇంక్యుబేటర్లలో ఒకటైన టి-హబ్లో తన స్టార్టప్ ల్యాబ్ ప్రోగ్రామ్ను అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. స్టార్టప్ ల్యాబ్ అనేది ఒక సంవత్సరం పాటు కొనసాగే కార్యక్రమం, ఇది ఇరవై ఎంపిక చేసిన వెబ్3 స్టార్టప్ల ఉత్పత్తి, మార్కెట్ మరియు నిధుల సంసిద్ధత వైపు కదులుతున్నప్పుడు వారికి ఇంటెన్సివ్ టెక్నికల్ మరియు బిజినెస్ మెంటార్షిప్ మరియు ప్రీ-సీడ్ ఫండింగ్ను అందజేస్తుంది.

తమ వినూత్నమైన మరియు ప్రభావంతో నడిచేవెబ్ 3 సొల్యూషన్లను ప్రదర్శించడానికి ఆహ్వానించబడిన పాన్-ఇండియా స్టార్టప్ టీమ్ల కోసం దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించినట్లు ప్రకటించాయి. దరఖాస్తు ప్రక్రియ మార్చి 15, 2024 వరకు కొనసాగుతుంది, ఎంపిక చేసిన వారిని మార్చి 18న ప్రకటిస్తారు మరియు హైదరాబాద్లోని టిహబ్లో దాదాపు ఆరు మిలియన్ చదరపు అడుగుల ఆవిష్కరణ కేంద్రంలో మార్చి 22న ప్రోగ్రామ్ కిక్ఆఫ్ జరగనుంది. డిసెంబరు 2023లో ఢిల్లీలో జరిగిన అల్గోరాండ్ ఇంపాక్ట్ సమ్మిట్లో ముగిసిన క్రియేటింగ్ ఇంపాక్ట్ పిచ్ కాంపిటీషన్ యొక్క విజయాన్ని పునరుద్ధరింపజేస్తూ, స్టార్టప్ ల్యాబ్ ఆరోగ్య సంరక్షణ, సరఫరా గొలుసు, స్థిరత్వం, ఆర్థిక అంశాలతో సహా నిలువుగా పారదర్శకత మరియు మరింత చేరికను పెంచడానికి బ్లాక్చెయిన్ టెక్నాలజీని ఉపయోగించే పరిష్కారాలను కోరుకుంటుంది. చేర్చడం, మరియు వ్యవసాయం. కీలకమైన మైలురాళ్లను సాధించిన స్టార్టప్ల ఇండియా ఫండ్లో భాగంగా అల్గోరాండ్ ఫౌండేషన్ నుండి ప్రీ-సీడ్ ఫండింగ్కు అర్హులు.

అల్గోరాండ్ ఫౌండేషన్ ఇండియా కంట్రీ హెడ్ అనిల్ కకాని మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ హబ్ మరియు స్టార్టప్ ఎకోసిస్టమ్లో భారతదేశంలోని మా అద్భుతమైన వెబ్3 స్టార్టప్ల కోసం అల్గోరాండ్ స్టార్టప్ ల్యాబ్ ప్రోగ్రామ్ను కిక్స్టార్ట్ చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ప్రోగ్రామ్ వెబ్3 స్టార్టప్లకు మౌలిక సదుపాయాల మద్దతు, ఎండ్-టు-ఎండ్ టెక్నికల్ మరియు బిజినెస్ మెంటార్షిప్ మరియు పెట్టుబడిదారులు మరియు కస్టమర్లకు వారి పరిష్కారాలను పైలట్ చేయడానికి మరియు వారి వెంచర్లను స్కేల్ చేయడానికి యాక్సెస్ను పొందేందుకు అవకాశాన్ని అందిస్తుందన్నారు.

### సెయింట్ గోబైన్తో చేతులు కలిపిన ఉడాన్ క్యాపిటల్

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ఫిన్టెక్ ప్లేయర్లలో ఒకటైన ఉడాన్ క్యాపిటల్ , సెయింట్-గోబైన్ యొక్క అనుబంధ సంస్థ, ప్రపంచంలోని ప్రధాన గాజు తయారీదారులు అయిన సెయింట్-గోబైన్ గ్లాస్ బిజినెస్ యొక్క డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్కు రూ. 170 కోట్లకు పైగా వర్కింగ్ క్యాపిటల్ను పంపిణీ చేయడానికి వీలు కల్పించినట్లు ఈ రోజు ప్రకటించింది. .

సెయింట్-గోబైన్ ఇండియా గ్లాస్ బిజినెస్ చీఫ్ సేల్స్ మరియు మార్కెటింగ్ ఆఫీసర్ ఆనంద్ సంతానం మాట్లాడుతూ, సెయింట్-గోబైన్లో, మేము మా కస్టమర్లతో నిజమైన భాగస్వామ్యాన్ని విశ్వసిస్తాము. భాగస్వామ్యం యొక్క ఉత్తమ ప్రదర్శనలలో వ్యాపార వృద్ధి ఒకటి. ఛానెల్ ఫైనాన్సింగ్ మరియు తద్వారా సమర్థవంతమైన వర్కింగ్ క్యాపిటల్ మేనేజ్మెంట్ మా భాగస్వాముల వ్యాపార వృద్ధికి అంతర్భాగంగా ఉంటుంది. ఉడాన్ క్యాపిటల్ తో మా భాగస్వామ్యం డిస్ట్రిబ్యూషన్ చైన్ అంతటా పంపిణీదారులను ప్రోత్సహించే వాతావరణాన్ని పెంపొందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ఉడాన్ క్యాపిటల్, మా ప్రాధాన్య భాగస్వామి ఎందుకంటే వారు త్వరగా పంపిణీ చేయడం, వేగవంతమైన టర్నరౌండ్ సమయం తక్కువ డిఫాల్ట్ రేట్కు ప్రసిద్ధి చెందారు. ఇప్పటివరకు, 100+ నగరాల్లోని మా పంపిణీదారులు కొలేటరల్-ఫ్రీ లోన్లను ఆస్వాదించడానికి, ఇన్వెంటరీని యాక్సెస్ చేయడానికి మరియు ముందస్తు చెల్లింపు లేకుండా ఉత్పత్తులను విక్రయించడానికి విజయవంతంగా ఆన్బోర్డ్ చేసారు అని అన్నారు

ఉడాన్ క్యాపిటల్ హెడ్ చైతన్య అడపా మాట్లాడుతూ, ఉడాన్ క్యాపిటల్లో, భారతదేశ వాణిజ్యం కోసం నెక్స్ట్-జెన్ వర్కింగ్ క్యాపిటల్ ఉత్పత్తులను నిర్మించాలనే మా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి బలమైన భాగస్వామ్యాలను ఏర్పరచాలని మేము విశ్వసిస్తున్నాము. మా సెయింట్- గోబైన్ ప్రోగ్రామ్ దీనికి ఒక నిదర్శనం.. అని అన్నారు


## గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-14, టెండర్ ప్రకటన

RFQ నెం.53/EE-14/KZ/GHMC/2023-24, తేది: 12-02-2024

**పని యొక్క పరిధి:** "హైదరాబాద్లోని చుడీబజార్లోని EVM గోడౌన్లో నిల్వ చేయబడిన పాత ఎన్నికల మెటీరియల్ నాన్ స్టాట్యూరీని ముక్కలు చేయడం మరియు పారవేయడం - చట్టబద్ధత లేని మెటీరియల్ మరియు ఇతర స్క్రాప్ వస్తువులను పారవేయడం" కోసం సీల్డ్ కొటేషన్లు. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : సీల్డ్ కొటేషన్స్ పొందేందుకు ఆఖరి తేది మరియు సమయం :** 20-02-2024 మ॥ 3.00 గం॥లకు. **సీల్డ్ కొటేషన్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 20-02-2024 మ॥ 3.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ -14, KZ, GHMC, ఫోన్ నెం. 9701111524. **గమనిక:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్ 14, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ నుండి స్పెసిఫికేషన్ పొందవచ్చు మరియు సీల్డ్ కొటేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో, సర్కిల్ 14, 5వ అంతస్తు, అబిసిస్ పార్కింగ్ కాంప్లెక్స్అబిడ్స్, హైదరాబాద్లో సమర్పించాలి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 14, గోషామహల్, KZ, GHMC

DIPR.RO.No.10357-PP/CL/Advt/1/2023-24 , Dt : 12-02-2024



DBS

## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు మా రిమైండర్లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం. పూర్తి రుణ మొత్తాన్ని **20.02.2024**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **20.02.2024న ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఇ-వేలం ప్లాట్ఫారమ్లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | కస్టమర్ పేరు | బ్రాంచ్ పేరు | స్థూల ఆదాయం | నికర ఆదాయం |
|---|---|---|---|---|
| 41137429 | నాగరాజు సంగా | లక్సెట్టిపేట్ | 6.40 | 6.20 |
| 41137825 | కుదుర్పాక వెంకటేష్ | లక్సెట్టిపేట్ | 50.7 | 44.9 |
| 56336403 | ఆవుల యెల్లమ్ | పొన్నాల్ | 107.6 | 91.00 |
| 56336264 | భిక్షపతి మంత్రి | పొన్నాల్ | 20.7 | 17.5 |
| 61234916 | శ్రీకాంత్ కుమార్రెడ్డి మొలుగు | రామచంద్రా పురం, హైదరాబాద్ | 126.5 | 109.00 |
| 61235043 | పెద్దింటి సందీప్ రెడ్డి | రామచంద్రా పురం, హైదరాబాద్ | 403.5 | 385.00 |
| 46179724 | షిర్డి కుమార్ | మల్కాజిగిరి హైదరాబాద్ | 33.00 | 26.00 |
| 46131601 | జి రంగరాజు | మల్కాజిగిరి హైదరాబాద్ | 23.2 | 22.00 |
| 33339294 | బగ్గని కుమారస్వామి | జమ్మికుంట | 53.4 | 50.4 |
| 33339829 | ఎల్కంటి హరీష్ | జమ్మికుంట | 46.1 | 46.1 |

తేది : 10.02.2024
స్థలం : చెన్నై

అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

• DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ కింద అనుబంధ సంస్థ


## 6వ పశు వికాస్ దినోత్సవంలో 1 లక్షకు పైగా పశువులకు చికిత్స

ఎస్ఎంఎఫ్జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్), తమ 6వ పశు వికాస్ డే ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతిపెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460+ ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు మరియు 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు.

పశువుల సంరక్షణతో పాటు, ఎస్ఎంఎఫ్సి ఇండియా క్రెడిట్ ఫిబ్రవరి 4 నుండి ఫిబ్రవరి 10, 2024 వరకు దేశవ్యాప్తంగా కమ్యూనిటీ కోసం 300కి పైగా ఆరోగ్య సంరక్షణ శిబిరాలను నిర్వహించింది. దాదావు 30,000 మందికి పైగా ప్రయోజనం పొందారు. 6వ పశు వికాస్ దినోత్సవం లో భాగంగా మొత్తం 1,25,000 పశువులను చేరుకోవటం తో పాటుగా వాటి ఆరోగ్యం పై ప్రభావం చూపింది.



600 పట్టణాలు మరియు 65,000+ గ్రామాలలో భారతదేశ వ్యాప్తంగా వినియోగదారుల అవసరాలను తీర్చడం లో కంపెనీ యొక్క విభిన్న వర్క్ఫోర్స్ ఒక వ్యూహాత్మక తోడ్పాటుదారునిగా వుంది. రుణాల ద్వారా కలలకు నిధులు సమకూర్చడం మరియు తాము పనిచేసే స్థానిక కమ్యూనిటీలలో మెరుగైన జీవనోపాధి కోసం గ్రామీణ భారతదేశాన్ని మెరుగుపరచడం ద్వారా మొత్తం సమ్మిళిత పర్యావరణ వ్యవస్థను నిర్ధారించడంపై దృష్టి పెడుతుంది.

పశు వికాస్ దినోత్సవం లో దేశవ్యాప్తంగా 4000 మందికి పైగా ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు, వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనటంతో పాటుగా విజయవంతంగా కార్యక్రమ నిర్వహణలో తోడ్పాటు అందించారు.

### షార్క్ ట్యాంక్ ఫీచర్ కంపెనీ, అప్లైయన్స్.ఏ.ఐ

## రూ 34 కోట్ల సమీకరణ

అప్లైయన్స్.ఏ.ఐ, భారతదేశవు మొట్టమొదటి ఏ.ఐ ఆధారిత గృహోపకరణాల సంస్థ ఛ143 కోట్ల విలువతో ఛ34 కోట్లకు ఒక సీడ్ రౌండ్ను పెంచింది. ఈ రౌండ్కి ఖోస్లా వెంచర్స్ నాయకత్వం వహిస్తుంది, వీరు ఓపెన్ ఏ.ఐ, రాబిట్ మరియు సర్వం వంటి బహుళ ఏ.ఐ-కేంద్రీకృత స్టార్టప్లలో పెట్టుబడి పెట్టారు. ఖోస్లా వెంచర్స్ 20 సంవత్సరాలుగా బోల్డ్, ప్రభావవంతమైన మరియు ప్రారంభ ఇన్నోవేటివ్ స్టార్టప్లలో పెట్టుబడి పెడుతోంది. వారి పోర్ట్ఫోలియోలో డోర్డాష్, బ్లాక్, ఇన్స్టాకార్ట్, గిట్లాబ్ మరియు స్ట్రిప్ వంటి సిలికాన్ వ్యాలీ యొక్క కొన్ని అతిపెద్ద విజయ కథనాలు ఉన్నాయి. ఖోస్లా వెంచర్స్, చాట్జీపీటీ సృష్టికర్తలైన ఓపెన్ ఏ.ఐలో మొదటి వెంచర్ ఫండ్ పెట్టుబడి దారు, నిర్వహణలో 15 బిలియన్ల ఆస్తులతో, ఫండ్ ఏ.ఐ, సుస్థిరత, ఎంటర్ప్రైజ్, వినియోగదారు, ఆరోగ్యం మరియు సరిహద్దు సాంకేతికతలతో సహా అనేక రంగాలలో పెట్టుబడి పెడుతుంది.'అప్లైయన్స్'గా పిలువబడే మొదటి ఉత్పత్తి, 8 అంగుళాల టచ్స్క్రీన్పై 500 రకాలు గైడెడ్ వంటకాలతో ప్రీలోడ్ చేయబడింది. స్మార్ట్ జార్లో భోజనం దాదావు హ్యాండ్స్-ఫ్రీగా వండుతారు. స్మార్ట్ జార్లో బ్లేడ్, థర్మల్ సెన్సార్ మరియు హీటింగ్ ఎలిమెంట్ ఉన్నాయి మరియు 16కి పైగా వంట పనులు చేయగలవు. వాటిఫ్లాగ్షిప్ ఏ.ఐ కుకింగ్ అసిస్టెంట్తో హార్డ్వేర్ స్టార్టప్ దాదావు 700 గంటల సమయాన్ని ఖాళీ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## పేటీఎంలో చైనా పెట్టుబడులు!

న్యూఢిల్లీ: వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఓసీఎల్) అనుబంధ సంస్థ అయిన పేటీఎం పేమెంట్స్ సర్వీసెస్ లిమిటెడ్లో (పీపీఎస్ఎల్) చైనా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్డీఐ) వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది. పేమెంట్ అగ్రిగేటర్లు, పేమెంట్ గేట్వేల నియంత్రణ మార్గదర్శకాలకు అనుగుణంగా పేమెంట్ అగ్రిగేటర్గా పని చేయడానికి లైసెన్సు కోసం పీపీఎస్ఎల్ 2020 నవంబరులో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ)కి దరఖాస్తు చేసింది. అయితే 2022 నవంబరులో ఆర్బీఐ ఆ దరఖాస్తును తిరస్కరిస్తూ ఎఫ్డీఐ నిబంధనల్లోని ప్రెస్నోట్ 3 నిబంధనలకు కట్టుబడుతూ మరోసారి దరఖాస్తు సమర్పించాలని పీపీఎస్ఎల్ను ఆదేశించింది. వాస్తవానికి ఓసీఎల్లో చైనాకు చెందిన యాంట్ గ్రూప్ పెట్టుబడులున్నాయి. ఈ మేరకు ప్రెస్నోట్ 3కి కట్టుబడుతూ ఓసీఎల్ నుంచి తమకు అందిన పెట్టుబడులకు ఆమోదముద్ర పొందడం కోసం 2022 డిసెంబరు 14వ తేదీన పీపీఎస్ఎల్ కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసింది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని పీపీఎస్ఎల్లో చైనా పెట్టుబడుల వ్యవహారం అంతటినీ ఇంటర్ మినిస్టీరియల్ కమిటీ ఒకటి పరిశీలనకు చేపట్టింది. కొవిడ్-19 అనంతర కాలంలో దేశీయ కంపెనీల అవకాశవాద టేకోవర్లను నిరోధించడం లక్ష్యంగా ఏ రంగంలోని కంపెనీలో అయినా భారతదేశ సరిహద్దులను పంచుకునే దేశాల నుంచి ఎఫ్డీఐలు స్వీకరించడానికి ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని ప్రెస్నోట్ 3 నిర్దేశిస్తోంది. చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, అఫ్ఘనిస్థాన్.. మన దేశంతో భూసరిహద్దు పంచుకునే దేశాలు.

## డి బీర్స్ ఫారెవర్ మార్క్ ఐకాన్ కలెక్షన్స్



హైదరాబాద్ : అర్థవంతమైన సంబంధాలు, శాశ్వత ప్రేమను సెలబ్రేట్ చేసుకునే డీ బీర్స్ డి బీర్స్ ఫారెవర్ మార్క్ ఈ ప్రేమికుల రోజున సహజమైన, అందమైన వజ్రాలతో ఎప్పటికీ గడిపే క్లాసిక్ ఫారెవర్ మార్క్ ఐకాన్ కలెక్షన్ ను పరిచయం చేసింది. రాత్రి ఆకాశంలో నక్షత్రాల తేజస్సును సూచించడానికి రూపొందించిన ఫారెవర్ మార్క్ ఐకాన్ సేకరణ వారి ప్రత్యేక ప్రయాణాన్ని జరుపుకోవాలనుకునే భాగస్వాములకు లేదా వారి సమయం నుండి ముఖ్యమైన క్షణాన్ని బంధించాలనుకునేవారికి సరైనది.

అందమైన, సహజమైన వజ్రం యొక్క ప్రకాశాన్ని పెంచడానికి రూపొందించబడిన ఫారెవర్ మార్క్ ఐకాన్ సేకరణలో స్టైలిష్ చెవిపోగులు, అసమాన గాజులు, విలక్షణమైన ఉంగరాలు మరియు సమకాలీన పెండెంట్లు ఉన్నాయి. ఇవి 18కె పసుపు, తెలుపు మరియు గులాబీ బంగారంతో రూపొందించబడ్డాయి. అలంకరించిన ఓపెన్ వర్క్, రంగురంగుల ఎనామెల్, పావే సెట్ వజ్రాలు మరియు వివిధ డైమండ్ ఆకారాలను కలిగి ఉన్న డిజైన్లతో, ఫరెవర్ మార్క్ ఐకాన్ సేకరణ సమకాలీన మరియు అప్రయత్నమైన చక్కటి ఆభరణాలు, ఇది సొంతంగా ధరించవచ్చు లేదా ఇతర ఇష్టమైన ముక్కలతో ఒక ప్రత్యేకమైన ప్రకటనను సృష్టించడానికి లేయర్ చేయబడింది. ది ఫరెవర్ మార్క్ ఐకాన్ కలెక్షన్ అనేది శృంగారం మరియు అధునాతనత యొక్క సారాన్ని సంగ్రహించడానికి రూపొందించబడిన జాగ్రత్తగా రూపొందించిన భాగాల క్యూరేటెడ్ ఎంపిక

.డీ బీర్స్ ఫారెవర్ మార్క్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ ప్రతిహరి మాట్లాడుతూ.. ఫరెవర్ మార్క్ ఐకాన్ కలెక్షన్ శాశ్వతమైన ప్రేమ మరియు విలువైన కట్టుబాట్ల యొక్క సారాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ కాలాతీత డిజైన్లు క్లాసిక్ సరళతతో పాటు సొగసైన అధునాతనతను మిళితం చేస్తాయి. రోజువారీ దుస్తులకు అనువైనవి, అవి ఆ మరపురాని క్షణాలను గుర్తు చేస్తాయి. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా, మా సేకరణలోని ఐకానిక్ ముక్కలను అన్వేషించడానికి మేము జంటలను ఆహ్వానిస్తున్నాము, ప్రతి ఒక్కటి వారి సంబంధాల శాశ్వత స్వభావానికి చిహ్నంగా రూపొందించబడ్డాయన్నారు.


Repco Home Finance

## REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ఖమ్మం బ్రాంచ్ :** 1వ అంతస్తు,. కె ఆర్ ప్లాజా, నెం. 4-2-658/3, ప్లాట్ నెం. 9, నెం. 118, మమతా హాస్పిటల్ రోడ్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పైన, ఖమ్మం - 507 001

### ఇ-వేలం విక్రయ ప్రకటన

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్స్ట్రక్షన్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

ఖమ్మం బ్రాంచ్లోని **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** నుండి రుణాలు తీసుకున్న **రుణగ్రహీతలు & సహ రుణగ్రహీతలు** మరియు బాధ్యత వివరాలు ఇక్కడ అందించబడ్డాయి, అయితే కంపెనీ SARFAESI చట్టం కింద నోటీసు జారీ చేసింది మరియు అధీకృత అధికారి తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకుని జారీ చేశారు. క్రింద పేర్కొన్న తేదీలలో అమ్మకానికి నోటీసు మరియు కంపెనీ ఇప్పుడు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (అమలు) రూల్స్ 2002లోని సెక్షన్ 8 & 9 కింద "షరతు ఉన్నట్లే" మరియు "షరతు ప్రకారంగా" ఆస్తులను విక్రయించాలని నిర్ణయించింది.

**ఇ-వేలం తేది/సమయం : 20-03-2024, సమయం : 11.00 a.m సా॥ 12.00 p.m**
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

**ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 19-03-2024 సా॥ 4.00 గం॥లు**

**క్రమ సంఖ్య 1: రుణగ్రహీత: శ్రీ అవిరేణి జానకి రామయ్య,** S/o. శ్రీ అవిరేణి పోసయ్య మరియు **సహ-రుణగ్రహీత: శ్రీమతి అవిరేణి భాగ్య లక్ష్మి,** W/o. శ్రీ అవిరేణి జానకి రామయ్య, **డిమాండ్ నోటీసు తేదీ: 06.05.2023, డిమాండ్ నోటీసు (లోన్ ఖాతా నం.220187100015 1)** ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం **రూ.16,32,819/- 04.05.2023** నాటికి మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి. స్వాధీనం **తేదీ 28.08.2023. 31.01.2024** నాటికి **ప్రస్తుత బకాయి మొత్తం: రూ.17,99,436/-.**

**ఆస్తి వివరణ: షెడ్యూల్ I :** 623.46 చ.గ.ల విస్తీర్ణంలో బహిరంగ ప్రదేశంలో ఉన్న మొత్తం భూమి మరియు భవనం. (521.29 చ.మీ.) Sy.నెం.115, బుర్హాన్పురం, ఖమ్మం జిల్లా, కింది సరిహద్దులలో: పశ్చిమం: గోనె రాధాకృష్ణకు చెందిన ఇం.నెం. 11-8-200, తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: గోపినేని జాన్సీదేవి స్థలం మరియు రాంబాబు, వేపచేడు లలితమ్మ ఇళ్లు

**షెడ్యూల్ II :** రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. S-4 (బేరింగ్ 1-1. నం. 11-8-199/11), 1155 చ.అడుగుల పునాది విస్తీర్ణంతో 2వ అంతస్తు. (సాధారణ ప్రాంతాలతో సహా) 38.96 చ॥ గజాల యొక్క అనుపాత అవిభక్త వాటాతో కలిపి. విష్ణు జానకిరాముని స్టిల్ట్లో కేటాయించిన కార్ పార్కింగ్ ప్రాంతంతో పాటు, కింది సరిహద్దులలో: పశ్చిమం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై,

**రిజర్వ్ ధర : రూ. రూ. 30,96,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 3,09,600/-** కనీస బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 25,000/-

**క్రమ సంఖ్య .2: రుణగ్రహీత: శ్రీ తరగల సందీప్,** S/o. శ్రీ సాయిబాబా మరియు **సహ-రుణగ్రహీత: శ్రీమతి పోతు రెడ్డి ప్రవల్లిక,** W/o. శ్రీ సందీప్, **డిమాండ్ నోటీసు తేదీ: 20.09.2022, డిమాండ్ నోటీసు (లోన్ ఖాతా నం.2201870000291 )** ప్రకారం **19.09.2022** నాటికి **క్లెయిమ్ చేయబడిన మొత్తం** రూ.23,20,959/-తో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులు. స్వాధీనం చేసుకున్న **తేదీ 27.04.2023, 31.01.2024** నాటికి **ప్రస్తుత బకాయి మొత్తం: రూ.27,19,949/-.**

**ఆస్తి వివరణ:** సై.నెం.56/RU, గుర్రాలపాడు రెవెన్యూ గ్రామం నుండి 127.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న ప్లాట్ నెం.20 భాగం మొత్తం, గ్రామ పంచాయతీ పరిధిలో, ఖమ్మం రూరల్ జిల్లా, ఖమ్మం రూరల్ జిల్లా, (RCC రూఫ్ హౌస్ 664-70 చ.అ.). సరిహద్దులు : (పత్రం ప్రకారం), తూర్పు : 30' 43" వెడల్పు రోడ్డు, పడమర: షాబాబు సైదిరెడ్డి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.21, దక్షిణం: ప్లాట్ నెం.20 భాగం.

**రిజర్వ్ ధర : రూ. రూ. 36,33,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 3,63,300/-** కనీస బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 25,000/-

ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s కేన్బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ (CCSL) శ్రీ ప్రతాప్ కంజిలాల్ - 9832952602, శ్రీ DD పఖారే - 8898418010 ని కలవండి

ఆస్తిని తనిఖీ చేయడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్, అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చు. సంప్రదింపు నంబర్లు 08742239666 & 9581840099.

తేది : 05.02.2024

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# టీ- ఫైబర్‌కు మోక్షం

● ఇంటర్‌నెట్‌పై ఫోకస్

● సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: అంతర్జాల వ్యవస్థకు సంబంధించి నూతన పంథా లో పయనించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది .ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శరవేగంగా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఇళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలకు వేగవంతమైన ఇంటర్నెట్ ఇవ్వాలన్న లక్ష్యంతో తొమ్మిదేళ్ల క్రితం టి-ఫైబర్ అట్టహాసంగా ప్రారంభమైంది. అయితే అది మూలనపడటంతో ఇన్ని సంవత్సరాలుగా దానికి మోక్షం లభించలేదు. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిచేయడంపై ప్రత్యేక దృాఎష్టిని సారించింది. 33 జిల్లాల్లోని 589 మండలాలు, 12,751 గ్రామ పంచాయతీలు, 10,128 రెవెన్యూ గ్రామాల పరిధిలో 83.58 లక్షల మందికి ఇంటర్నెట్ అందనుంది. తొమ్మిదేళ్లు కావస్తున్నా సగం కూడా పూర్తికాని ఈ ప్రాజెక్టుకు నిధుల్లేక పనులు నిలిచిపోయాయి. సామాన్యులకూ ఐటీ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తాజా బడ్జెట్ లో దీనికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. కృాఎత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీని ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో వినియోగించనున్నారు. అందుకు ఐటీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బడ్జెట్ లో ఐటీ శాఖకు ప్రభుత్వం రూ.774 కోట్లు కేటాయించింది. గతేడాది బడ్జెట్ లో కేవలం రూ.362 కోట్లు కేటాయించారు.

ఈ ప్రాజెక్ట్ ప్రారంభించే సమయంలో మొత్తం రూ.4వేల కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ పథకానికి భారత్ నెట్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయనుంది. తెలంగాణ మాజీ ఐటీ మంత్రి కేటీ రామారావు 2017లో రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద దీన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎక్కువ మంది ప్రజలకు టెలిమెడిసిన్, విద్య అవకాశాలను అందిస్తారు. ఆరోగ్యం, విద్యను మెరుగుపరుస్తారు. టీఫైబర్ ద్వారా గృాఎహాలకు 4-100 ఎంబీపీఎస్, సంస్థలకు ఆన్-డిమాండ్ 20-100 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ సరఫరా అవుతుంది.

# నియామక ప్రక్రియను పారదర్శకం

● రోజ్‌గార్ మేళా కింద ఉద్యోగాలు పొందిన లక్షమందికి నియామక పత్రాలు
● సామర్థ్యం ప్రదర్శించే వారికి సమాన అవకాశాలు ● వికసిత్ భారత్‌లో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలక పాత్రే ● పదేళ్లలో 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలు
● దేశానికి అంకిత భావంతో సేవ చేయడం కీలకం



డిల్లీ: నియామకాల ప్రక్రియను తమ ప్రభుత్వం పారదర్శకంగా మార్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం ఆయన రోజ్గార్ మేళా కింద ఉద్యోగాలు పొందిన లక్షమందికిపైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం నియామక ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తోందన్నారు. దీంతో ప్రతి ఒక్క అభ్యర్థి తన సామర్థ్యం ప్రదర్శించేలా సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. అభ్యర్థి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకొన్న నాటి నుంచి అపాయింట్మెంట్ లేఖను అందుకొనే వరకూ ఉన్న సమయాన్ని కుదించామన్నారు. గత ప్రభుత్వాలు నియామక ప్రక్రియల్లో జాప్యం చేసేవి. దీంతో అవి సుదీర్ఘంగా సాగేవి. ఆ సమయంలో లంచాల వసూళ్లు వంటివి జోరుగా చోటు చేసుకొనేవి. కానీ, మా ప్రభుత్వం నియామకాలను పారదర్శకంగా చేపడుతోంది.

దేశానికి యువత సేవ చేసేలా 2014 నుంచి వారికి సహకరించాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని వ్యాఖ్యానించారు. మా వికసిత్ భారత్ ప్రయాణంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలక పాత్రే. నేడు కొత్తగా చేరుతున్న లక్షమంది ఉద్యోగులు మాకు నూతన శక్తిని అందిస్తారు. వారు ఏ శాఖలో చేరారన్నది ముఖ్యం కాదు.. దేశానికి అంకిత భావంతో సేవ చేయడం కీలకం. గత ప్రభుత్వంతో పోల్చుకొంటే ఈ పదేళ్లలో మేం 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలను కల్పించాం అని ప్రధాని తెలిపారు. యువతకు 10 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ అక్టోబర్ 2022లో రోజ్గార్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాజాగా ఆయన కర్మయోగి భవన్‌కు శంకుస్థాపన చేశారు. మిషన్ కర్మయోగి కింద వివిధ వర్గాలను సమన్వయం చేసుకోవడానికి ఈ భవనాన్ని వినియోగించనున్నారు. సామర్థ్యాల పెంపునకు అవసరమైన సంకల్పాన్ని ఇది బలోపేతం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

# తమిళ అసెంబ్లీలో ప్రసంగం చదవని గవర్నర్

**మరోమారు స్టాలిన్ ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య ఉన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి**




చెన్నై : తమిళనాడు సర్కార్ కు ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్ రవి షాక్ ఇచ్చారు. స్టాలిన్ ప్రభుత్వానికి గవర్నర్ కు మధ్య ఉన్న విభేదాలు మరోసారి బయట పడ్డాయి. సోమవారం తమిళనాడు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు గవర్నర్ ఆర్.ఎన్ రవి అసెంబ్లీకి వచ్చారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభించిన కొద్ది నిమిషాలకే తన ప్రసంగాన్ని ముగించారు.

ఆయన ప్రసంగం ప్రారంభంలో సీఎం స్టాలిన్, స్పీకర్, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం తాను ప్రసంగం చదవడం లేదని చెప్పి ముగించారు. ప్రసంగంలోని అంశాలు సరిగా లేవన్నారు. ప్రసంగం ప్రారంభించే ముందు, పూర్తయిన తర్వాత జాతీయ గీతం ఆలపించాలని తాను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానని గవర్నర్ ఆర్.ఎన్ రవి అన్నారు. కానీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అందుకే తాను ప్రసంగం చదవ లేదని గవర్నర్ తేల్చి చెప్పారు. ప్రసంగంలోని చాలా అంశాలపై తనకు అభ్యంతరాలున్నాయని గవర్నర్ ఆర్.ఎన్ రవి తేల్చి చెప్పారు. అసలు నిజాలు, క్షేత్రస్థాయి పరిస్థితులకు ప్రసంగంలోని అంశాలు ప్రతిబింబించడం లేదన్నారు. ఇటీవల కేరళ రాష్ట్రంలోనూ ఇలాంటి ఘటన జరిగింది. అక్కడి గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కూడా ప్రసంగంలోని కేవలం లాస్ట్ పేరా చదవి గవర్నర్ ప్రసంగాన్ని ముగించారు.

# బలపరీక్షలో నితీశ్ కుమార్ గెలుపు

**ఐదుగురు విపక్ష సభ్యులు మద్దతు..**



పాట్నా... బిహార్ లో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. బలపరీక్షలో సీఎం నితీశ్ కుమార్ గెలిచారు. అంచనా కంటే 4 ఓట్లు ఎక్కువగానే నితీశ్ సాధించారు. 129 మంది సభ్యుల మద్దతు ఆయనకు లభించింది. ఐదుగురు విపక్ష సభ్యులు ఆయనకు మద్దతు నిచ్చారు. సభ విశ్వాసం నితీశ్ పొందిన సమయంలో ఆర్జేడీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. బీజేపీ, జేడీ (యూ) నేతృాఎత్వంలోని నితీశ్ కుమార్ ప్రభుత్వం బలపరీక్షకు సిద్ధమైన సమయంలో వేళ ట్విస్టులు చోటుచేసుకున్నాయి. ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి ఇటు బీజేపీ, జేడీ (యూ).. అటు ఆర్జేడీ తమవంతు ప్రయత్నాలు చేశాయి. బిహార్లో నితీశ్ కుమార్ ప్రభుత్వానికి తగినంత బలం ఉంది. సభ విశ్వాసం పొందడం సులభమే. బీజేపీ సపోర్టో సునాయాసంగానే బలపరీక్ష గండం గట్టెక్కుతుందని భావించారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్షం ఆర్జేడీ తన వ్యూహాలకు పదును పెట్టింది. తన బలాన్ని ప్రదర్శించేందుకు ఎత్తుగడలు వేస్తోంది. ఈ సమయంలో ట్విస్టులు చోటుచేసుకున్నాయి. బిహార్ లో సోమవారం బడ్జెట్ సెషన్ ప్రారంభమైంది. తొలుత గవర్నర్ ప్రసంగించారు. ఆ తర్వాత ఆర్జేడీకి చెందిన స్పీకర్ అవధ్ బిహారీ చౌధరీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం ద్వారా స్పీకర్ అవధ్ బిహారీ చౌదరిని తొలగించారు. బీజేపీ-జేడీయూ నేతలు ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో స్పీకర్ పై అవిశ్వాసాన్ని పెట్టారు. ఈ ప్రక్రియ పూర్తన తర్వాత బలపరీక్ష జరిగింది. ముగ్గురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎన్డీఏ పక్షాన కూర్చోవడం ఆసక్తికరంగా మారింది. ఓటింగ్ లో నితీశ్ కు అనుకూలంగా ఓటేశారని తేలింది. అంతకుముందు నాటకీయ పరిణామాలు జరిగాయి. జేడీ(యూ) ఆ పార్టీ సభ్యులకు విప్ జారీ చేసింది. పాట్నాలో ఓ హోటల్ లో బస చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలో బీజేపీ-జేడీ(యూ) శిబిరం నుంచి 8 మంది ఎమ్మెల్యేలు మిస్సైయ్యారు. అయితే వారిలో ఏడుగురు తిరిగివచ్చేశారు. మరొకరు జాడ తెలియలేదు. ఆర్జేడీ ఎమ్మెల్యేలను పట్నాలోని ఆ పార్టీ నేత తేజస్వీ యాదవ్ ఇంటికి తరలించారు. అయితే ఆర్జేడీ ఎమ్మెల్యే చేతన్ ఆనంద్ను హౌస్ అరెస్ట్ చేయడంపై వివాదం రేగింది. ఈ ఘటనపై ఆయన సోదరుడు పోలీసులకు కంప్లైట్ చేశారు. దీంతో తర్వాత ఆయన ఇంటికి వచ్చేశారు. చేతన్ ఆనంద్ ఓటింగ్కు దూరంగా ఉంటారని వార్తలు వచ్చాయి. ఆ సమయంలో ఆర్జేడీ నేత తేజస్వి నివాసం వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. భారీగా పోలీసు బలగాలను మోహరించారు. దీనిపై ఆర్జేడీ నేతలను మండిపడ్డారు. సీఎం నితీశ్ కుమార్, పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారాన్ని బిహార్ ప్రజలు గమనిస్తున్నారని ఆర్జేడీ నేతలు అన్నారు. పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ ఆర్జేడీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు.

# మాది నిరుద్యోగుల పక్షపాతి సర్కారు

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ ● తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్
● వయో పరిమితి పెంపు ● 46 ఏళ్ల వయసు ఉన్న వారికి సైతం ముఖ్యమంత్రి వెసులుబాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: నిధులు, నియామకాలు, నీళ్లు ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా ఉద్యోగాలు రాక నిరుత్సాహం గా ఉన్న యువతకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు ఉద్యోగాల భర్తీపై తమ ప్రభుత్వం కృాఎతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రకటించారు.ఇప్పటికే టీఎస్పీఎస్సీ ప్రక్షాళనతో పాటు ఉద్యోగాల భర్తీ కోసం పలు చర్యలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటివరకూ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితి మించి పోయిందని బాధపడుతున్న వారికి ఊరట లభించనుంది.తెలంగాణలో పదేళ్లుగా నిరుద్యోగులు ఎదురుచూస్తున్న పలు నోటిఫికేషన్లను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం అంతకంటే ముందు వారు దరఖాస్తు చేసుకునే ఉద్యోగాల వయో పరిమితి పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే గరిష్ట వయో పరిమితిని రెండేళ్లు పెంచింది. ఈ మేరకు అసెంబ్లీ సాక్షిగానే జీవో జారీ చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం ఉన్న 44 ఏళ్ల నుంచి 46 ఏళ్ల వరకూ ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రశ్నాపత్రాల లీకేజీలు, టీఎస్పీఎస్సీ అక్రమాల కారణంగా నిరుద్యోగులు తమ విలువైన వయస్సును నష్టపోయారు. దీంతో పలు చోట్ల నిరుద్యోగులు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో వయో పరిమితి పెంచాలనే డిమాండ్లు వచ్చాయి. వీటిని పరిశీలించిన ప్రభుత్వం వయో పరిమితిని 46 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో త్వరలో 563 పోస్టులతో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అలాగే 15 వేల పోలీసు ఉద్యోగాలను కూడా త్వరలో భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# పతాకస్థాయిన జల జగడం




## అధికార పక్షం వర్సెస్ విపక్షం

● రేవంత్ రెడ్డి, కెసిఆర్‌ల నడుమ ఇక ప్రచ్ఛన్న పోరు ● కాళేశ్వరంపై కౌంటర్‌గా నల్లగొండ సభ ● ముదురిపాకాన కృష్ణా నది ప్రాజెక్టుల వివాదం ● ఏపీ సర్కార్‌ను ముగ్గులోకి లాగిన నీళ్ల పంచాయతీ ● అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ● కృష్ణానది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబమంటూ అసెంబ్లీలో తీర్మానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల అనంతరం సైతం రాష్ట్ర రాజకీయాలు మలువు తిరుగుతున్నాయి. అధికార పక్షం వర్సెస్ ప్రధాన ప్రతిపక్షం అన్నట్టుగా రాజకీయాలు రూపుదిద్దుకుంటున్నాయి. సమీప భవిష్యత్తులో కూడా జరజగడం తెలంగాణ రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య ప్రచ్ఛన్న పోరుగా మారిపోయే అవకాశాలు ఉన్నాయి. ఫలితంగా పురుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సైతం వివాదంలోకి లాగే దిశగా రాజకీయాలు ఊపందుకున్నాయి. మారిన తాజా రాజకీయ పరిణామాల్లో భాగంగా ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో జలయుద్ధం మొదలైంది. జగన్ ప్రభుత్వానికి మేలు చేసేలా కేసీఆర్ నాడు నిర్ణయాలు తీసుకున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఏం జరిగిందో వివరిస్తూ సోమవారం నాడు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. కృాఎష్టా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ అసెంబ్లీలో తీర్మానం ప్రతిపాదించింది. ఆ మేరకు తీనాన్ని ఆమోదింప చేసుకుంది.తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్య కృాఎష్టా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించిన అంశం వివాదంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించటాన్ని తప్పు బడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఈ నెల 13వ తేదీన మంగళవారం నల్గొండ వేదికగా భారీ సభకు నిర్ణయించారు. దీంతో, రేవంత్ ప్రభుత్వం అప్రమత్తం అయింది. నాడు కేసీఆర్ ఏపీలోని జగన్ ప్రభుత్వానికి మేలు చేసేందుకు తెలంగాణకు నష్టం చేసేలా నిర్ణయాలు తీసుకుందని ఆరోపిస్తోంది. దీనికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తోంది. కృాఎష్టా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ అసెంబ్లీలో తీర్మానం ప్రతిపాదించింది. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్నారని కేసీఆర్ ను టార్గెట్ చేసింది. ఇప్పుడు రెండు ప్రభుత్వాలు అంగీకరించిన కృాఎష్టా నది ప్రాజెక్టుల నిర్వహణ కేంద్రానికి అప్పగించ బోమని తీర్మానం చేసింది. ఇప్పుడు దీని పైన ఏపీ ప్రభుత్వం స్పందించే అవకాశం ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున సాగర్ పైన ఏపీ పోలీసులు రావటం పైన రాజకీయంగా విమర్శలు వచ్చాయి. ఆ తరువాత కేంద్రం సీఆర్పీఎఫ్ బలగాలను దించి ఏపీ పోలీసులను వెనక్కు పంపింది. కృాఎష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందనే ప్రచారాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. నాడు ముఖ్యమంత్రులుగా కేసీఆర్ - జగన్ మధ్య జరిగిన ఒప్పందాలను సభలో వివరించారు. ఈనెల 13వ తేదీన కేసీఆర్ నల్గొండ సభ పాలక పక్షం భగ్గుమంటుంది. ఎదురుదాడికి క్రమంలోనే నల్గొండ సభ నిర్వహించనున్న రోజే, దానికి ప్రతిగా తెలంగాణ ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీ లందరినీ కాళేశ్వరం ప్రాజెక్టుకు తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు నల్గొండ సభ హైలైట్ కాకుండా అన్ని ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నది.ఇక, వైఎస్సార్టీపీ అధినేత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రయోజనాల కోసం తాను పోరాటం చేస్తానని షర్మిల ప్రకటించారు. ఇప్పుడు షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వాదనల మేరకు ఏపీకి మేలు జరిగేలా జగన్ వ్యవహరించారని,అందుకు కేసీఆర్ సహకరించారని విమర్శిస్తున్నారు. ఇక, ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న వాదనతో ఏకీభవిస్తారా , ఏపీ ప్రయోజనాలకు అనుగుణంగా స్పందిస్తారా అనేది కీలకంగా మారుతోంది. అటు సొంత పార్టీ ప్రభుత్వం,ఇటు రాష్ట్ర ప్రయోజనాలు అంశంలో షర్మిల ఏ రకంగా స్పందిస్తారనేది సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. ఫలితంగా తెలంగాణలోని రెండు పక్షాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న పోరు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ముగ్గులోకి లాగినట్లు అయింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కచ్చితంగా స్పందించాల్సిన పరిస్థితులు ఉత్తరణమయ్యాయి. మరో వైపు నాడు ఈ నీటి వివాదాలపై వైఎస్సార్టీపీ చీఫ్ గా స్పందించిన షర్మిల ఇప్పుడు ఏపీసీసీ చీఫ్ గా ఏ స్టాండ్ తో ఉంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.



# ప్రధాని కులాన్ని విమర్శిస్తూ బీసీలను అవమాన పరుస్తున్న కాంగ్రెస్

● మోడీ 10 ఏళ్ల పాలన స్వర్ణ యుగం ● మూడోసారి దేశానికి ప్రధాని మోడీయే
● యూపీఏ పాలన అవినీతి కుంభకోణాలమయం ● బీసీ, ఎస్సీ, ఎస్టీలను అణచివేసింది కాంగ్రెస్ ● మహనీయులకు భారతరత్న ప్రకటించింది మోడీ ప్రభుత్వం ● రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీ కులాన్ని పదే పదే విమర్శిస్తూ కాంగ్రెస్ బీసీలను అవమానిస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలకు కూడా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించిదని తెలిపారు. అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చేందుకు కాంగ్రెస్కు మనసు రాలేదన్నారు. ఐదుగురికి భారతరత్న ఇస్తే.. కాంగ్రెస్ ఓర్వలేక పోతుందని దుయ్యబట్టారు. అయోధ్య పర్యాటక, ఆధ్యాత్మిక రంగంగా వెలుగొందుతోందని లక్ష్మణ్ గారు తెలిపారు. రాముడు, రామసేతు మిథ్య అని కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. హిందువులను, హిందూ దేవుళ్లను విమర్శించడమే కాంగ్రెస్ లౌకిక వాదమని అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదర్భంగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు అర్ధవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం విషయంపై పార్లమెంటులో చర్చిస్తే కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కిందని త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం హిందుత్వం కోసం పని చేస్తుందనీ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ విమర్శించడంపై మండిపడ్డారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీతో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు పోరెడ్డి కిషోర్, సునీత రెడ్డి, సంగప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.మొన్న జరిగిన పార్లమెంటు సమావేశాల్లో గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధి, పేదల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అసంభవమైన అంశాలను సాధించిన చరిత్ర, సాహసోపేతమైన నిర్ణయాల గురించి తెలపడం జరిగిందన్నారు.నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర నిర్మాణం వంటి అనేక చరిత్రాత్మకమైన, సాహసోపేత చర్యలు, కార్యక్రమాలు చేయడం జరిగిందని, గత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై, దాదావు 50 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ... మరీ ముఖ్యంగా 2004 నుండి 2014వరకు పది సంవత్సరాల యూపీఏ పాలనపై ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాల చరిత్రలో మెదటి ప్రధాని నెహ్రూ నుండి రాజీవ్ గాంధీ వరకు ప్రజా వ్యతిరేక నినాదాలు, అవినీతి కుంభకోణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలపై, మహిళలు, రైతుల విషయంలో వారి వివిక్ష గురించి పార్లమెటులో ప్రధాని నరేంద్రమోదీ గారు చాలా స్పష్టంగా ఆధారాలతో బహిర్గతం చేశారు. పదేండ్ల ఎన్డీయే పాలన.. స్వర్ణయుగం లాంటిది. యూపీఏ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి, కుంభకోణాలు, బడుగు, బలహీన వర్గాలపై వివక్షతతో కొనసాగింది.కేవలం నెహ్రూ కుటుంబం కోసమే కాంగ్రెస్ పనిచేసిన విధానాన్ని పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోదీ విశ్లేషించారు. రాహుల్ గాంధీ నరేంద్ర మోదీ ప్రస్తావించే అంశాలపై చర్చకు రాకుండా వ్యక్తిగత విమర్శలతో ఎదురుదాడికి దిగడం హేయనీయం. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ని కులం పేరుతో దూషించి ఓబీసీలను అవమానపర్చడం సబబు కాదు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులను వారి రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ అణచివేసింది.కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారి పేరు చెప్పి ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లు దండుకుని నేడు మొసలికన్నీరు కారుస్తోంది.కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ గారికి భారతరత్న ఇచ్చేందుకు మనసు రాలేదు. ఇది నెహ్రూ కుటుంబం నైజం. అంబేద్కర్ గారిని ఎన్నికల్లో 2 సార్లు కాంగ్రెస్ ఓడించింది..బీసీలకు రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంటులో విభేదించారు. కులాల పేరు మీద దేశం విడిపోతుందని రాజీవ్ గాంధీ ప్రస్తావించిన అంశాన్ని మోదీ పార్లమెంటులో ప్రస్తావించారు..కాంగ్రెస్ నాయకుల యొక్క చరిత్రను బట్టబయలు చేయడంతో రాహుల్ గాంధీ.. మోదీ గారి పట్ల తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు.1994లో అప్పటి గుజరాత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి చబిల్ దాస్ మెహతా ప్రభుత్వం మోదీ గారి యొక్క సామాజికవర్గం తేలీ సమాజ్ ని బక్షీ కమీషన్ యొక్క సిఫార్సుల మేరకు పొందుపరిచిందన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అన్నిరంగాలలో

# అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ**



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, సూర్య మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పరిచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా దర్బార్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా నాగోబా ఆలయంలో ఆదిలాబాద్ ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, పిఓ లతో కలిసి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు, మెస్రం వంశీయులు అతిథులకు శాలువాలు, నాగోబా చిత్రపటాలతో సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దర్బార్ లో పాల్గొని మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసి, గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృాఎష్టి సారించి అభివృాఎద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఎంతో చరిత్ర కలిగి అక్షరంలో అగ్రభాగాన ఉన్న ఆదిలాబాదు జిల్లాను అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృాఎషిచేయాలని సూచించారు. గిరిజన ఆరాధ్య దైవం, కొంగు బంగారం, ఇలవేల్పు నాగోబా దేవతను భక్తి శ్రద్దలతో పాటు ఆదివాసీ సంస్కృాఎతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ జాతర నిర్వహించుకోవడం జరుగుతుందని, ఇదే స్పూర్తితో చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని అన్నారు. ఐటిడిఎ ద్వారా యువతకు వృాఎత్తి నైపుణ్య శిక్షణలు అందించి స్వయం ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గిరిజన ఆవాసాలకు రహదారులు, వంతెనల నిర్మాణం, విద్యా, వైద్యం, వ్యవసాయ అభివృాఎద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా 60 కోట్ల రూపాయల వ్యయంతో నీటి శుద్ధి కేంద్రం పనులకు ఇటీవల శంఖుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యతనిస్తూ సంక్షేమం, అభివృాఎద్ధి కొరకు కృాఎషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రర్యాటక ప్రదేశాలను అభివృాఎద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. దర్బార్ సందర్భంగా వచ్చిన ప్రజాఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆదిలాబాదు పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు మాట్లాడుతూ, ఆదివాసి యువత ఉన్నత చదువులు చదివేలా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్యుత్, అటవీ, పోడు పట్టాల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పివిటిజి కుటుంబాలకు పిఏం జన్మన్ పథకం అమలు చేయడం జరుగుతుందని, అర్హులందరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి నాగోబా దర్బార్ ను ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. నాగోబా ఆలయ అభివృాఎద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్య, వైద్యం, గిరిజన అభివృాఎద్ధి, సంక్షేమాన్ని నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉట్నూర్ లో సిహెచ్సి ఆసుపత్రిలో టి-డయాగ్నస్టిక్ హబ్ కేంద్రాన్ని ప్రారంభంచుకోవడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయకారి ఒప్పందం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నల్గొండలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయకారి ఒప్పందం ఉందన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే మేమే తరిమామని, ప్రస్తుతం కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసిందన్నారు. కృష్ణా జలాల సాధన కోసం నేడు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ సభ నిర్వహించనుందని.. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ప్రజలు భారీగా హాజరవుతారన్నారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రతిపక్షంగా బీఆర్ఎస్ తొలి విజయం

**మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర ట్వీట్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ (సోమవారం) తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న వేళ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన ఛలో నల్గొండ ఎఫెక్ట్! కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు.

కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా నేడు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తీర్మానాన్ని ప్రవేశపెట్టనుందని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ ట్వీట్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫొటోని కేటీఆర్ జోడించారు.





# పూర్తిస్థాయిలో అండగా ఉంటాం

**● ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ● పరిస్థితి అదుపులోనే ఉంది ● అస్వస్థతకు కారణాలను అన్వేషిస్తున్నాం ● ఇంటింటి సర్వే తుదిదశకు చేరుకుంటోంది ● మంచినీటి సరఫరాపై పూర్తి స్థాయి నిఘా ● మెరుగైన వైద్యం అందేలా చర్యలు ● ప్రభుత్వాస్పత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు ● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ● ప్రభుత్వాస్పత్రికి వెళ్లి రోగులను పరామర్శించిన మంత్రి**

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరులో పలువురికి అనారోగ్య సమస్యలకు సంబంధించి బాధితులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. కొద్దిరోజులుగా నగరంలో అస్వస్థత కేసులు నమోదవుతున్న నేపథ్యంలో సోమవారం మంత్రి విడదల రజిని స్థానిక కలెక్టరేట్లోని వీసీ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అక్కడే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. బాధితులందరికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు. అనారోగ్య సమస్యలు నమోదవుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి శారదాకాలనీ, లాంచెస్టర్ రోడ్డు, ఐపీడీ కాలనీల్లో మొత్తం 23587 ఇళ్ల కు వెళ్లి ఆరోగ్య సర్వే నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే 15312 ఇళ్లకు సంబంధించి సర్వే పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా 12 మంది వాంతులు, విరేచినాలతో బాధపడుతున్నారని గుర్తించి వారిని ఆస్పత్రికి తరలించామన్నారు. ప్రభుత్వమే సర్వే చేపట్టి అనారోగ్యంగా ఉన్నవారిని గుర్తించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం అందించే బాధ్యత తీసుకుందని వెల్లడించారు. మనసున్న ప్రభుత్వం కాబట్టే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

***ప్రభుత్వాస్పత్రిలో 60 కేసులు***

గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ప్రస్తుతం 60 మంది వాంతులు, విరేచినాలు సమస్యలతో చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. వీరందరి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. ఈ రోజు, రేపటిలో వీరంతా డిశ్చార్జి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అస్వస్థత కేసులు నగరంలోని పలు ప్రాంతాల నుంచి అక్కడ ఒకటి, అక్కడ ఒకటి చొప్పున వస్తున్నాయని తెలిపారు.

దీనికి కారణాలపై అన్వేషణ కొనసాగుతోందన్నారు. సోమ, మంగళవారాల్లో కొన్ని నివేదికలు వస్తాయని చెప్పారు. మంచినీరు, ఆహార శాంపిళ్లను పరీక్షలకు పంపామని తెలిపారు. వాటి నివేదికలు వచ్చాక అనారోగ్య కేసులకు కారణాలపై ఒక స్పష్టత వస్తుందనితెలిపారు. నగరంలో ప్రస్తుతం ఐదుగురు సభ్యులు చొప్పున ఏకంగా 32 బృందాలను ఏర్పాటుచేసి ఇంటింటి సర్వే చేపడుతున్నామని పేర్కొన్నారు. నగరంలోని అన్ని యూపీహెచ్సీలు 24 గంటలూ పనిచేసేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటుచేశామన్నారు. కావాల్సిన మందులు అందుబాటులో ఉంచామని చెప్పారు. అంబులెన్సులు సరిపడా ఏర్పాటుచేశామన్నారు.

**కారణాలు కనుగొనండి**


మంత్రి అంతకుముందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య సమస్యలకు గల కారణాలపై ఒక స్పష్టత రావాలని చెప్పారు. నివేదికలు త్వరగా వచ్చేలా చూడాలన్నారు. మంచినీటి సమస్య అయి ఉండొచ్చని భావిస్తున్న నేపథ్యంలో ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటి అందించాలని సూచించారు. ఏ ప్రాంతానికి ఎన్ని ట్యాంకర్ల నీరు అవసరమవుతుంది..? నివేదికను తయారుచేసుకుని చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఆర్వో నీటిని తాగునీటి కోసం పంపాలని , నివేదికలు తయారుచేయాలని కోరారు. వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని చెప్పారు. 24 గంటలూ అన్ని ఆస్పత్రులు పనిచేయాలని ఆదేశించారు. ఐవీ ఫ్లూయిడ్స్, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు సరిపడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరిస్థితి పూర్తి స్థాయిలో అదవులోకి వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటి సర్వే పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం మంత్రి అధికారులతో కలిసి ప్రభుత్వాస్పత్రిని సందర్శించారు. అందుతున్న వైద్యంపై రోగులను నేరుగా అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సౌకర్యాలను పరిశీలించారు.

రోగులతో నేరుగా మాట్లాడారు. అందుతున్న వైద్యం, ఏర్పాటుచేసిన సౌకర్యాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రత్యేక వార్డు ద్వారా పూర్తిస్థాయిలో వైద్యం అందేలా చూడాలన్నారు. సిబ్బంది పూర్తి స్థాయిలో ఉండటాన్ని చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. రోగులు కూడా అందుతున్న వైద్యంపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి వెంట వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ జె.నివాస్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కలెక్టర్ వేణుగోపాల్రెడ్డి, గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి డీఎంఈ డాక్టర్ నర్సింహం, డీహెచ్ డాక్టర్ పద్మావతి, ఆర్డీ డాక్టర్ శోభారాణి, డీఎంఅండ్హెచ్వో డాక్టర్ విజయలక్ష్మి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్కుమార్, ప్రిన్సిపాల్ టీ టీకే రెడ్డి తదితరులు ఉన్నారు.

అసెంబ్లీ వేదికగా..

## మంత్రి కోమటి రెడ్డి వర్సెస్ మాజీ మంత్రి హరీశ్

**● ఇద్దరి మధ్య పేలిన మాటల తూటాలు ● అందుకే తప్పులను సవరించుకుంటున్నారన్న హరీశ్ ● జగన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ వినలేదా అన్న మంత్రి కోమటిరెడ్డి ● ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించమని చేసిన ప్రభుత్వ ప్రకటన బీఆర్ఎస్ విజయమని హరీశ్ వ్యాఖ్య ● కృష్ణా నీటిపై జగన్ ఏపీ అసెంబ్లీలో చెప్పిన విషయం తెలియదా అని కోమటిరెడ్డి ప్రశ్న**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మధ్య వాగ్యుద్ధం జరిగింది. అంతకుముందు ఉత్తమ్ కుమార్ రెడ్డి... పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని, జగన్‌తో కలిసి తెలంగాణకు అన్యాయం చేసిందని మంత్రి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేయడంతో హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కోసం తమకూ అవకాశం ఇవ్వాలని కోరారు. పీపీటీ ద్వారా వాస్తవాలను వివరిస్తామన్నారు. కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం లేదని ప్రభుత్వం ప్రకటన చేసిందని... ఇది తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ విజయమన్నారు. రేవు నల్గొండలో బీఆర్ఎస్ భారీ సభ పెడుతున్నందునే మంత్రి నుంచి ఈ ప్రకటన వచ్చిందని... తప్పులను సవరించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జగన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ వివలేదా? ఏపీ సీఎం చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే తప్పు చేసినట్లుగా మాట్లాడితే ఎలా? అని ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాను మోసం చేసినందునే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారన్నారు. కేసీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డిలు తమ జిల్లాను మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ కారణంగా వ్యవసాయానికి మాత్రమే కాదు.. తాగునీటికీ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని సాధించిన కేసీఆ ర్‌ను అలా అనడం సరికాదని... కోమటి రెడ్డి క్షమాపణలు చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## హిందువుల మనోభావాలను కాంగ్రెస్ దెబ్బ తీస్తుంది: ఎంపీ లక్ష్మణ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: హిందువుల మనోభావాలను కాంగ్రెస్ దెబ్బ తీస్తుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ కులాన్ని పదే పదే ప్రశ్నిస్తూ.. కాంగ్రెస్ బీసీలను అవమానిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలకు కూడా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చిందని తెలిపారు. అంబేడ్కర్‌కు భారతరత్న ఇచ్చేందుకు కాంగ్రెస్‌కు మనసు రాలేదన్నారు. ఐదుగురికి భారతరత్న ఇస్తే.. కాంగ్రెస్ ఓర్వలేక పోతుందని చెప్పారు. అయోధ్య పర్యాటక, ఆధ్యాత్మిక రంగంగా వెలుగొందుతోందని అన్నారు. రాముడు, రామసేతు మిథ్య అని కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. హిందువులను, హిందూ దేవుళ్లను విమర్శించడమే కాంగ్రెస్ లౌకిక వాదమని ఆరోపించారు. రాముడు మీద కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కిందని.. త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం హిందుత్వం కోసం పని చేస్తుందనీ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ విమర్శిస్తున్నారన్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక, బస్సు యాత్రలపై ఎన్నికల కమిటీ సమావేశాల్లో చర్చించినట్లు తెలిపారు.

# డిఎస్సీ 2024 నోటిఫికేషన్ జారీ

**● విడుదల చేసిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ ● మొత్తం 6100 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ ● మార్చి 15 నుండి 30 వరకూ (సెలవు రోజులు మినహా)పరీక్షలు ● డిఎస్సీ నిర్వహణకు సంబంధించిన జిఓలు 11,12 విడుదల ● 9505619127,9705655349 ఫోన్ నంబర్లతో ప్రత్యేక హెల్ప్ డెస్క్ప్రారంభం**



అమరావతి : :రాష్ట్రంలో 6వేల 100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన 2024 నోటిఫికేషన్ ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ విడుదల చేశారు. ఈమేరకు సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్సి నోఫికేషన్ ను విడుదల చేయడంతో పాటు డిఎస్సి నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన జిఓలు 11,12 లను కూడా ఆయన విడుదల చేశారు. అదే విధంగా డిఎస్సి 2024 సంబంధించిన వెబ్ సైట్ //.. కూడా మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్య నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏడు యాజమాన్యాలు కింద ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, ఏపీ మోడల్ స్కూల్స్, ఏపీ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూటషన్ సొసైటి,ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ, (గురుకులం),ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ (ఆశ్రమ్),ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసేటీ,మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సొసైటీల కింద పనిచేస్తున్న విద్యాసంస్థల్లోని ఖాళీలన్నిటి భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నాటికి ఖాళీ అయ్యే ఉపాధ్యాయ ఖాళీలన్నిటినీ రానున్న డిఎస్సి ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని మీడియాకు స్పష్టం చేశారు. అంతే గాక జీరో వేకెన్సీ అనే విధానంతో ఏడాదికి సంబంధించి ఖాళీలను ఆఏడాదే భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స తెలిపారు. డిఎస్సి నిర్వహణకు మొత్తం 122 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు. మార్చి 15 నుండి 30 వరకూ కంప్యూటర్ ఆధారిత ఆన్లైన్ విధానంలో ఈ పరీక్షలు జరుగుతాయని, పండుగలు, ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించి మిగతా రోజుల్లో పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

డిఎస్సి 2024 కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి వీలుగు కమీషనర్ పాఠశాల విద్యాశాఖ వారి కార్యాలయంలో ఇప్పటికే ప్రత్యేక హెల్ప్ డెస్క్ పనిచేస్తోందని ఆ హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్లు 9505619127, 9705655349 అని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ ప్రకాశ్ మాట్లాడుతూ డిఎస్సి 2024 కు సంబంధించి రెండు జిఓలు 11,12లను మంత్రి చేతుల మీద విడుదల చేయడం విడుదల చేయడం జరిగిందని చెప్పారు. జిఓ సంఖ్య 11లో ఉపాధ్యాయ నియామకం వంటి పూర్తి వివరాలు దానిలో ఉంటాయని తెలిపారు.అలాగే జిఓ సంఖ్య 12లో వివిధ అర్హతలు వాటికి సంబంధించి వివరాలు పొందుపర్చబడ్డాయని చెప్పారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేశ్ కుమార్ మాట్లాడుతూ డిఎస్సి 2024కు సంబంధించి నోటిఫికేషన్ మంత్రి చేతుల మీదగా జారీ చేయడం జరిగిందని, ఈనెల 12 నుండి 21 వరకూ అభ్యర్థులు ఆన్లైన్ విధానంలో ఫీజు చెల్లించవచ్చని, ఈనెల 22 వరకూ అన్లైన్ లో ధరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు.మార్చి 5వ తేదీ నుండి హాల్ టిక్కెట్లను ఆన్లైన్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 15 నుండి 30 వరకూ డిఎస్సి 2024 పరీక్షలు జరుగుతాయని వచ్చిన ధరఖాస్తులు ఆధారంగా మొత్తం పరీక్షా కేంద్రాలు ఎన్ని అనేది నిర్ణయించడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రోజుకు సరాసరిన 35 వేల నుండి 40 వేల మంది అభ్యర్థులు ఆన్లైన్ కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు వ్రాసేందుకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈపరీక్షల నిర్వహణకు సంబంధించి సందేహాలు నివృత్తి, ఫిర్యాదుల పరిష్కారానికై ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్పు డెస్కు ప్రతి రోజు ఉదయం 10 గం.ల నుండి సా.5గం.ల వరకూ పనిచేస్తోందని దీనిని అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా ఈమీడియా సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ సౌరవ్ గౌర్, పాఠశాలల మౌలిక సదుపాయాల విభాగం కమీషనర్ కె.భాస్కర్, ఎస్పిడి శ్రీనివాస్, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ శోభిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రను చెరిపి వేసే కుట్ర

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వ చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణం అని.. చార్మినార్‌ను తొలగిస్తారని తెలిసి ప్రజలు ఆవేదన చెందుతున్నారని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని... లేకపోతే ఓరుగల్లు నుంచే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాకతీయ కళాతోరణంకు పెద్ద చరిత్ర ఉందన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్రను రూపు మాపే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రా నాయకుల ఆదేశం మేరకే రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు.

హామీలు అమలు చేయలేదని ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ ప్రకటన అని వ్యాఖ్యలు చేశారు. చార్మినార్ తొలగింపు అంటే ముస్లిం ల మనోభావాలు దెబ్బ తిన్నట్లే అని అన్నారు.



# మార్గదర్శకాలు జారీ

**● గృహ జ్యోతి పథకానికి అర్హత ● పొందాలంటే కావాల్సిన పత్రాలపై స్పష్టత ఇచ్చిన సర్కారు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో రెండు పథకాలను అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో మహాలక్ష్మి పథకం లో భాగంగా ఉన్న రూ.500లకే సిలిండర్ ఒకటి కాగా.. గృహజ్యోతి పథకంలో భాగమైన 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ మరొకటి. ఇటీవలే జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ రెండు పథకాలకు విధి విధాలను రూపొందించే ప్రక్రియకు ఆమోదం లభించింది. దీంతో అధికారులు దీని కోసం కసరత్తు ప్రారంభించి, ఈ పథకాల కోసం మార్గదర్శకాలను విడుదల చేశారు. దీంతో కింది స్థాయి అధికారులు వాటిని సేకరించే పనిలో పడ్డారు.

నెలకు 200 యూనిట్ల వరకు కరెంట్ వాడే కుటుంబాలు గృహజ్యోతి పథకానికి అర్హులు. ఒక ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ మీటర్లు ఉంటే ఈ పథకం వర్తించింది. అయితే అద్దె ఇళ్లలో ఆయా పోర్షన్ లకు విడివిడిగా మీటర్లు ఉంటే పరవాలేదు. ఒకే ఇంట్లో పలు పోర్షన్ లలో అద్దెకు ఉంటున్న వారు తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, రేషన్ కార్డు జత చేయాలి. అయితే తెలంగాణ రాష్ట్రంలోని మరే ఇతర ప్రాంతంలోనూ దీనికి దరఖాస్తు చేయకూడదు. ఒక వేళ ఊర్లో సొంత ఇళ్ల ఉండి, జీవనోపాధి కోసం హైదరాబాద్ లేదా తెలంగాణలోని మరే ప్రాంతంలోనైనా అద్దెకు ఉంటుంటే.. ఎక్కడైనా ఒక చోట మాత్రమే గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి. అయితే దీని కోసం ఎలాంటి మీసేవా కేంద్రానికి గానీ, ఆఫీసుకు గానీ వెళ్లాల్సిన అవసరం లేదు. గ్రామాల్లో ఉంటే స్థానిక అధికారులు, జేఎల్ ఎంలు ఇంటింటికి వచ్చి మీటర్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, రేషన్ కార్డు నెంబర్ తీసుకుంటారు. పథకం అమల్లోకి వచ్చిన తరువాత మీటర్ రీడింగ్ తీసే సిబ్బంది ఇళ్లకు వచ్చి జీరో బిల్ తీసి ఇస్తారు. దీని వల్ల లబ్దిదారుడు ఎలాంటి బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుతోంది.

అందులో కూడా మహిళలు తెలంగాణలో ఎంత దూరం ప్రయాణించినా.. జీరో టిక్కెట్ జారీ చేస్తున్నారు. ఆ మహిళ ప్రయాణించిన దూరానికి ప్రభుత్వం ఆర్టీసీకి రియంబర్స్ మెంట్ చెల్లిస్తుంది. ఈ పథకంలో కూడా అలాగే జరిగే అవకాశం ఉంది. కుటుంబం వినియోగించిన యూనిట్లకు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు రియంబర్స్ మెంట్ చెల్లించే అవకాశం ఉంటుంది.

కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగించమని

## అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వానికి కృష్ణ నదిపై ఉన్న ప్రాజెక్టులను అప్పగించబోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కేసీఆర్ తెలంగాణ నీటి హక్కులను వదులుకునేమనిషి కాదన్న సంగతి ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. జలాల సాధన కోసమే తెలంగాణ ఉద్యమం చేశామని, కాబట్టి నీటి హక్కుల విషయంలో కెసిఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీ పడబోదని తేల్చి చెప్పాలి. కృష్ణానది పై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాజెక్టులను ధారాదత్తం చేసి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై లేనిపోని ఆరోపణలు చేస్తోందని అన్నారు.

## బదిలీల కుదుపు.. ఎన్నికల వేళ భారీగా అధికారులకు స్థాన చలనం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్సభ ఎన్నికలు సమీపిస్తోన్న నేపథ్యంలో తెలంగాణ ఎక్సైజ్ శాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. సుదీర్ఘకాలంగా ఒకేచోట పని చేస్తూ వచ్చిన సూపరింటెండెంట్ స్థాయి అధికారులకు ప్రభుత్వం స్థానచలనం కలిగించింది. వారిని వేర్వేరు స్థానాలకు బదిలీ చేసింది. మొత్తం 14 మంది అధికారులు బదిలీ అయ్యారు.ఎన్నికలు సమీపించిన సమయంలో ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ బదిలీలు సంభవిస్తుంటాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖలో 395 మంది ఎంపీడీఓలను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే.

## సచివాలయంలో ఉద్యోగుల అంశాలపై మంత్రుల బృందం సమావేశం



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అంశాలు, పెండింగ్ అంశాలపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ,ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఆర్థిక శాఖ కార్యదర్శి కె.వివి సత్య నారాయణ,సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్,జిఏడి అదనవు కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

అదే విధంగా వర్చువల్ గా మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలవు సురేష్,ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్ పాల్గొన్నారు. అలాగే ఉద్యోగాల నుండి ఎపి ఎన్జీవో సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.వెంకట్రామిరెడ్డి,ఎపి ఎస్టియు అధ్యక్షులు సాయి శ్రీనివాస్, పిఆర్ టియు అధ్యక్షులు యం.కృష్ణయ్య, యూటీఎఫ్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎపిటిఎఫ్ అధ్యక్షులు జి.హృదయరాజు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెసిఆర్. సూర్యనారాయణ,ఎపి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎస్.బాలాజీ,ఎపి ప్రభుత్వ డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు సంసాని,ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్,అదే సంఘం మరో విభాగం అధ్యక్షులు ఎస్.మల్లేశ్వరరావు తోపాటు ఆయా సంఘాల జనరల్ సెక్రటరీలు పాల్గొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**

**ఫారం - 7**

(చట్టం 2013/30 - లోని సెక్షన్ 19 (1) ని సబ్ రూల్ (1) - రూల్ 25 ప్రకారం)

**రెవిన్యూ శాఖ (భూసేకరణ)**

(కలెక్టర్/అదనపు కలెక్టర్/స్పెషల్ కలెక్టర్, భూసేకరణ/ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ)

**రూఢీ ప్రకటన**

ఫైల్ నెం. బి/83/2023 తేది: 20-10-2023

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టరు నల్లగొండ గిరి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరచిన నల్లగొండ జిల్లలో **కొండమల్లేపల్లి** మండలం **పెండ్లిపాకల** గ్రామములో విస్తీర్ణం **ఎ.23.30** గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తము ఎ.ఎం.అర్.పి. లో భాగంగా పెండ్లిపాకాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకై అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున నల్లగొండ జిల్లలో **కొండమల్లేపల్లి** మండలం **పెండ్లిపాకల** గ్రామములో విస్తీర్ణం **ఎ.23.30** గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన భూమి పెండ్లిపాకాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిమిత్తం అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయడమైనది.

గ్రామం: పెండ్లిపాకల మండలం: కొండమల్లేపల్లి

| క్రమ సంఖ్యా | సర్వే నెం. | టైటిల్ స్వభావము | భూమి స్వభావము | విస్తీర్ణం | పట్టదారు/ అనుభవదారు పేరు తండ్రి/భర్త | సరిహద్దులు ఉ | ద | తూ | ప | భూమిపై ఉన్న చెట్లు/ నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 40 | పట్టా | ఖుష్కి | 0.04 | టేకుపల్లి తిరుపతయ్య తండ్రి వెంకయ్య | 43 | 41 | 47 | 48 | బోర్ బావి, పైప్ లైన్ |
| 2 | 41 | పట్టా | ఖుష్కి | 0.19 | టేకుపల్లి చిన్న రాములు తండ్రి వెంకయ్య | 40 | 42 | 50 | రోడ్డు | - |
| | | | | 0.20 | టేకుపల్లి తిరుపతయ్య తండ్రి వెంకయ్య | | | | | - |
| | | | | 0.19 | టేకుపల్లి పెద్ద రాములు తండ్రి వెంకయ్య | | | | | - |
| 3 | 252 | పట్టా | ఖుష్కి | 3.17 | నేనావత్ జయరాం తండ్రి తావుర్య నేనావత్ చంద్రు నాయక్ తండ్రి తావుర్య | 254 | 256 | రోడ్డు | 255 | - |
| 4 | 265 | పట్టా | ఖుష్కి | 0.03 | నేనావత్ గోర్య తండ్రి ఫుల్ సింగ్ | ఎ.బి | 264 | 267 | 258 | - |
| | | | | 0.03 | నేనవత్ పాండు తండ్రి బద్య | | | | | - |
| | | | | 0.01 | నేనావత్ దీప్లా తండ్రి కుబ్యా | | | | | - |
| 5 | 176 | పట్టా | ఖుష్కి | 0.08 | నేనావత్ శాంతి తండ్రి శక్రు | 177 | 175 | H.S | 187 | - |
| | | | | 0.08 | నేనావత్ చిట్టి తండ్రి బాలోజి | | | | | - |
| | | | | 0.08 | నేనావత్ పార్వతి తండ్రి లక్ష్మణ్ | | | | | - |
| | | | | 1.29 | నేనావత్ శక్రు తండ్రి టీక్యా | | | | | - |
| | | | | 0.23 | నేనావత్ హస్లి తండ్రి తావు | | | | | 10 తాటి చెట్లు |
| 6 | 47 | లావుని పట్టా | ఖుష్కి | 5.16 | ముప్పారం మురళి తండ్రి సుబ్రహ్మణ్యం | 45 | 48 | 20 | 14 | - |
| 7 | 258/60 | లావుని పట్టా | ఖుష్కి | 2.05 | యం.డి జహంగీర్ అలీ తండ్రి ఇమాం అలీ | 259 | 166 | 258/62 | 177 176 | - |
| 8 | 258/76 | లావుని పట్టా | ఖుష్కి | 0.04 | యం.డి. రసూల్ బీబి తండ్రి అబ్దుల్ ఖాదర్ | 259 | 166 | 258/62 | 177 176 | - |
| 9 | 258/57 | లావుని పట్టా | ఖుష్కి | 0.13 | జర్పుల కిషన్ తండ్రి జమీర్యా | 259 | 166 | 258/62 | 177 176 | - |
| | | | | 0.13 | జర్పుల రవి తండ్రి జమీర్యా | | | | | - |
| | | | | 1.05 | నేనావత్ చెన్న తండ్రి చంద్రు | | | | | - |
| | | | | 1.20 | నేనావత్ నాతు తండ్రి తావు | | | | | - |
| | | | | 0.10 | నేనావత్ ఫుల్యా తండ్రి బాద్రియ | | | | | - |
| | | | | 0.20 | నేనావత్ రాము తండ్రి నాను | | | | | -- |
| | | | | 2.02 | నేనావత్ కేశ్య తండ్రి హర్యా | | | | | - |
| | | | | 2.00 | నేనావత్ పెద్ద పాండు తండ్రి హర్యా | | | | | - |
| | | | | | విస్తీర్ణం ఎ. 23.30 గుంటలు | | | | | |


సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై ఎట్టి అభ్యంతరాలు రాలేనందున ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీచేయడమైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునారావాసం మరియు జీవనోపాధి కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూన ప్రత్యేక ఉప కలెక్టరు, ఎ.యం.అర్. ప్రాజెక్ట్, విభాగము - 1, నల్లగొండ నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), ఎ.ఎం.అర్.పి. విభాగము-1, నల్గొండ
సం/ అదనపు కలెక్టరు, నల్గొండ
సం/ జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR.Ro.No.904/LA-PP/ADVT/PUB/2023-24



# మన రైతు బాంధవుడు

# భారతరత్నం

## అన్నదాతల హక్కుల కోసం చరణ్ సింగ్ పోరాటం

## వారి సంక్షేమం, సాధికారతే ధ్యేయంగా చట్టాలకు రూపకల్పన

**చౌదరి చరణ్‌సింగ్. రైతన్నల హక్కుల కోసం పోరాడి వారి ఆత్మబంధువుగా పేరు పొందిన దివంగత ప్రధానమంత్రి. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అవలంబించిన సోషలిస్టు ఆర్థిక విధానాలను ఆయన వ్యతిరేకించారు. అయితే తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో తొలుత కాంగ్రెస్‌లోనే పనిచేశారు. 1960వ దశకంలో ఆ పార్టీ నుంచి బయటికొచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికై ఉత్తర భారతదేశంలో తొలి కాంగ్రెసేతర సీఎంగా రికార్డుకెక్కారు. రెండుసార్లు యూపీ సీఎంగా, ఒకసారి ప్రధానిగా సేవలందిచారు. కేంద్రంలో మొరార్జీ దేశాయ్ తర్వాత ప్రధాని పదవి చేపట్టిన రెండో కాంగ్రెసేతర నాయకుడు చరణ్‌సింగ్ కావడం విశేషం. తాజాగా కేంద్ర ప్రభుత్వ చరణ్‌సింగ్‌కు దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో ప్రత్యేక కథనం మీకోసం,,,**

దివంగత మాజీ ప్రధానమంత్రి ఛౌదురీ చరణ్‌సింగ్[redacted] గౌరవించింది. అందరూ ఆయనను పదవీలాలసుడని అనుకుంటారు. ఇది అర్థసత్యమే. అధికారం కోసం ఆయన మొండిపట్టుపట్టడం నిజం. పార్టీ మారడానికి, చీల్చడానికి వెనుకాడరన్నది కూడా నిజమే! కానీ ఆయన అవినీతిపరుడు మాత్రం కాదు. అవినీతిని అసలు సహించేవారు కాదు. రైతు బాంధవుడు. గ్రామీణ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నవారు. అత్యంత విప్లవాత్మక భూ సంస్కరణ చట్టాలను రూపొందించారు. వాటిని అమలు చేశారు. నగరీకరణ తగ్గి, గ్రామాలు, పట్టణాలు స్వయంసమృద్ధి సాధించాలనే ఆకాంక్ష కలిగినవారు. మతఛాందసత్వం లేనివారు. నెహ్రూ అంటే ఇష్టమే అయినా కొన్ని విధానాలను, సహకార వ్యవసాయం వంటి ఆలోచనలను బహిరంగంగానే ప్రతిఘటించారు.

### పుట్టింది సాధారణ రైతు కుటుంబంలో!

చరణ్‌సింగ్ మీరట్ జిల్లాలోని సూర్‌పూర్ గ్రామంలో 1902లో జన్మించారు. పుట్టింది సాధారణ రైతు కుటుంబంలో! సైన్సులో డిగ్రీ చేసిన తర్ఆత ఆగ్రా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యువేషన్ చేశారు. తర్వాత న్యాయ విద్యను అభ్యసించారు. ఘజియాబాద్‌లో ప్రాక్టీస్ కూడా పుట్టారు. 1929లో మీరట్‌కు మకాం మార్చారు. మహాత్మాగాంధీ భావాలకు ప్రభావితమై, ఆయన సిద్ధాంతాలకు ఆకర్షితుడైన చరణ్‌సింగ్ స్వాతంత్ర్య సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారు. రాజకీయాల్లో ఉంటేనే పేదలు, రైతులకు సేవ చేయగలనని భావించిన ఆయన చిన్న వయసులోనే రాజకీయ రంగప్రవేశం చేశారు. 1937లో స్వాతంత్ర్యానికి పూర్వమే శాసనసభ్యుడిగా ఎన్నికై రైతులకు అండగా నిలిచారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. రైతు కుటుంబంలో పుట్టి, మట్టి మనిషిగా పెరిగిన చరణ్‌సింగ్ అన్నదాతల కోసమే అహర్నిశలు శ్రమించారు.




### ప్రతీ సమస్యను కులమనే కోణంలో

ప్రతీ సమస్యను కులమనే కోణంలో చూసేవారు. బ్రాహ్మణులు, ఠాకూర్లు, బనియాలే పదవులన్నీ అనుభవిస్తున్నారని, తనలాంటి జాట్ కులస్తులను సరైన కోణంలో మీడియా చూపడం లేదని అనేవారు. ఆయన సొంతంగా దుర్మార్గాలను ప్రోత్సహించక పోయినా, ఆయన అనుయాయులు తమ నియోజకవర్గాలలో దళితులను ఓట్లేయనీయకపోవడం వలన దళితులకు ఈయన దూరమయ్యారు. దున్నేవాడికే భూమి దక్కాలని చెప్పే చరణ్‌సింగ్.. రైతులకే భూ యాజమాన్య హక్కులు సిద్ధించేలా చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఉత్తర భారత్‌లో ప్రధాన రైతు సామాజిక వర్గాలైన జాట్, యాదవ్, గుజ్జర్, కుర్మి, ముస్లిం వర్గాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ఆనాటి మీడియా ఈయనను కులక్ నాయకుడు అనేది.

### వరుస విజయాలు

1937లో ఉత్తరప్రదేశ్ నుంచి మొదటిసారి ఎమ్మెల్యే తర్వాత వరుసగా విజయం సాధిస్తూ వచ్చారు. 1946 గోవింద వల్లభ్ పంత్ ప్రభుత్వంలో పార్లమెంటరీ సెక్రటరీగా పనిచేశారు. 1951లో మంత్రి అయ్యారు. డాక్టర్ సంపూర్ణానంద్,



సీబీ గుప్తా, సుచేత కృపలానీల క్యాబినెట్లలో అనేక శాఖలలో మంత్రిగా పని చేశారు. 1967 ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ దెబ్బ తింది. 425 స్థానాలలో కాంగ్రెస్‌కు వచ్చినవి 199 స్థానాలు మాత్రమే. గత ఎన్నికలకంటే 74 సీట్లు తగ్గాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఈ సీట్లు చాలవు. జనసంఘ్‌కు 98 స్థానాలు వచ్చాయి. సోషలిస్టులు (ఎస్ఎస్‌పి) 44 స్థానాల్లో గెలిచారు. కమ్యూనిస్టులకు 15 సీట్లు లభించాయి. 37 మంది ఇండిపెండెంట్లు విజయం సాధించారు. కాంగ్రెస్( వ్యతిరేక పార్టీలన్నీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి పూనుకున్నాయి. కాకపోతే జన్‌సంఘ్‌తో కమ్యూనిస్టులు ఎలా కలవడం? ఈ తర్జనభర్జనలో ఉన్నప్పుడే బీహార్‌లో మహామాయ ప్రసాద్ సిన్హా విజయవంతంగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇది చూసి ఉత్తరప్రదేశ్‌లో కూడా అలాంటి ప్రయత్నాలను మొదలుపెట్టారు. ఈ పరిణామం కాంగ్రెస్‌కు కలవరం కలిగించింది. ఇండిపెండెంట్లతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. కాకపోతే అందరిని కలుపుకునిపోగల సమర్థుడు, సీనియర్ నాయకుడు కమలాపతి త్రిపాఠి ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. ఆయన స్థానంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా సీబీ గుప్తా, చరణ్‌సింగ్ పేర్లను కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించి చివరకు గుప్తాను ఎంపిక చేసింది. దీంతో చరణ్‌సింగ్ తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఆ బాధతోనే మంత్రివర్గంలో చేరడానికి నిరాకరించారు.

### జన కాంగ్రెస్ కొత్త పార్టీ

ఆయనే కాదు, ఆయన అనుచరులు కూడా అంటీముట్టనట్టుగా వ్యవహరించారు. దీంతో పక్షం రోజుల్లోనే గుప్తా ప్రభుత్వం ఇరకాటంలో పడింది. కొంత మంది ఎమ్మెల్యేలతో కలిసి చరణ్‌సింగ్ జన కాంగ్రెస్ అనే కొత్త పార్టీ పెట్టారు. ప్రతిపక్షాలతో చేతులు కలిసి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టారు. దాంతో 18 రోజులకే సీబీ గుప్తా ప్రభుత్వం పడిపోయింది. చరణ్ సింగ్ తన పార్టీ పేరు భారతీయ క్రాంతి దళ్‌గా మార్చారు. క్రాంతి అంటే విప్లవమని చెప్పుకునేవారు. 1967 ఏప్రిల్‌లో జనసంఘ్, ఎస్ఎస్‌పి, పిఎస్‌పి, స్వతంత్ర, కమ్యూనిస్టులు, రిపబ్లికన్ పార్టీ, ఇండిపెండెంట్లతో కలిసి సంయుక్త విధాయక దళ్ పేరిట మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అందరూ ఒప్పుకున్న 19 పాయింట్లతో కామన్ మినిమమ్ ప్రోగ్రాం తయారుచేసుకున్నారు. ఇందులో సమస్తాన్ని చేర్చారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల పెంపు కూడా ఈ పాయింట్లలో ఉంది.

### కాంగ్రెస్ మద్దతుతో సిఎంగా

1969లో ఎన్నికలు వచ్చాయి. ప్రతిపక్షాల తీరును చూసిన ప్రజలు ఈసారి కాంగ్రెస్‌కు మెజారిటీ ఇచ్చారు. కాంగ్రెస్‌కు 211 స్థానాలు లభించాయి. జనసంఘ్‌కు 49 సీట్లు, ఎస్ఎస్‌పికి(%యూ%) 33 స్థానాలు, సిపిఐకు 80 స్థానాలు, చరణ్ బికెడికి 98 సీట్లు వచ్చాయి. కాంగ్రెసు నాయకుడు సీబీ గుప్తా 1970 ఫిబ్రవరిలో మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. అక్టోబరు దాకా పాలించి అంతర్గత కలహాలతో దిగిపోయారు. అధికారం దక్కితే చాలు, శత్రువుల సాయం కూడా తీసుకోవడానికి వెనుకాడని చరణ్‌సింగ్ కాంగ్రెసు మద్దతు తీసుకుని 1970 ఫిబ్రవరిలో మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఎనిమిది నెలల పాటు ఆ పదవిలో ఉన్నారు. అదీ కుప్పకూలడంతో 17 రోజుల పాటు రాష్ట్రపతి పాలన విధించి మళ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడైన త్రిభువన నారాయణ్ సింగ్‌ను ముఖ్యమంత్రిగా తెచ్చారు.ఆయన 1970 అక్టోబరు నుంచి 1971 ఏప్రిల్ దాకా సీఎంగా ఉండి గొడవల వల్ల గద్దె దిగారు. దాంతో [redacted] పాపం ఆయన కూడా ఎక్కువ రోజులు ముఖ్యమంత్రి పదవిలో లేరు. 1973 జూన్‌లో ఆయన దిగాల్సి వచ్చింది. దాదాపు అయిదు నెలలు రాష్ట్రపతి పాలన విధించి, 1973 నవంబరులో ఎచ్.ఎన్.బహుగుణను ముఖ్యమంత్రిని చేసింది అధిష్టానం. బహుగుణ నాలుగు నెలలు సీఎంగా ఉన్న తర్వాత 1974లో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. దానిలో కాంగ్రెసుకు 215, జనసంఘ్‌కు 61, సిపిఐకు 16 రాగా బికెడికి 106 వచ్చాయి. బహుగుణ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన సీఎం పదవిలో ఉండగానే ఎమర్జన్సీ వచ్చింది. మధ్యలో జరిగిన 1971 పార్లమెంటు ఎన్నికలలో బికెడికి 2.18 శాతం ఓట్లతో ఒక్క లోక్‌సభ సీటు దక్కింది.

ఈ అనుభవాలతో చరణ్ సింగ్ తన పార్టీలోకి ఇతర పార్టీలను కూడా ఆహ్వానించారు. స్వతంత్ర పార్టీని, కాంగ్రెసు పార్టీలో నాయకుడిగా దశాబ్దాలపాటు వెలిగి, 1969లో బయటకు వచ్చేసిన బిజూ పట్నాయక్ (ప్రస్తుత ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తండ్రి) పెట్టిన ఉత్కళ కాంగ్రెసును, సోషలిస్టు పార్టీని కలుపుకుని 1974 చివర్లో భారతీయ లోక్ దళ్ పార్టీగా ఏర్పరచాడు. ఎమర్జన్సీ విధించేనాటికి చరణ్ సింగ్ పార్టీ మరీ బలమైన నాయకుడేమీ కాదు, అలాటిది 1977 వచ్చేసరికి అతను అతి ముఖ్య నాయకుడై పోయి, ప్రధాని ఎవరో నిర్ణయించగల ఉపప్రధాని అయ్యారు. చరణ్‌సింగ్‌ను రాజ్‌నారాయణ్ చెయిర్ సింగ్ అని విమర్శించేవారు.




### జనతా పార్టీ విజయానికి, వైఫల్యానికి కారకుడు

జనతా పార్టీ విజయానికి చరణ్‌సింగ్ ఎంత కారకులో, వైఫల్యానికి కూడా అంతే కారకులు. ఉపప్రధానిగా ఉ ంటూనే ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్‌తో ఎడమొగం, పెడమొగంగా వుండేవారు. ఆయనలో లోపాలు ఎన్నిఉన్నప్పటికీ ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానాలలో ఆయన కొంతకాలం పాటు బలమైన శక్తిగా వెలిగారు.

### చెయిర్ సింగ్‌తో చేతులు కలిపి

అలాంటి చరణ్‌సింగ్‌తోనే రాజ్‌నారాయణ్ చేతులు కలిపారు. ఆయన స్థాపించిన భారతీయ క్రాంతిదళ్‌లో 1974–77 వరకు వున్నాడు. 1977లో అది జనతా పార్టీలో విలీనమ్యెంది. రెండేళ్లు తిరక్కుండా చరణ్ సింగ్, రాజ్ నారాయణ్ ఇత్యాదులు జనతా పార్టీ (సెక్యులర్) పేర దాన్ని చీల్చి రెండేళ్లు పార్టీ నడిపారు. రాజ్‌నారాయణ్ ఉచ్చులో పడి జనతాసర్కార్ నుంచి బయటకు వచ్చారు చరణ్‌సింగ్. తర్వాత కాంగ్రెస్ సహకారంతో ప్రధానమంత్రి అయ్యారు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి చరణ్‌సింగ్ ఎంతగానో చొరవ చూపారు. 'నాబార్డ్'వంటి సంస్థల ఏర్పాటులో ఆయనదే కీలక పాత్ర. భారత ఆర్థిక శాస్త్రం, దేశ వ్యవసాయ రంగం, భూసంస్కరణలు, పేదరిక నిర్మూలనపై పలు పుస్తకాలు రాశారు. . ఆరు నెలలు తిరక్కుండానే కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉపసంహరించుకుంది. ప్రభుత్వం కుప్పకూలిపోయింది. 1987 మే 28న చరణ్‌సింగ్ కన్నుమూశారు. తు బంధుగా పేరుతెచ్చుకున్న చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు. ఆయన జయంతి అయిన డిసెంబరు 23వ తేదీని కిసాన్ దివస్ గా జరుపుకుంటారు.



### కామన్ మినిమమ్ ప్రోగ్రాం ఆచరణలో అసాధ్యం

సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తూనే చరణ్‌సింగ్ కామన్ మినిమమ్ ప్రోగ్రాం ఆచరణలో అసాధ్యమని తేల్చేశారు. చరణ్‌సింగ్ ప్రభుత్వం కూడా సజావుగా సాగలేదు. వ్యవసాయంపై పన్ను తీసేయాలంటూ రామ్ మనోహర్ లోహియా ప్రభుత్వంనుంచి తప్పుకుంటానని చెప్పారు. విభేదాలు పెరిగాయి. నాలుగు నెలల్లోనే చరణ్‌సింగ్ రాజీనామా చేశారు. దాంతో భాగస్వాములకు భయం పట్టుకుంది. తమ పదవులు కూడా పోతాయని తెలుసుకుని రాజీకొచ్చారు. అయినప్పటికీ ప్రభుత్వం ఎక్కువ కాలం సాగలేదు. చివరకు 1968 ఫిబ్రవరిలో చరణ్‌సింగ్ ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన వచ్చింది.





## విచిత్రకర ఘటన.. అప్పీల్ చేయని ఆటగాళ్లు.. ఔటివ్వని అంపైర్!

క్రికెట్ చరిత్రలో కనీ వినీ ఎరుగని ఘటన చోటు చేసుకుంది. ఓ రనౌట్ విషయంలో ఆటగాళ్లు అప్పీల్ చేయకపోవడంతో అంపైర్ ఔట్ ఇవ్వలేదు. బిగ్ స్క్రీన్పై ఔటని తేలినా.. ఎవరూ అప్పీల్ చేయకపోవడంతో ఫీల్డ్ అంపైర్ నాటౌటిచ్చాడు. దాంతో ఆటగాళ్లు షాకయ్యారు. ఈ విచిత్రకర ఘటన ఆస్ట్రేలియా వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన రెండో టీ20లో చోటు చేసుకుంది.ఆదివారం జరిగిన ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 241 పరుగుల భారీ స్కోర్ చేసింది. గ్లేన్ మ్యాక్స్వెల్(55 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సులతో 120 నాటౌట్) విధ్వంసకర శతకంతో చెలరేగగా.. టీమ్ డేవిడ్(14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సుతో 31 నాటౌట్), మిచెల్ మార్ష్(12 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులతో 29) మెరుపులు మెరిపించారు.అనంతరం లక్ష్యఛేధనకు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 207 పరుగులే చేసి 34 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. కెప్టెన్ రోవ్మన్ పోవెల్(36 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులతో 63 బ్యాటింగ్) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు.అయితే వెస్టిండీస్ ఇన్నింగ్స్ 19వ ఓవర్లో అల్జారీ జోసెఫ్ రనౌటయ్యాడు. ఈ ఓవర్ మూడో బంతిని కవర్స్ వైపు ఆడి క్విక్ సింగిల్ తీసే ప్రయత్నం చేశాడు. బంతిని అందుకున్న ఆసీస్ ఫీల్డర్.. బౌలర్ స్పెన్సర్ జాన్సన్కు అందివ్వగా అంతే వేగంగా అతను నాన్స్ట్రైకర్ వికెట్లను పడగొట్టాడు. అల్జారీ జోసెఫ్ అప్పటికీ క్రీజు చేరుకోలేదు.రనౌట్ చేసిన ఆనందంలో ఆసీస్ ఆటగాళ్లు.. అప్పీల్ చేయడం మరిచిపోయారు. దాంతో ఫీల్డ్ అంపైర్ రివ్యూ తీసుకోకపోవడంతో పాటు నిర్ణయాన్ని ప్రకటించలేదు. దాంతో షాక్కు గురైన ఆసీస్ ఆటగాళ్లు.. అంపైర్ను నిలదీయగా అప్పీల్ చేయలేదని సమా,దానమిచ్చాడు. టీమ్ డేవిడ్ తాను అప్పీల్ చేసినట్లు చెప్పగా.. రిప్లేలను పరిశీలించి ఎవరూ అప్పీల్ చేయలేదనే విషయాన్ని అంపైర్ చూపిం చాడు.దాంతో ఆసీస్ ఆటగాళ్లు నవ్వుకుంటూ వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ విచిత్రకర ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. అంపైర్పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# టీమిండియాకు బిగ్ షాక్..

## మూడో టెస్టుకు స్టార్ ప్లేయర్ దూరం!



ఇంగ్లండ్తో మూడో టెస్టు ముంగిట టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్కు కూడా దూరమయ్యాడు. కుడి తొడలో నొప్పితో రెండో టెస్ట్ ఆడని కేఎల్ రాహుల్.. ఎన్సీఏలో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. రెండు రోజుల క్రితం చివరి మూడు టెస్ట్ కోసం బీసీసీఐ ప్రకటించిన 17 మంది సభ్యుల గల భారత జట్టులో కేఎల్ రాహుల్తో పాటు రవీంద్రజడేజాకు చోటు దక్కింది.

అయితే ఫిట్నెస్ టెస్ట్ క్లియర్ చేస్తేనే ఈ ఇద్దరూ బరిలోకి దిగుతారని బీసీసీఐ తమ ప్రకటనలో పేర్కొంది. రవీంద్రజడేజా పూర్తి ఫిట్నెస్ సాధించగా.. రాహుల్ పూర్తిగా కోలుకోలేదని ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. మరో వారం రోజుల పాటు అతని గాయాన్ని పర్యవేక్షించాలని బీసీసీఐ మెడికల్ టీమ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దాంతో కేఎల్ రాహుల్ మూడో టెస్టు దూరమయ్యాడని సదరు ఛానెల్ పేర్కొంది.

రాహుల్ స్థానంలో కర్ణాటక బ్యాటర్ దేవదత్ పడిక్కల్ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ మార్పుపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కేఎల్ రాహుల్ గైర్హాజరీ టీమిండియాకు నష్టం చేయనుంది. ఇప్పటికే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈ సిరీస్ మొత్తానికి దూరమవడం.. ఫామ్లో లేని శ్రేయస్ అయ్యర్పై వేటు వేయడంతో మిడిలార్డర్ బలహీనంగా మారింది.

టాపార్డర్లో కెప్టెన్ రోహిత్ శర్మ సైతం పేలవ ఫామ్తో ఇబ్బంది పడుతున్నాడు. యశస్వి జైస్వాల్ ఒక్కడే సూపర్ ఫామ్లో ఉండగా.. శుభ్మన్ గిల్ గత మ్యాచ్తోనే టచ్లోకి వచ్చాడు. రజత్ పటీదార్ తన అరంగేట్ర మ్యాచ్లో నిరాశపరిచాడు. రాహుల్ గైర్హాజరీతో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రానికి లైన్ క్లియర్ అయ్యింది. దేవదత్ పడిక్కల్ను జట్టులోకి తీసుకున్నా అతను బెంచ్కే పరిమితం కానున్నాడు. దేశవాళీ క్రికెట్తో పాటు భారత్ ఏ తరఫున నిలకడగా రాణించడంతోనే సెలెక్టర్లు పడిక్కల్ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రంజీల్లో కర్ణాటకకు ఆడుతున్న పడిక్కల్.. తమిళనాడుతో 151 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్కు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ హాజరయ్యాడు. భారత్ ఏ తరఫున పడిక్కల్ 105, 65, 21తో రాణించాడు.

తొలి రెండు మ్యాచ్లో ఇరు జట్లు చెరొక మ్యాచ్ గెలిచి 5 మ్యాచ్ల సిరీస్లో 1-1తో సమంగా నిలిచాయి. మూడో టెస్ట్ గురువారం నుంచి రాజ్కోట్ వేదికగా ప్రారంభం కానుంది.

## 4 బంతుల్లో 4 వికెట్లు! చరిత్ర సృష్టించిన భారత యువ పేసర్!



భారత యువ క్రికెటర్, మధ్యప్రదేశ్ లెఫ్టార్మ్ పేసర్ కుల్వంత్ కెజ్రోలియా చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో4 బంతుల్లో 4 వికెట్లు తీసాడు. హోల్కర్ స్టేడియం వేదికగా బరోడాతో జరిగిన మ్యాచ్లో కుల్వంత్ కెజ్రోలియా ఈ ఫీట్ సాధించాడు. బరోడా సెకండ్ ఇన్నింగ్స్ 95వ ఓవర్లో కుల్వంత్ కెజ్రోలియా ఈ ఘనతను అందుకున్నాడు.

ఈ ఓవర్ రెండు, మూడు, నాలుగు, ఐదు బంతులకు వరుసగా షెష్వాత్ రావత్, మహేష్ పీతియా, భార్గవ్ భట్, ఆకాశ్ సింగ్లను ఔట్ చేశాడు. షెష్వాత్ రావత్ను క్లీన్ బౌల్డ్ చేసిన కుల్వంత్.. మహేష్ పీతియాను స్లిప్ క్యాచ్గా..భార్గవ్ బట్ను ఎల్బీగా.. ఆకాశ్ సింగ్ను క్లీన్ బౌల్డ్గా పెవిలియన్ చేర్చాడు.


రంజీ ట్రోఫీ చరిత్రలో 4 బంతుల్లో 4 వికెట్లు తీసిన మూడో బౌలర్గా చరిత్రకెక్కాడు. శంకర్ సైనీ 1988లో తొలిసారి ఈ ఫీట్ సాధించగా.. 2018 మహమ్మద్ ముధాసర్ ఈ ఘనతను అందుకున్నాడు. తాజాగా కుల్వంత్ కెజ్రోలియా ఈ జాబితాలో చేరాడు. మధ్యప్రదేశ్ తరఫున రంజీ క్రికెట్లో హ్యాట్రిక్ సాధించిన మూడో బౌలర్గా కూడా కుల్వంత్ కెజ్రోలియా నిలిచాడు.

ఈ జాబితాలో హిరలాల్ గైక్వాడ్(1962-23)లో తొలిసారి హ్యాట్రిక్ సాధించగా.. రవి యాదవ్(2019-20)లో ఈ ఘనతను అందుకున్నాడు. తాజా కుల్వంత్ మూడో స్థానంలో నిలిచాడు. కుల్వంత్ కెజ్రోలియాకు సంబంధించిన ఈ రికార్డ్ వీడియోను బీసీసీఐ అభిమానులతో పంచుకోగా. . వైరల్గా మారింది.

కుల్వంత్ కెజ్రోలియా(5/34) సూపర్ బౌలింగ్తో ఈ మ్యాచ్లో మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్ 34 పరుగుల తేడాతో బరోడాపై విజయం సాధించింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ 454 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం బరోడా 132 పరుగులకే కుప్పకూలింది. దాంతో ఆ జట్టును ఫాలో ఆన్ ఆడించగా.. రెండో ఇన్నింగ్స్లో కుల్వంత్ దెబ్బకు 270 పరుగులకు కుప్పకూలింది.

### విషాదం.. రోడ్డు ప్రమాదంలో

## స్టార్ ప్లేయర్ మృతి!




కెన్యా మారథాన్ సెన్సేషన్, స్టార్ అథ్లెట్ కెల్విన్ కిప్టమ్ మరణించాడు. 24 ఏళ్ల వయసులోనే రోడ్డు ప్రమాదంలో కన్నుమూశాడు. ఆదివారం రాత్ర పశ్చిమ కెన్యాలోని ఎల్డోరెట్-కప్తగట్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కిప్టమ్తో ఆయన కోచ్ గెర్వైస్ హకిజిమానా మృాఎతి చెందారు. మరో మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.రువాండాకు చెందిన తన కోచ్ తో కలిసి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కెల్విన్ అకాల మరణంతో క్రీడా లోకంలో విషాదం నెలకొంది. కెన్యా రాజకీయ నాయకులు, అథ్లెట్లతో పాటు వరల్డ్ స్పోర్ట్స్ స్టార్స్ కెల్విన్ అకాల మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. అతని మరణానికి సంతాపం తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టు పెడుతున్నారు. 24ఏళ్లకే కెల్విన్ కిప్టమ్ మారథాన్లో సూపర్ స్టార్గా అవతరించారు. మారథాన్ను కేవలం 2 గంటల నిమిషంలోపు పరుగెత్తిన తొలి వ్యక్తిగా వరల్డ్ రికార్డు సృాఎష్టించాడు. గతేడాది అక్టోబర్లో జరిగిన షికాగో మారథాన్ రేసు(42.195 కిలోమీటర్లు)లో కేవలం 2:00.35 నిమిషాలలోపే పూర్తి చేశాడు. దీంతో అప్పటివరకు టాప్లో ఉన్న కెన్యా ఎలియర్ కిప్చోగ్(2:01:09)ను కెల్విన్ అధిగమించాడు.ఈ రికార్డును గత వారమే అంత ర్జాతీయ ట్రాక్ ఫెడరేషన్ వరల్డ్ అథ్లెటిక్స్ ధ్రువీకరించింది. 2022లో వాలెన్సియాలో జరిగిన మారథాన్తో ఎంట్రీ ఇచ్చిన కెల్విన్.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక లండన్, చికాగో రేసుల్లో విజేతగా నిలిచాడు. మారథాన్ పరుగును అత్యంత వేగంగా పూర్తి చేసిన టాప్ 7 రికార్డ్స్లో 3 కెల్విన్వే కావడం విశేషం.పారిస్ ఒలింపిక్స్ తో పాటు మారథాన్ ను 2 గంటల్లోపే పూర్తి చేయాలన్న లక్ష్యాలను పెట్టుకున్న కెల్విన్.. వాటిని అందుకోకుండానే తుది శ్వాస విడిచాడు.

## అందుకే ఓడాం : భారత కెప్టెన్ ఉదయ్ సహారన్



చెత్త షాట్లు ఆడటంతో పాటు ఓపికగా బ్యాటింగ్ చేయకపోవడం తమ ఓటమిని శాసించిందని టీమిండియా అండర్ 19 కెప్టెన్ ఉదయ్ సహారన్ తెలిపాడు. ఆస్ట్రేలియాతో ఆదివారం జరిగిన అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్లో భారత్ 79 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. దాంతో ఛాంపియన్గా నిలిచే అవకాశాన్ని తృాఎటిలో చేజార్చుకుంది. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చిన టీమిండియా ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది. కానీ కీలక పోరులో ఒత్తిడిని తట్టుకోలేక ఓటమికి తల వంచింది.

ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయం స్పందించిన భారత కెప్టెన్ ఉదయ్ సహారన్.. క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయకపోవడం ఓటమిని శాసించిందన్నాడు. 'మా కుర్రాళ్ల పోరాట పటిమ పట్ల గర్వంగా ఫీలవుతున్నా. విజయం కోసం ఆఖరి వరకు పోరాడారు. ఈ టోర్నీలో అసాధారణ ప్రదర్శన కనబర్చారు. ఈ మ్యాచ్లో మేం కొన్ని చెత్త షాట్లు ఆడాం. మిడిలార్డర్లో ఓపికగా బ్యాటింగ్ చేయలేకపోయాం.

కాస్త సమయం తీసుకొని ఆడలేకపోయాం. ఫైనల్ ఒత్తిడికి అనుగుణంగా మేం సన్నదమయ్యాం. కానీ మా ప్రణాళికలను అమలు చేయలేకపోయాం. ఈ టోర్నీ నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాం. మ్యాచ్ల సందర్భంగా సపోర్ట్ స్టాఫ్ మా భవిష్యత్తుకు ఉపయోగపడే ఎన్నో సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇలానే పాఠాలు నేర్చుకుంటూ ఆటలో మరింత మెరుగయ్యే ప్రయత్నం చేస్తాం.'అని ఉదయ్ సహారన్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 253 పరుగులు చేసింది. హర్జాస్ సింగ్(64 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 55) హాఫ్ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ హ్యూ వీబ్జెన్(66 బంతుల్లో 5 ఫోర్లతో 48), ఓలివర్ పీక్(43 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 46 నాటౌట్), హ్యారీ డిక్సాన్(56 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 42) కీలక ఇన్నింగ్స్ ఆడారు.భారత బౌలర్లలో రాజ్ లింబానీ(3/38) మూడు వికెట్లు తీయగా.. నమాన్ తీవారీ(2/63), సౌమీ పాండే, ముషీర్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు.అనంతరం లక్ష్యఛేధనకు దిగిన భారత్ 43.5 ఓవర్లలో 174 పరుగులకు కుప్పకూలింది. ఆదర్శ్ సింగ్(77 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్తో 47), హైదరాబాద్ ప్లేయర్ మురుగణ్ అభిషేక్( 46 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 42 )టాప్ స్కోరర్లుగా నిలిచారు. లీగ్ దశలో సెంచరీల మోత మోగించిన సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్(22), సచిన్ దాస్(9), కెప్టెన్ ఉదయ్ సహారణ్(8) దారుణంగా విఫలమయ్యారు.ఆస్ట్రేలియా బౌలర్లలో మహిల్ బియర్డ్మన్(3/15), రాఫ్ మెక్మిలన్(3/43) మూడేసి వికెట్లు తీయగా.. కల్లమ్ విడ్లేర్(2/35) రెండు వికెట్లు పడగొట్టాడు. చార్లీ అండర్సన్, టామ్ స్ట్రేకర్ చెరో వికెట్ తీసారు.

## అయ్యో రామ.. ఇదెక్కడి గోస!




ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియా దుమ్మురేపుతోంది. గత మూడు ఐసీసీ టోర్నీల్లో ఆ జట్టే విజేతగా నిలిచింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2021-23, వన్డే ప్రపంచకప్ 2023, అండర్ 19 ప్రపంచకప్ 2023 మూడు టోర్నీల్లోనూ అసాధారణ ప్రదర్శనతో టైటిళ్లు అందుకుంది. ఆసక్తికర విషయం ఏంటంటే ఈ మూడు టోర్నీల్లోనూ భారత్ రన్నరప్గా నిలిచింది.ఆస్ట్రేలియా ప్రత్యర్థిగా లేకుంటే ఈ మూడు టైటిళ్లను టీమిండియానే సొంతం చేసుకునేది. ఈ మూడు ప్రతిష్టాత్మక టోర్నీల్లో భారత్ విజయానికి ఆసీస్ అడ్డుగా నిలిచింది. సీనియర్ స్థాయిలో అయినా.. జూనియర్ టోర్నీలో అయినా టీమిండియాకు ఆసీస్ కొరకరాని కొయ్యగా మారింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్లో ఆసీస్ టీమ్ దూకుడు ముందు తేలిపోయిన టీమిండియా.. సొంతగడ్డపై జరిగిన ప్రపంచకప్లో అసాధారణ ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది. లీగ్ దశలో ఆసీస్ను చిత్తు చేసింది. కానీ కీలక ఫైనల్లో మాత్రం ఆసీస్ను ఓడించలేక రన్నరప్గా నిలిచింది. ఆదివారం జరిగిన అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్లోనూ ఇదే ఫలితం పునరావృాఎతం అయ్యింది.అసాధారణ ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. బౌలింగ్లోనూ మెరుగైన ప్రదర్శనే చేసింది. అంతేకాకుండా ఈ టోర్నీలో ఆసీస్పై భారత్దే పై చేయి కావడం.. గతంలో జరిగిన 2012, 2018 ఫైనల్లో ఆ జట్టును ఓడించడంతో ఉదయ్ సహారన్ సేనకు తిరుగుండదని అంతా అనుకున్నారు. కానీ సీనియర్ టీమ్ తరహాలోనే చెలరేగిన ఆసీస్ యువ టీమ్.. భారత్కు ఊహించని షాకిచ్చింది.సీనియర్లు లాగే ఛాంపియన్ మనస్తత్వాన్ని చాటారు. మాటలతో కవ్విస్తూ.. మైండ్ గేమ్తో భారత బ్యాటర్లను బోల్తా కొట్టించారు. మూడు టోర్నీల ఫైనల్లో భారత్.. ఆసీస్ చేతిలోనే ఓడిపోవడంపై అభిమానులు భావోద్వేగానికి గురవుతున్నారు. మూడు టోర్నీల్లో నిరాశకు గురైన భారత ఆటగాళ్ల ఫొటోలను షేర్ చేస్తూ.. అయ్యో రామ.. ఇదెక్కడి గోస! అంటూ కామెంట్ చేస్తున్నారు.

## కోహ్లీ దూరమవడం సిగ్గు చేటు

### స్టువర్ట్ బ్రాడ్ షాకింగ్ కామెంట్స్!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ లేకుండా భారత్ వర్సెస్ ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్లు జరగడం ఈ సిరీస్కే సిగ్గు చేటని స్టార్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ అన్నాడు. విరాట్ కోహ్లీ దూకుడు ప్రత్యర్థి ఆటగాళ్లకు మజాను ఇస్తుందని తెలిపాడు. వ్యక్తిగత కారణాలతో తొలి రెండు టెస్టుకు దూరంగా ఉన్న కోహ్లీ.. చివరి మూడు టెస్టుకు కూడా అందుబాటులోకి రాలేదు. దాంతో ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు.ప్రస్తుతం విరాట్ కోహ్లీ విదేశాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. కోహ్లీ-అనుష్క దంపతులు రెండో బిడ్డకు జన్మనివ్వనున్నారని, ప్రసవ సమయంలో ఆమె పక్కన ఉండేందుకు కోహ్లీ ఈ సిరీస్కు దూరంగా ఉన్నాడని సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ తెలిపాడు. ఆ తర్వాత ఏమైందో ఏమో తెలియదు కానీ.. తాను అబద్ధం చెప్పానని, కోహ్లీ గురించి తనకు ఏం తెలియదని మాట మార్చాడు. దాంతో అసలు కోహ్లీ దూరమవ్వడానికి గల కారణాలు ఏంటనేవి సస్పెన్స్గా మారాయి. కోహ్లీ గైర్హాజరీలో భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ బోరింగ్గా ఉందని మాజీ క్రికెటర్లతో పాటు నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా జేమ్స్ అండర్సన్-కోహ్లీ మధ్య పోరును మిస్సవుతున్నామని కామెంట్ చేస్తున్నారు. హర్భజన్ సింగ్ సైతం కోహ్లీ లేకపోవడంతో టెస్ట్ సిరీస్ బోరింగ్ అనిపిస్తోందన్నాడు.తాజాగా స్టువర్ట్ బ్రాడ్ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. కోహ్లీ లేకపోవడం భారత్ వర్సెస్ ఇంగ్లండ్ సిరీస్కే సిగ్గు చేటని చెప్పాడు. 'కోహ్లీ లేకుండానే మ్యాచ్లు జరగడం ఈ సిరీస్కే సిగ్గు చేటు. కోహ్లీ అపార నైపుణ్యం కలిగిన ప్లేయర్. ఆట పట్ల అతని అంకిత భావం అద్భుతం. అతని దూకుడు ప్రత్యర్థులకూ మజాను ఇస్తోంది.ఏదేమైనా కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత విషయాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఎవరికైనా కుటుంబం తర్వాతే అన్నీ. అయితే కోహ్లీ జట్టులో లేకపోవడం యువ ఆటగాళ్లకు మంచి అవకాశం. అతని గైర్హాజరీలతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే భవిష్యత్తులో మరిన్ని ఛాన్సెస్ వస్తాయి.'అని స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.

## ఆ స్టార్ ఆటగాళ్ల అటిట్యూడ్పై బీసీసీఐ ఆగ్రహం!

రంజీ ట్రోఫీలు ఆడకుండా ఐపీఎల్ 2024 కోసం సన్నదమవుతున్న భారత ఆటగాళ్లపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. దేశవాళీ క్రికెట్ను లెక్కచేయకుండా ఐపీఎల్ సన్నాహకాల్లో నిమగ్నమైన ఆటగాళ్లకు నోటిసులు ఇచ్చేందుకు కూడా బోర్డు సిద్ధమైనట్లు సమాచారం.భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్ర చేసిన ఆటగాళ్లు.. జాతీయ జట్టుకు దూరంగా ఉన్నప్పుడు రంజీ క్రికెట్ ఆడాలని బోర్డు ఆదేశించనుంది. ఫిట్నెస్ సమస్యలతో బాధపడుతూ ఎన్సీఏలో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నావారికి మాత్రమే మినహాయింపు ఇవ్వనుంది. మిగతా ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ టోర్నీలు ఆడాలని సూచించనుంది. 'మరో రెండు, మూడు రోజుల్లో రంజీ ట్రోఫీ ఆడే విషయంపై ఆటగాళ్లందరికి బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనుంది. జాతీయ జట్టుకు దూరంగా ఉన్న ఆటగాళ్లంతా తప్పనిసరిగా రంజీ క్రికెట్ ఆడాలని, గాయాలతో ఆడేవారికి మాత్రమే మినహాయింపు ఉంటుందని చెప్పనుంది. దేశవాళీ క్రికెట్ను పక్కనపెట్టి ఐపీఎల్ సన్నాహకాలను ప్రారంభించిన ఆటగాళ్లపై బీసీసీఐ ఆగ్రహంగా ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు.ముఖ్యంగా ఇషాన్ కిషన్ తీరుపై బీసీసీఐ తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ ఆదేశాలను పట్టించుకోని వారికి నోటీసులు ఇవ్వనుందని, బోర్డు సూచనలను దిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా బీసీసీఐ వెనుకాడదని ప్రచారం జరుగుతోంది.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
మంగళవారం
13 ఫిబ్రవరి 2024


# సూర్య సినిమా

# ఈగల్ సక్సెస్ చాలా ఆనందాన్నిచ్చింది


మాస్ మహారాజా రవితేజ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్ గా నటించారు. ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలై అన్ని వర్గాల పేక్షకులని అలరించి పబ్లిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకుంది. ఈ నేపధ్యంలో ఈగల్ మేకర్స్ పబ్లిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ ని నిర్వహించారు. పబ్లిక్ బ్లాక్ బస్టర్ ఈగల్ సక్సెస్ మీట్ లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్‌కు చాలా ఆనందంగా వుంది. నా పాత్ర మేకోవర్ కి చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయి. కార్తిక్ ఈ కథ చెప్పినప్పుడే ఆ క్యారెక్టర్ కి చాలా ఎక్సయిట్ అయ్యాను. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అభినంద నలు. హరీష్ శంకర్ తో వచ్చే మిస్టర్ బచ్చన్‌తో హ్యాట్రిక్ కొడుతున్నాం. దేవ్ జాండ్ సౌండ్ ఇరగదీశాడు. తనకి చాలా మంచి భవిష్యత్ వుం టుంది. అలాగే మణి చాలా పవర్ ఫుల్ మాటలు రాశాడు. తన పద ప్రయోగం చాలా బావుంది. కావ్య థాపర్ పవర్ ఫుల్ క్యారెక్టర్ చేసింది. తనకి బ్రైట్ ఫ్యూచర్ వుంటుంది. కాళికా దేవి ఎపిసోడ్ అయితే నన్ను నేను నమ్మలేకపోయాను. ఎవరినో చూస్తున్న అనుభూతి కలిగింది. చాలా అద్భుతమైన ప్రశంసలు వస్తున్నాయి. కార్తిక్ అద్భుతమైన విజన్ కలిగిన దర్శకుడు. చెప్పినదాని కంటే అద్భుతంగా తీశాడు.



తను టాప్ డైరెక్టర్ అవుతాడు. అనుపమ, అజయ్ ఘోస్, వినయ్ రాయ్ అందరూ తమ పాత్రలని పర్ఫెక్ట్ గా చేశారు. సినిమాకి పని చేసిన అందరికీ ధన్యవాదాలు' తెలిపారు.

## గామి కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న స్టార్ డైరెక్టర్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గామి. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో, కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రం ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్ తో అందరి ప్రశంసలు అందుకుంది. క్రౌడ్ ఫండ్ తో తెరకెక్కిన ఈ చిత్రం మహా శివరాత్రి సందర్భంగా మార్చి 8న విడుదలకు సిద్ధమవుతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ కూడా ప్రేక్షకుల్లో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. పోస్టర్లను ఇష్టపడిన స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్, మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న విశ్వక్ సేన్ని అఘోరాగా చూపించాలనే ఆలోచనని అభినందిస్తూ ఈ సినిమా చూడాలనే కోరికను వ్యక్తం చేశారు. చాలా ఓపికగా చాలా ప్రేమతో.. ఎంతోకాలం శ్రమించి.. సాధించారు. సినిమా కోసం ఉత్సాహంగా ఎదురుచుచూస్తున్నాను. గామి మార్చి 8న థియేటర్లలో అని ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు నాగ్ అశ్విన్. గామి గురించి నాగ్ అశ్విన్ చెప్పిన ఉత్తేజకరమైన మాటలు మరికొద్ది రోజుల్లో ప్రమోషన్స్ జోరుని పెంచుకోవాలని ప్లాన్ చేస్తున్న టీంలో గొప్ప విశ్వాసాన్ని నింపాయి.




## మార్చి1న రజాకార్ విడుదల



బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం రజాకార్. ఈ చిత్రం నుంచి ఆల్రెడీ భారతి భారతి ఉయ్యాలో అనే పాటను రిలీజ్ చేశారు. టీజర్ను కూడా విడుదల చేశారన్న సంగతి తెలిసిందే. మార్చి 1న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, హిందీ భాషల్లోనూ సినిమాను విడుదల చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ను రిలీజ్ చేశారు. ఈక్రమంలో ఏర్పాటు చేసిన ఈవెంట్లో చిత్ర యూనిట్ మాట్లాడుతూ.. దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. రజాకార్ లాంటి చిత్రాన్ని నిర్మించిన గూడూరు నారాయణ రెడ్డిగారికి థాంక్స్. చరిత్ర గురించి యువతకు చెప్పాలని ఈ చిత్రాన్ని తీశారు. ఎంతో మంది త్యాగాలు చేస్తే మనం ప్రశాంతంగా ఉన్నాం. చరిత్రను ఇలా దృాఎశ్యరూపంలో చూపిస్తే మరింతగా అర్థం అవుతుంది. ట్రైలర్ చూస్తే నాకు రోమాలు నిక్కబొడుచుకున్నాయి. మా శిష్యుడు యాటా సత్య నారాయణ నా వద్ద పదేళ్లు పని చేశాడు. చాలా అద్భుతంగా పని చేసేవాడు. సుద్దాల రక్తంతో పాటలు రాస్తారా? అని అనిపిస్తుంది. సర్దార్ వల్లభబాయ్ పటేల్ లేకపోతే మనం ఇలా ఉండేవాళ్లం కాదు. రాధా మనోహర్ దాస్ లాంటి వాళ్లు ఉండబట్టే ఇంకా భారతీయత ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలి. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్ అని అన్నారు.

## లవ్ యువర్ ఫాదర్ గ్రాండ్ ఓపెనింగ్



మనిషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు అన్నపరెడ్డి స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సరికొత్త చిత్రం లైఫ్ లవ్ యువర్ ఫాదర్. మనిషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ గతంలో శుభలగ్నం, యమలీల, మాయలోడు, వినోదం లాంటి హిట్ సినిమాలు వచ్చాయి. ఇప్పుడు ఈ సంస్థ శ్రీ హర్ష, కషిక కపూర్ హీరో హీరోయిన్లుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ ప్రొడ్యూసర్స్‌గా వస్తున్న సినిమా మూవీ పూజా కార్యక్రమం మల్లారెడ్డి కాలేజీలో చాలా ఘనంగా జరిగింది. ఈ మూవీ కెమెరా స్విచ్ ఆన్ చేసింది నెంబర్ ఆఫ్ మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కామకూర శాలిని. క్లాప్ కొట్టింది సిఎంఆర్ గ్రూప్ చైర్మన్ గోపాల్ రెడ్డి గారు. స్క్రిప్ట్ నీ అందించింది గోపాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి మరియు సంతోష్ రెడ్డి. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ భద్ర రెడ్డి గారు, మల్లారెడ్డి హెల్త్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ సి. హెచ్. ప్రీతి రెడ్డి గారు, మల్లారెడ్డి కాలేజ్ ప్రిన్సిపల్ ఏ. రామస్వామి రెడ్డి గారు, హీరో శ్రీహర్ష, రియా, దర్శకుడు పవన్ కేతరాజు, నిర్మాతలు కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, అన్నపురెడ్డి సామ్రాజ్యలక్ష్మి, ఎస్. పి. చరణ్, మణీంద్ర కుమార్ మరియు ఇతర కాలేజ్ ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత మహేష్ రాఠీ గారు మాట్లాడుతూ : 1983 నుంచి ఇప్పటివరకు మా మనిషా యాక్షన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సక్సెస్ఫుల్ గా రన్ అవుతూనే ఉంది. ఈ సినిమా లైఫ్ లవ్ యువర్ ఫాదర్ ఒక మంచి తండ్రి కొడుకుల మధ్యనున్న ఎమోషన్స్ని, బాండింగ్‌ని చూపించే విధంగా ఉంటుంది అన్నారు.

## అక్కడ వారు ఇక్కడ ఉన్నారు పోస్టర్ లాంచ్



త్రివిక్రమ రావు కుందుర్తి నిర్మిస్తూ, దర్శకత్వం వహించిన అక్కడ వారు ఇక్కడ ఉన్నారు మూవీ పోస్టర్ లాంచ్ నేడు ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో ముఖ్యఅతిథిగా టి ఎఫ్ సి సి చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ గారు, తెలంగాణ ఫిలిం ఛాంబర్ వైస్ చైర్మన్ గురు రాజ్ గారు, ఈ సినిమా నిర్మాత దర్శకుడు త్రివిక్రమ రావు కుందుర్తి గారు మరియు ఈ సినిమాలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి ఎఫ్ సి సి చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ గారు మాట్లాడుతూ : అక్కడ వారు ఇక్కడ ఉన్నారు టైటిల్, పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. త్రివిక్రమ రావు గారు మొదటి సినిమా అయిన ఇంతమంది ఆర్టిస్టులతో పనిచేయించుకోవడం గొప్ప విషయం. ఈరోజు ఇంతమంది ఆర్టిస్టులను సన్మానించుకోవడం చాలా మంచి విషయం. సినిమనే లోకం సినిమానే ప్రపంచం అనుకునే వ్యక్తి త్రివిక్రమ రావు గారు. ఎప్పుడు కలిసిన సినిమా గురించే మాట్లాడుతారు. అలాంటి వ్యక్తి తీసిన సినిమా ఇది. ఈ సినిమా సక్సెస్ అయితే ఇంకొంతమంది టెక్నీషియన్స్ ఇంకొన్ని మంచి సినిమాలు మన ముందుకు వస్తాయి. ఈ సినిమా ఈ టీం కి మంచి సక్సెస్ అవ్వాలని మీ ఆదరణ ఆశీస్సులు ఇలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ రోజున చిన్న సినిమాలే పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి ఈ సినిమా కూడా అలాగే మంచి విజయం సాధిస్తుంది అని నమ్మకం ఉంది అన్నారు.

## బిహైండ్‌ఉడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్ 2023 అవార్డులు గెలుచుకున్న నాని



ప్రతిష్టాత్మకమైన బిహైండ్వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్ ఈవెంట్ అనేక మంది ప్రముఖ స్టార్స్ సమక్షంలో చాలా గ్రాండ్‌గా జరిగింది. విమర్శకుల ప్రశంసలు, కమర్షియల్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని హాయ్ నాన్న 3 అవార్డులను గెలుచుకుంది. హాయ్ నాన్నలో తన పాత్రకు ప్రశంసలు అందుకున్న నాని, ది బిహైండ్వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ యాక్టర్ ఇన్ ఎ లీడ్ రోల్ 2023 అవార్డును అందుకున్నారు. మృాఎణాల్ ఠాకూర్, హాయ్ నాన్నాలో తన అద్భుతమైన నటనకు గాను బిహైండ్వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ ఉత్తమ నటి అవార్డుని అందుకుంది. తన అద్భుతమైన విజన్ 'హాయ్ నాన్న'ను డైరెక్ట్ చేసిన దర్శకుడు శౌర్యవ్ 2023 బిహైండ్వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ ఫిల్మ్మేకర్ అవార్డ్ ని అందుకున్నారు. హాయ్ నాన్నా చిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత యునానిమస్‌గా పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది.

## చారి 111... నవ్విస్తున్న ట్రైలర్



చారి... బ్రహ్మచారి... రుద్రనేత్ర సీక్రెట్ సర్వీస్ ఏజెంట్. సైలెంట్గా హ్యాండిల్ చేయాల్సిన కేసును వయలెంట్గా హ్యాండిల్ చేయడం అతని నైజం. అతడిని 'ఏజెంట్ 111' అని పిలుస్తారు. 'బాండ్... జేమ్స్ బాండ్' టైపులో తనను తాను 'చారి... బ్రహ్మచారి' అని పరిచయం చేసుకోవడం చారికి అలవాటు. ఒక సీరియస్ ఆపరేషన్ను కామెడీగా మార్చేస్తాడు అతడు. ఆ తరువాత ఏమైందనేది సిల్వర్ స్క్రీన్ మీద చూడాలి. 'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన సినిమా 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్. టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం వహించారు. సుమంత్ హీరోగా 'మళ్ళీ మొదలైంది' వంటి ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రమిది. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. మురళీ శర్మ ప్రధాన పాత్ర ధారి. మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది. ట్రైలర్ విడుదల చేశారు.

ఎటువంటి కెమికల్, బయలాజికల్ వెపన్స్ తయారు చేయకూడదని 1992లో ఇండియా పాకిస్తాన్ జాయింట్ అగ్రిమెంట్ చేసుకున్నాయని మురళీ శర్మ చెప్పే మాటలతో 'చారి 111' ట్రైలర్ ప్రారంభ మైంది. రుద్రనేత్ర సీక్రెట్ సర్వీస్ ఏజెన్సీకి ఆయన హెడ్. ఆయన ఏజెన్సీ లోనే చారి పని చేసేది. చారి అసిస్టెంట్ పాత్రలో తాగుబోతు రమేష్ కనిపిం చారు. మూడు రోజుల్లో ఏడు బ్లాస్టులు చేయా లని టెర్రరిస్టులు ప్లాన్ చేస్తారు. వాళ్లను రుద రేత్ర సీక్రెట్ సర్వీస్ ఏజెన్సీ ఎలా అడ్డుకుంది? చారి ఏం చేశాడు? మ్యాడ్ సైకో సైంటిస్ట్ ఏం చేశాడు? ఈ జన్మలో నువ్వు ఏజెంట్ కాలేవని చారిని మురళీ శర్మ ఎందుకు తిట్టారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

## ఆపరేషన్ వాలెంటైన్‌లో తాన్య శర్మగా రుహాని శర్మ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మేడిన్ బాలీవుడ్ ప్రాజెక్ట్ 'ఆపరేషన్ వాలెంటైన్' ఎడ్జ్ ఆఫ్ ది సీట్ యాక్షన్ థ్రిల్లర్గా ప్రామిస్ చేసిన గ్రిప్పింగ్ టీజర్, వందేమాతరం, గగనాల చార్ట్ బస్టర్ సాంగ్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఐఏఎఫ్ ఆఫీసర్గా నటిస్తుండగా, మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్గా కనిపించనుంది. ట్యాలెంటెడ్ యాక్ట్రెస్ రుహాని శర్మ కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. తాజాగా మేకర్స్ రుహాని శర్మను తాన్య శర్మగా పరిచయం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో ఎయిర్ ఫోర్స్ పైలెట్ యూనిఫాంలో డైనమిక్ గా కనిపించింది రుహాని శర్మ.'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రం దేశంలోని వైమానిక దళ వీరుల అలుపెరగని పోరాటాన్ని, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొనే సవాళ్లను అద్భుతంగా చూపించబోతుంది. ఆపరేషన్ వాలెంటైన్‌కు శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు, గాడ్ బ్లెస్ ఎంటర్టైన్మెంట్ (వకీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు.



## ఊరు పేరు భైరవకోన గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే ఎంటర్ టైనర్

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్టైన్మెంట్స్ అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం ఫిబ్రవరి16న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు విఐ ఆనంద్ 'ఊరు పేరు భైరవకోన' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. 'టైగర్' తరువాత నేను సందీప్ కలసి మరో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాం. 'డిస్కోరాజా' తర్వాత ఈ కథ రాసుకునే సమయం దొరికింది. దీంతో పాటు మరో కథ కూడా వుంది. ఈ రెండు ఐడియాలని సందీప్ కి చెప్పినవుడు.. 'ఊరు పేరు భైరవకోన' కథకు చాలా ఎక్సయిట్ అయ్యారు. నాకు కూడా ఈ కథ చేస్తే చాలా కొత్త వుంటుంది, ఒక ట్రెండ్ సెట్ చేసేలా ఉంటుదని ఫిక్స్ చేశాం. ఇప్పటివరకూ సందీప్ కూడా సూపర్ నేచురల్ ఫాంటసీ జోనర్ చేయలేదు. ఆయనకి కూడా ఇది చాలా డిఫరెంట్‌గా వుంటుంది. బిగ్ స్క్రీన్ పై విజువల్, సౌండ్ పరంగా ఒక గొప్ప ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. రాజేష్ అప్పటికి ఇంకా తొలి సినిమా నిర్మించలేదు. ఈ ప్రాజెక్ట్ గురించి చాలాఎక్సయిట్ అయ్యారు. నిజానికి హాస్య మూవీస్ లో ప్రొడక్షన్ నెంబర్ 1 'ఊరు పేరు భైరవకోన'. మా మంచి కోరే వ్యక్తి అనిల్ గారు. ఆయన ఈ ప్రాజెక్ట్ లో వస్తే బావుంటుందని కోరుకున్నాం. అలా అనిల్ గారు జాయిన్ అవ్వడంతో జర్నీ స్టార్ట్ అయ్యింది. కథ రాసిన తర్వాత డైలాగ్స్ రైటింగ్ టైంలో కొన్ని టైటిల్స్ అనుకున్నాం. అందులో 'ఊరు పేరు భైరవకోన' యాప్ట్ అనిపించి ఫిక్స్ చేశాం. టైటిల్ మైథాలజీ టచ్ వుంది. ఈ కథలో కూడా కర్మ సిద్ధాంతం, గరుడపురాణం, శివడండం లాంటి నేపథ్యాలు వున్నాయి కాబట్టి ఈ టైటిల్ సరిగ్గా నప్పుతుంది. కర్మ సిద్ధాంతం నియమంలోనే ఈ కథ వుంటుంది. మన చేసిన కర్మ వేరే విధంగా తిరిగివస్తుంది. స్టోరీ లైన్‌లోనే ఈ ఫిలాసఫీ వుంది. లైఫ్, డెత్ గురించి నాకు చాలా ఆసక్తి. చనిపోయిన తర్వాత ఆత్మ ప్రయాణం గరుడపురాణంలో వివరంగా వుంది. ఈ జర్నీ చాలా ఆసక్తిని కలిగించింది.



## సైరన్ తెలుగులో విడుదల చేయనున్న గంగ ఎంటర్‌టైన్మెంట్స్

తని ఒరువన్ 'కోమాలి' 'పొన్నియిన్ సెల్వన్' లాంటి చిత్రాలతో తెలుగులో మంచి ఆదరణ పొందిన హీరో జయం రవి తాజాగా 'సైరన్' అనే మాస్ ఎంటర్టైనర్ చిత్రంతో రానున్నారు. అంథోని భాగ్యరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తెలుగులో 'గంగ ఎంటర్టైన్మెంట్స్' పతాకంపై మహేశ్వర్ రెడ్డి మూలి ఫిబ్రవరి 23న విడుదల చేయనున్నారు. కీర్తి సురేష్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లుగా కనిపించనున్నఈ చిత్ర తెలుగు టీజర్ ఇటీవల విడుదలై మంచి స్పందన లభించింది. చిత్ర నిర్మాత సుజాత విజయకుమార్ మాట్లాడుతూ 'సైరన్' చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ఫ్యామిలీ మరియు కమర్షియల్ ఎలిమెంట్స్ కుదిరేలా తెరకెక్కించాం. జయం రవిగారు మునుపెన్నడూ కనిపించని లుక్ మరియు పాత్రలో కనిపించనున్నారు. కీర్తి, అనుపమ మొదటి సారి ఆయనతో కలిసి నటించారు. ఫిబ్రవరి 23న తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాం అన్నారు.



## మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా ట్రైలర్



ఈ నగరానికి ఏమైంది, మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్ చిత్రాల్లో కమెడియన్గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్కు క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం. అయితే తాజాగా ఈ నగరానికి ఏమైంది చిత్రంలో అతని పాపులర్ డైలాగ్ అయిన మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా టైటిల్తోనే అభినవ్ హీరోగా ఓ చిత్రం రూపొందుతుంది. వైశాలి రాజ్ హీరోయిన్. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకపంపై తిరుపతి రావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్. వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 23న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా శనివారం ఈ చిత్రం ట్రైలర్ను హీరో నిఖిల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మాట్లాడుతూ ఈ నగరానికి ఏమైంది సినిమా చూసిన తరువాత అందరూ అభినవ్ లాంటి ఫ్రెండ్ కావాలని అనుకుంటారు. సెట్లో అందర్ని నవ్విస్తుంటారు. ఆయనలో చాలా షేడ్స్ వున్నాయి. స్నేహితుడిగా అతనంటే చాలా ఇష్టం. విడుదలకు ముందే ఈ సినిమాను కొంత మందికి చూపించారు. వాళ్లు చాలా పాజిటివ్గా స్పందించారని తెలిసింది. వాళ్ల రివ్యూ తెలుసుకుని ఈ ఈవెంట్కు వచ్చాను. తప్పకుండా చిత్రం ప్రేక్షకుల నుంచి కూడా మంచి స్పందన వస్తుందని అనుకుంటున్నాను. మీరందరూ సినిమా చూస్తే నేను ఈ సినిమా ఈవెంట్కు ఎందుకు వచ్చానో తెలుస్తుంది. అభినవ్ గోమఠంకు ఈ చిత్రం హీరోగా మంచి బిగినింగ్ను అందించాలని సినిమా పెద్ద హిట్ అవ్వాలని ఆశిస్తున్నాను అన్నారు.

## స్వయంభూ కోసం హార్స్ రైడింగ్ నేర్చుకోవడం ప్రారంభించిన సంయుక్త



హీరో నిఖిల్ తన 20వ చిత్రం స్వయంభూలో లెజెండరీ యోధుడి పాత్రను పోషించడానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నాడు. అద్భుతమైన వార్ సీక్వెన్సులు ఉండే ఈ సినిమాలో అన్ బిలీవబుల్ స్టంట్స్ చేస్తూ కనిపించనున్నాడు. అతనితో పాటు నటి సంయుక్త కూడా కొన్ని స్టంట్స్ చేయనుంది. అందుకోసం గుర్రపు స్వారీ నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించింది. నా తదుపరి చిత్రం స్వయంభూ కోసం, నేను గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నాను. ఇది అభూతమైన ప్రయాణం. మేమంతా ఒక టీమ్ గా కలిసి పనిచేస్తున్నాం" అని తెలిపింది సంయుక్త.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.